సూర్య 19 వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ https://www.suryaepaper.com
శుక్రవారం | 13 ఫిబ్రవరి 2026 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 115
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుళ పక్షం, ఏకాదశి మ.1.44, మూల మ.3.52, వర్జ్యం మ.2.06 నుంచి 3.52 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.50 నుంచి 9.35 వరకు తిరిగి మ.12.36 నుంచి 1.21 వరకు

## ప్రశాంతంగా రైతు, కార్మిక సంఘాలు సమ్మె


6 లో

- కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన కర్షక, కార్మికులు సమ్మె
- మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాలు, భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ గురువారం దేశవ్యాప్తంగా రైతు, కార్మిక సంఘాలు సమ్మెను చేపట్టాయి. విద్యుత్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రవాణా, ఆరోగ్యం, విద్య, గ్యాస్, నీటి సరఫరా, మైనింగ్, గ్యాస్ పైప్ లైన్ వంటి రంగాలకు చెందిన కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొనగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## ఇది మత స్వేచ్ఛపై దాడి

- వందేమాతరం తప్పనిసరిపై జమియత్ ఆగ్రహం
- కేంద్రం ఏక పక్ష నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శ
- ఆర్టికల్ 25తో పాటు అనేక సుప్రీంకోర్టు తీర్పులను ఉల్లంఘించడమే
- జమియత్ ఉలామా-ఇ-హింద్ మండిపాటు


6 లో

# రాహుల్ సభ్యత్వం రద్దు చేయండి

### సభ్యత్వ రద్దు కోరుతూ లోక్‌సభలో బీజేపీ షాక్


6 లో

- భారత్ - అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాలపై తీవ్ర విమర్శలు
- రాహుల్ వ్యాఖ్యలు దేశ ప్రతిష్ట మసకబార్చేలా ఉందని మండిపడిన అధికారపక్షం

లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ లక్ష్యంగా బీజేపీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. ఇటీవల ఆయన పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, సభను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఆరోపిస్తూ బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే సభా హక్కుల ఉల్లంఘన నోటీసును దాఖలు చేశారు. రాహుల్ గాంధీ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కూడా ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై, వ్యవస్థలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీజేపీ తన నోటీసులో పేర్కొంది.

# నీటి పారుదలశాఖకు మహార్దశ

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- పలు కీలక అంశాలపై చర్చ.. ఆమోదం
- నీటిపారుదలశాఖలోని 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం
- 24 అజెండా అంశాలకు ఆమోదం



వివరాలు-2లో

## వైసీపీ ఎన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆపలేరు!

- యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం
- ఏపీకి పరిశ్రమలు రాకూడదనే లక్ష్యంతో వైసీపీ ఉంది
- విశ్వసనీయత ఉన్న కంపెనీలకే రూ.99 పైసలకు భూములు కేటాయించాం
- భూముల కేటాయింపుల్లో మేం ఎక్కడా లాలూచీ పడాల్సిన అవసరం లేదు
- వైసీపీ సభ్యుల ఆరోపణలకు ధీటుగా సమాధానం ఇచ్చిన మంత్రి లోకేష్


2 లో

## సభ గౌరవం కాపాడే బాధ్యత సభ్యులదే


2 లో

బడ్జెట్ సమావేశాల తొలి రోజు అసెంబ్లీలో గవర్నర్ ప్రసం గం సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలు తీవ్రమైన ఆందోళన కలిగించాయని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు నినాదాలు చేస్తూ, పత్రాలు చించివేయడం వంటి చర్యలకు పాల్పడటం అత్యంత దురదృష్టకర మన్నా రు. అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య దేవాలయం. వేలాది మంది పోటీ పడే ఈ ప్రజాస్వామ్య ప్రక్రియలో కేవలం 175 మందికే సభ్యులుగా ఉండే అరుదైన గౌరవం లభిస్తుంది. ఆ గౌరవాన్ని కాపాడటం ప్రతి సభ్యుడి బాధ్యత అన్నారు. విభేదాలు ఉండొచ్చు, అభిప్రాయ భేదాలు సహజం. కానీ అవి సభా మర్యాదలను దాటి వెళ్లకూడదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులుగా ప్రతి సభ్యుడు తమ ప్రవర్తన ద్వారా ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత కలిగి ఉండాలి.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు


5 లో

- మార్కెట్లను ముంచిన టెక్ షేర్లు
- ఐటీ షేర్ల దెబ్బకు కుదేలైన సెన్సెక్స్, నిఫ్టీ
- 558 పాయింట్లు పతనమైన సెన్సెక్స్, 146 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




11 సీట్లు 11 నిమిషాలు వాళ్లకు అది చాలేమో సార్ !

## ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రశ్రేణి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యం

- స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ వినీల్ కృష్ణతో సమావేశమైన మంత్రి రాంప్రసాద్ రెడ్డి


3 లో

ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జాతీయ యువజన వ్యవహారాలు, సాయ్ జాయింట్ సెక్రెటరీ వినీల్ కృష్ణతో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాయచోటి నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి అవసరమైన నిధులు, ఖేలో ఇండియా పథకం కింద ప్రతిపాదనల ఆమోదం, అలాగే ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రశ్రేణి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు నిధుల మంజూరు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో బీజేపీ జాతీయ నాయకులు సాయి లోకేష్ పాల్గొన్నారు.

## అభివృద్ధి వేగం..సంక్షేమం శక్తి డబుల్ ఇంజన్ దూకుడు

- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వ ప్రాధాన్యతలకు స్పష్టమైన దిశానిర్దేశం
- సీఎం చంద్రబాబు దూరదృష్టి
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజాసంకల్పం
- మంత్రి లోకేశ్ కార్యాచరణతో రాష్టానికి నూతన దిశ


2 లో

బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసిన ప్రధాన అంశం "అభివృద్ధి ఆగదు, సంక్షేమం తగ్గదు." రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూనే ప్రతి వర్గానికీ భరోసా కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సభలో వివరించారు. సీఎం చంద్రబాబు అమరావతి రాజధాని అభివృ ద్ధిని తిరిగి వేగవంతం చేస్తూ, పెట్టుబడుల ఆకర్షణపై దృష్టి పెట్టారు. మౌలిక సదుపాయాల నిర్మాణం, పరిశ్రమల ప్రోత్సాహం, ఐటీ రంగ విస్తరణకు బడ్జెట్‌లో స్పష్టమైన కేటాయింపులు చేయనున్నట్లు సంకేతాలు ఇచ్చారు.

## మేం ఎవరినీ దూషించలేదు


6 లో

### ఎంపీలను రెచ్చగొట్టారనే రిజిజు ఆరోపణలను తిరస్కరించిన ప్రియాంక

లోక్సభ స్పీకర్ ఛాంబర్లో జరిగిన ఘటనపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చేసిన ఆరోపణలను కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఖండించారు. తాను ఎవరినీ రెచ్చగొట్టలేదని, అలాగే దూషించలేదని స్పష్టం చేశారు. గురువారం పార్లమెంట్ ఆవరణంలో మాట్లాడుతూ ఈ మేరకు తెలిపారు.




# నీటిపారుదలశాఖకు మహర్దశ

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- నీటిపారుదలశాఖలోని 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం
- 24 అజెండా అంశాలకు ఆమోదం



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. నీటిపారుదలశాఖలోని 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం తెలిపారు. భూములు బదిలీకి సంబంధించిన చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్లో ఆమోదం లభించింది. గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో 1000 చ.గజాల వరకు క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో 6 నెలలు పొడిగిస్తూ అనుమతించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పరుచుకున్న అనధికార ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30-06-2026 వరకు అనుమతికి క్యాబినెట్ ఆమోదించింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని సర్వే నెం.29/8లోని 3.84 ఎకరాల భూమిని కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మాణం" కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా గతంలో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎన్ఆర్ఈడీసీఏపీకి కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆమోదించనుంది. నంద్యాల జిల్లా సంజామల మండలం నొస్సం గ్రామంలో 1500 ఎకరాల భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం ఎన్ఆర్ఈడీసీఏపీకి కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదించనుంది.

ఏపీ ఏఐ లివింగ్ ల్యాబ్స్కు ఆమోదం: విశాఖపట్నం ఆనందపురం మండలం గుడిలోవ గ్రామంలో 18.57 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయింపుపై మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో ఏపీఎస్పీ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలపనుంది. దీఎస్టబ్యాఎస్ (సవరణ) బిల్లు 2026ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. అమరావతి మెరినా అభివృద్ధికి (పీపీపీ మోడల్) 33 సంవత్సరాల లీజు ప్రాతిపదికన, టెండర్లకు ఆహ్వానించింది. పీఎంఏవై గ్రామీణ్ 2.0లో యూనిట్ ఖర్చు రూ.2 లక్షల 39 వేలుగా నిర్ణయించి క్యాబినెట్ అంగీకారం తెలపనుంది. రామాయపట్నం పోర్ట్ అభివృద్ధి కార్పొరేషన్ రుణ పునర్వినియోగం, రాష్ట్ర హామీ, కంఫర్ట్ లెటర్ జారీ తదితర అంశాలపై మంత్రివర్గం చర్చించింది. ఎన్నికల ఓటర్ల జాబితా ప్రచురణకు ఏడాదికి 4 అర్హత తేదీలను కల్పించేందుకు సవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదించింది. యాగంటి పీఎస్పీ (1000 ఎండబ్ల్యూ), రాజుపాలెం పీఎస్పీ (800 ఎండబ్ల్యూ) ప్రాజెక్టులను ఏపీ జెన్కో స్వతంత్రంగా అమలు చేయడానికి ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఏపీ ట్రాన్స్కో కడప జోన్ పరిపాలన కోసం అసిస్టెంట్ సెక్రెటరీ పోస్టు సృష్టి ప్రతిపాదనకు ఆమోదం తెలపనుంది. సుజ్లాన్ ఐ యాక్సిస్ సంస్థ అభ్యర్థన మేరకు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల అమలు గడువును మరో 2 సంవత్సరాలు పొడిగిస్తూ మంత్రివర్గం నిర్ణయించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. నీటిపారుదలశాఖలోని 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం తెలిపారు. భూములు బదిలీకి సంబంధించిన చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్లో ఆమోదం లభించింది. గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో 1000 చ.గజాల వరకు క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో 6 నెలలు పొడిగిస్తూ అనుమతించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పరుచుకున్న అనధికార ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30-06-2026 వరకు అనుమతికి క్యాబినెట్ ఆమోదించింది.



కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని సర్వే నెం.29/8లోని 3.84 ఎకరాల భూమిని కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మాణం" కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా గతంలో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎన్ఆర్ఈడీసీఏపీకి కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆమోదించనుంది. నంద్యాల జిల్లా సంజామల మండలం నొస్సం గ్రామంలో 1500 ఎకరాల భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం ఎన్ఆర్ఈడీసీఏపీకి కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదించనుంది.

ఏపీ ఏఐ లివింగ్ ల్యాబ్స్కు ఆమోదం: విశాఖపట్నం ఆనందపురం మండలం గుడిలోవ గ్రామంలో 18.57 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయింపుపై మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో ఏపీఎస్పీ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలపనుంది. దీఎస్టబ్యాఎస్ (సవరణ) బిల్లు 2026ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. అమరావతి మెరినా అభివృద్ధికి (పీపీపీ మోడల్) 33 సంవత్సరాల లీజు ప్రాతిపదికన, టెండర్లకు ఆహ్వానించింది. పీఎంఏవై గ్రామీణ్ 2.0లో యూనిట్ ఖర్చు రూ.2 లక్షల 39 వేలుగా నిర్ణయించి క్యాబినెట్ అంగీకారం తెలపనుంది. రామాయపట్నం పోర్ట్ అభివృద్ధి కార్పొరేషన్ రుణ పునర్వినియోగం, రాష్ట్ర హామీ, కంఫర్ట్ లెటర్ జారీ తదితర అంశాలపై మంత్రివర్గం చర్చించింది. ఎన్నికల ఓటర్ల జాబితా ప్రచురణకు ఏడాదికి 4 అర్హత తేదీలను కల్పించేందుకు సవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదించింది. యాగంటి పీఎస్పీ (1000 ఎండబ్ల్యూ), రాజుపాలెం పీఎస్పీ (800 ఎండబ్ల్యూ) ప్రాజెక్టులను ఏపీ జెన్కో స్వతంత్రంగా అమలు చేయడానికి ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఏపీ ట్రాన్స్కో కడప జోన్ పరిపాలన కోసం అసిస్టెంట్ సెక్రెటరీ పోస్టు సృష్టి ప్రతిపాదనకు ఆమోదం తెలపనుంది. సుజ్లాన్ ఐ యాక్సిస్ సంస్థ అభ్యర్థన మేరకు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల అమలు గడువును మరో 2 సంవత్సరాలు పొడిగిస్తూ మంత్రివర్గం నిర్ణయించింది.

# వైసీపీ ఎన్ని కుట్రలు పన్నినా.. ఏపీలో అభివృద్ధి ఆపలేరు!

- యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం
- ఏపీకి పరిశ్రమలు రాకూడదనే లక్ష్యంతో వైసీపీ ఉంది
- విశ్వసనీయత ఉన్న కంపెనీలకే రూ.99 పైసలకు భూములు కేటాయించాం
- భూముల కేటాయింపుల్లో మేం ఎక్కడా లాలూచీ పడాల్సిన అవసరం లేదు
- విమర్శించాలనుకుంటే కప్ టీ గురించి నన్ను విమర్శించవచ్చు
- ఒక కప్పు కాఫీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకుని ఉంటే నిరూపించాలి
- అప్పుడు ఏ చర్చకైనా సిద్ధం
- వైసీపీ సభ్యుల ఆరోపణలకు ధీటుగా సమాధానం ఇచ్చిన మంత్రి లోకేష్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం. ఏపీకి పరిశ్రమలు రాకూడదనే లక్ష్యంతో వైసీపీ ఉంది. విశ్వసనీయత ఉన్న కంపెనీలకే రూ.99 పైసలకు భూములు కేటాయించాం. రానున్నాయి. భూముల కేటాయింపుల్లో మేం ఎక్కడా లాలూచీ పడాల్సిన అవసరం లేదు. విమర్శించాలనుకుంటే కప్ టీ గురించి నన్ను విమర్శించవచ్చు. ఒక కప్పు కాఫీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకుని ఉంటే నిరూపించాలి. అప్పుడు ఏ చర్చకైనా సిద్ధమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పరిశ్రమలకు 99 పైసలకే భూ కేటాయింపులపై ప్రశ్నోత్తరాల సమయంలో మండలిలో వాడీవేడి చర్చ జరిగింది. వైసీపీ సభ్యుల ఆరోపణలకు మంత్రి ధీటుగా సమాధానం ఇచ్చారు. గత 20 నెలల కాలంలో పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, ఇతర సంస్థలకు 99 పైసలకు కేటాయించిన భూముల వివరాలు, కుదుర్చుకున్న ఎంవోయూలు, పరిశ్రమల వారీగా భూముల కేటాయింపులు, ధరల వివరాలపై శాసనమండలిలో వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, డా.పండుల రవీంద్రబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 5 కంపెనీలకు 99 పైసలకు భూమి కేటాయించాం. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, కాగ్నిజెంట్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, రహేజా, మదర్సన్ ఇంటర్నేషనల్ కంపెనీలకు 99 పైసలకే మొత్తం భూములు కేటాయించాం. ఏయే కంపెనీ ఎన్ని ఉద్యోగాలు కల్పించనుందో కూడా ప్రభుత్వ సమాధానంలో పొందుపర్చాం. కాగ్నిజెంట్ కు భూమి కేటాయించినప్పుడు 8వేల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. కానీ భూమిపూజ సమయంలో 25వేల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఎనర్జీ, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఐఎన్ఐ, ఐటీ అండ్ కామర్స్, ఏపీసీఆర్డీయే, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్, టెక్స్ టైల్, ఎడ్యుకేషన్, హెల్త్ పాలసీల కింద ఆయా సంస్థలకు భూములు కేటాయించడం జరిగింది. ఐదు కంపెనీలకు మాత్రమే 99 పైసలకు భూములు కేటాయించాం.

**పరిశ్రమలకు భూములు కేటాయింపుపై వాడీవేడి చర్చ**

విశాఖలో కోట్లాది రూపాయల విలువైన భూములను 99 పైసలకే ప్రైవేటు సంస్థలకు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు ఎలా కేటాయిస్తారంటూ వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, ఇతర వైసీపీ సభ్యులు మాధవరావు, వరుదు కల్యాణి ప్రశ్నించారు. దీనిపై మంత్రి నారా లోకేష్ ధీటుగా సమాధానం ఇచ్చారు. మంత్రి స్పందిస్తూ.. హైదరాబాద్ లో రహేజా మైండ్ స్పేస్ కు ఆనాడు 97 ఎకరాలను చంద్రబాబు గారు కేటాయించారు. వారు 21 బిల్డింగ్ ల ద్వారా 10వేల మిలియన్ స్క్వేర్ ఫీట్ నిర్మాణం చేశారు. నేడు ఒక్క మైండ్ స్పేస్ లోనే ఐటీ రంగంలో లక్ష మంది పనిచేస్తున్నారు. అనేక ప్రముఖ కంపెనీలు అక్కడ కొలువుదీరాయి. రహేజా, ఏఎన్ఎస్ఆర్ సంస్థలు జీసీసీలకు అవసరమైన భవనాలు నిర్మించి అద్దెకు ఇవ్వడం జరుగుతుంది. వారు ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తారు. వారికి పారదర్శకంగా భూములు కేటాయించాం. బెంగళూరులో ఏఎన్ఎస్ఆర్ సంస్థ నిర్మించిన జీసీసీ సెంటర్ ను నేను స్వయంగా చూశా. ఈ ఒక్క కంపెనీ 150 జీసీసీలను నిర్మించడం జరిగింది. సుమారు లక్షా 40వేల మంది ఆయా జీసీసీల్లో పనిచేస్తున్నారు. భూముల కేటాయింపు విషయంలో ప్రతి కంపెనీని అధికారుల కమిటీ, ఎస్ఐపీబీ, మంత్రుల సంఘం క్షుణ్ణంగా సమీక్షించడం జరుగుతుంది. అనంతరం కేబినెట్ ఆమోదంతో భూములను కేటాయించడం జరుగుతుందన్నారు.

**క్రెడిబులిటీ ఉన్న కంపెనీలకే 99 పైసలకు భూముల కేటాయింపు**

గతంలో 99 పైసలకే వేరే కంపెనీకి భూమి ఇచ్చారని ఆరోపించారు. నిరూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్ చేస్తే పారిపోయారు. క్రెడిబులిటీ ఉన్న కంపెనీలకే 99 పైసలకు భూములు ఇస్తున్నాం తప్పే ఆయారాం గయారాం కంపెనీలకు ఇచ్చేందుకు మేం సిద్ధంగా లేం. అంతకుముందు వైసీపీ సభ్యుల తీరును మంత్రి అచ్చెన్నాయుడు తప్పుబట్టారు. పరిశ్రమలకు భూముల కేటాయింపులపై చర్చకు సిద్ధమని, ప్రశ్నోత్తరాలు గంటలోనే ముగించాలని నిర్ణయం తీసుకున్నందున బీఏసీలో చర్చించి ఈ అంశంపై లఘు చర్చ చేపట్టాలని చెప్పారు. ప్రశ్నకు సంబంధం లేనివి అడగడం వల్ల సమయం వృథా అవుతోందన్నారు.

**భూముల కేటాయింపు విషయంలో వైసీపీ పిల్ పై కోర్టు మొట్టికాయలు వేసింది**

మంత్రి లోకేష్ సమాధానం సమాధానం పట్ల వైసీపీ సభ్యులు అభ్యంతరం లేవనెత్తారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. టీసీఎస్, కాగ్నిజెంట్, మదర్సన్, రహేజా, ఏఎన్ఎస్ఆర్ సంస్థలకు భూములు ఇవ్వకూడదా అంటూ ప్రశ్నించారు. భూముల కేటాయింపుపై వైసీపీనే కోర్టులో పిల్ వేయించారని, కోర్టు కూడా మొట్టికాయలు వేసిందన్నారు. విశాఖలో రహేజా రియల్ ఎస్టేట్ సంస్థకు 99 పైసలకే 27.1 ఎకరాలను ఎలా కేటాయిస్తారని వైసీపీ సభ్యులు మాధవరావు, వరుదు కల్యాణి ప్రశ్నించారు. అడ్రస్ లేని ఉర్సా కంపెనీకి 99 పైసలకే భూములు కట్టబెట్టాలని ప్రయత్నించారని ఆరోపించారు. వైసీపీ సభ్యుల ఆరోపణలను మంత్రి లోకేష్ ధీటుగా తిప్పికొట్టారు. తాము 5 కంపెనీలకే 99 పైసలకు భూములు కేటాయించామని, ఆరో కంపెనీ పేరు ప్రస్తావించినందున ఆధారాలు బయట పెట్టాలని, ఆరోపణలు చేసి బయటకు వెళ్లడం కాదని సవాల్ చేశారు. లేనిపక్షంలో తమ ప్రకటనను ఉపసంహరించుకోవాలని మంత్రి లోకేష్ పట్టుబట్టారు. ఉర్సాకు తాము ఎలాంటి భూములు కేటాయించలేదని మరోసారి స్పష్టం చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ.. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకే పరిశ్రమలకు తక్కువ రేటుకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఉర్సా విషయంలో వైసీపీ సభ్యుల ఆరోపణలను నిరూపించాలని సవాల్ చేశారు.

**లెక్కల్లోకి వెళితే 151 కాస్తా 11 అయ్యాయి**

వైసీపీ సభ్యుల అరుపులు నేపథ్యంలో మంత్రి లోకేష్ కలుగచేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైసీపీ సభ్యులు వినేందుకు ఓపిక పడితే సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం. వైసీపీ సభ్యులు ఎందుకు అరుస్తున్నారు. సమాధానం చెప్పాలా, వద్దా? నేడు దేశానికి వస్తున్న రూ.100 పెట్టుబడుల్లో 25.3 రూపాయలు ఏపీకి వస్తున్నాయన్నారు. వైసీపీ సభ్యులు అరుపులపై స్పందిస్తూ.. లెక్కల్లోకి వెళితే 151 కాస్తా 11 అయ్యాయి. టీం 11 తయారైంది. దీనిపైనా చర్చిద్దామా? 2014 నుంచి 2019 వరకు వైసీపీ ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరించిందో చూశాం. రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచింది. అమర్ రాజాను రాష్ట్రం నుంచి తరిమేశారు. ఆర్సెల్లార్ మిట్టల్ ఎక్కడికీ వెళ్లలేదు. వైసీపీ సభ్యులు వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదు. ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు వస్తుంది. మేం భూములు కేటాయించాం. పర్యావరణ అనుమతులు వచ్చాయి. 17 నెలల్లోనే మేం వారిని రాష్ట్రానికి తీసుకువచ్చాం. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ రాబోతోంది. విశాఖలోనే రెండో స్టీల్ ప్లాంట్ ను నిర్మించబోతున్నాం. వైసీపీ సభ్యులు ఎందుకు కంగారు పడుతున్నారు. అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతాం. మాధవరావు గారికి కొంచెం బీపీ ఎక్కువైంది. బీపీ బిళ్లలు ఇవ్వండి. అప్పుడే కామ్ గా ఉంటారు.

**ఏపీకి పరిశ్రమలు రాకూడదనే లక్ష్యంతో వైసీపీ ఉంది**

ఏపీకి పరిశ్రమలు రాకూడదనే లక్ష్యంతో వైసీపీ ఉంది. పరిశ్రమలు తరిమేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. టీసీఎస్ కు భూమి ఇవ్వడం తప్పా అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నా. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా భూములు కేటాయిస్తున్నాం. పక్కరాష్ట్రాలతో పోటీ పడాల్సిన అవసరం ఉంది. విశాఖలో ఐటీ ఎకో సిస్టమ్ లేదు. ఇది నిజం. వైసీపీ ఐదేళ్ల కాలంలో విశాఖకు ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదు. మేం 18 నెలల్లోనే అనేక పరిశ్రమలను విశాఖకు తీసుకువచ్చాం. విశాఖలో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషిచేస్తున్నాం. ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నాం. 1994-2004 మధ్య చంద్రబాబు గారు అతి తక్కువ ధరకు ఆనాడు హైదరాబాద్ లో భూములు కేటాయించారు. అందుకే ఐఎస్ బీ, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, టీసీఎస్ హైదరాబాద్ లో ఉన్నాయి. నేడు హైదరాబాద్ జీసీసీ కేపిటల్ అయ్యిందంటే దానికి కారణం ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేయడం వల్లే.

**యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం**

ఏపీఐఐసీని కాదని రియల్ ఎస్టేట్ సంస్థలకు ఎందుకు భూములు కేటాయిస్తున్నారని వైసీపీ సభ్యుల ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. ఆనాడు పశ్చిమ బెంగాల్ లో టాటా నానో ఫ్యాక్టరీని తరిమేశారు. దీంతో ఆనాటి గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ గారు 99 పైసలకే భూమి ఇస్తామని ఆఫర్ చేయడంతో ఆ ఫ్యాక్టరీని గుజరాత్ కు తీసుకెళ్లారు. దీంతో మొత్తం ఎకో సిస్టమ్ ఏర్పడింది. దానిని ఆదర్శంగా తీసుకుని విశాఖను ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం. ఏపీఐఐసీ ఎప్పుడూ ఐటీ భవనాలు నిర్మించలేదు. మిలీనియం టవర్స్ ఒక్కటే నిర్మించారు. ఆ భవనాన్ని ఇప్పటికే లీజ్ కు ఇవ్వడం జరిగింది. లీజ్ వల్ల వచ్చే ఆదాయం చాలా తక్కువ. అందుకే భూమిని అభివృద్ధికి ఇవ్వాలని పాలసీగా పెట్టుకున్నాం. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం. ప్రభుత్వానికి రెండు రూపాయలు ఆదాయం తగ్గినా పర్వాలేదు.. ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు మేం కల్పిస్తాం. ఇది మా విధానం. ఆదాయం ఎక్కువ కావాలనుకుంటే అది మీ పాలసీ. ఉద్యోగాల కల్పన అనేది మా ప్రభుత్వ పాలసీ. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్క్ లను అభివృద్ధి చేస్తాం. ప్రైవేట్ పార్క్ లను కూడా ప్రోత్సహిస్తాం. సత్వా గ్రూప్ విషయానికి వస్తే.. ఒక్కసారి హైదరాబాద్ వెళ్లి చూడాలి. ఇవన్నీ క్రెడిబులిటీ ఉన్న కంపెనీలు. ఐదారు రాష్ట్రాల్లో అభివృద్ధి చేస్తున్నారు. గ్రేడ్-ఏ ఐటీ ఆఫీస్ కార్యాలయాలు నిర్మిస్తారు. దీంతో ఎకో సిస్టమ్ ఏర్పడుతుంది. అప్పుడే జీసీసీలు వస్తాయి. విశాఖలో గ్రేడ్-ఏ ఐటీ ఆఫీస్ స్పేస్ లేదు. విశ్వసనీయత ఉన్న కంపెనీలకే రూ.99 పైసలకు భూములు కేటాయించాం.

# అభివృద్ధి వేగం..సంక్షేమం శక్తి... డబుల్ ఇంజన్ దూకుడు..!

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసిన ప్రధాన అంశం "అభివృద్ధి ఆగదు, సంక్షేమం తగ్గదు." రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూనే ప్రతి వర్గానికీ భరోసా కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సభలో వివరించారు. సీఎం చంద్రబాబు అమరావతి రాజధాని అభివృద్ధిని తిరిగి వేగవంతం చేస్తూ, పెట్టుబడుల ఆకర్షణపై దృష్టి పెట్టారు. మౌలిక సదుపాయాల నిర్మాణం, పరిశ్రమల ప్రోత్సాహం, ఐటీ రంగ విస్తరణకు బడ్జెట్లో స్పష్టమైన కేటాయింపులు చేయనున్నట్లు సంకేతాలు ఇచ్చారు. "రాష్ట్ర పునర్నిర్మాణం మా సంకల్పం" అనే సందేశం సభలో ప్రతిధ్వనించింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేదలు, రైతులు, యువత, మహిళల కోసం అమలు చేస్తున్న పథకాలకు మరింత బలం చేకూర్చేలా నిధులు కేటాయించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. సంక్షేమం రాజకీయ హామీ మాత్రమే కాకుండా ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో పరిపాలనలో సాంకేతిక వినియోగం పెరుగుతోంది. సేవలను ఆన్లైన్ ద్వారా వేగంగా అందించేందుకు చర్యలు, పారదర్శక టెండర్ విధానాలు, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు బడ్జెట్లో ప్రాధాన్యత పొందనున్నాయి. రైతులకు ఇన్పుట్ సబ్సిడీలు, సాగునీటి ప్రాజెక్టులకు నిధులు, ఉద్యోగాల సృష్టికి పరిశ్రమల ప్రోత్సాహం, స్టార్టప్లకు సహకారం వంటి అంశాలు బడ్జెట్ చర్చల్లో ప్రధానంగా నిలిచాయి. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది...కొత్త యుగానికి నాంది**

రాష్ట్ర భవిష్యత్తు అనేది ఒక్కరోజులో నిర్మించబడేది కాదు. అది దూరదృష్టి, క్రమశిక్షణ, సంకల్పం, సమన్వయంతో రూపుదిద్దుకుంటుంది. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు ఆ దిశగా ఒక కీలక మైలురాయిగా నిలుస్తున్నాయి. అభివృద్ధి,సంక్షేమ సమతుల్యతను కాపాడుతూ, ఆర్థిక స్థిరత్వానికి బలమైన పునాది వేయాలనే ప్రభుత్వ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది.

**దూరదృష్టి న్యాయకత్వం-అభివృద్ధి బాటలో అడుగులు**

సీఎం నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి రూపకల్పన జరుగుతోంది. రాజధాని అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ, ఐటీ, సేవారంగాల బలోపేతం వంటి అంశాలు రాష్ట్రానికి దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించనున్నాయి. మౌలిక సదుపాయాలు బలోపేతం కావడం అంటే కేవలం రహదారులు, భవనాలు కాదు, పెట్టుబడులు, ఉపాధి, ఆదాయం అనే మూడు శక్తులు ఒకేసారి పెరుగుతాయి.

**సంక్షేమం -సమాజానికి భరోసా**

ఆర్థిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, సామాజిక భద్రత అంతే అవసరం. పేదలు, రైతులు, మహిళలు, యువతకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రానికి సామాజిక స్థిరత్వాన్ని అందిస్తున్నాయి. సంక్షేమం కేవలం ఓటు రాజకీయాలు



కాదు,అది ప్రభుత్వ బాధ్యత అనే భావన ఈ బడ్జెట్ చర్చల్లో ప్రతిఫలిస్తోంది.

**యువతే శక్తి - నైపుణ్యాభివృద్ధి దిశగా**

రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్ ప్రోత్సాహం, డిజిటల్ సేవల విస్తరణ వంటి కార్యక్రమాలు యువతకు కొత్త అవకాశాల ద్వారాలు తెరవనున్నాయి. ఉద్యోగ సృష్టి లక్ష్యంగా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వడం, పెట్టుబడులను ఆకర్షించడం వంటి చర్యలు దీర్ఘకాలిక ఫలితాలను అందించనున్నాయి.

## సభ గౌరవం కాపాడే బాధ్యత సభ్యులదే!



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : బడ్జెట్ సమావేశాల తొలి రోజు అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలు తీవ్రమైన ఆందోళన కలిగించాయని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు నినాదాలు చేస్తూ, పత్రాలు చించివేయడం వంటి చర్యలకు పాల్పడటం అత్యంత దురదృష్టకర మన్నారు. అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య దేవాలయం. వేలాది మంది పోటీ పడే ఈ ప్రజాస్వామ్య ప్రక్రియలో కేవలం 175 మందికే సభ్యులుగా ఉండే అరుదైన గౌరవం లభిస్తుంది. ఆ గౌరవాన్ని కాపాడటం ప్రతి సభ్యుడి బాధ్యత అన్నారు. విభేదాలు ఉండొచ్చు, అభిప్రాయ భేదాలు సహజం. కానీ అవి సభా మర్యాదలను దాటి వెళ్లకూడదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులుగా ప్రతి సభ్యుడు తమ ప్రవర్తన ద్వారా ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత కలిగి ఉండాలి. సభ గౌరవాన్ని నిలబెట్టే విధంగా అందరూ వ్యవహరించాలని ఈ సందర్భం స్పీకర్ గుర్తు చేశారు. విద్యార్థులకు శాసనసభ కార్యకలాపాల పై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో మంత్రి లోకేష్ రూపొందించిన "మాక్ అసెంబ్లీ" కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుందన్నారు. ఇతర రాష్ట్రాల ప్రతినిధులు సైతం ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పై యువతలో చైతన్యం పెంపొందించేందుకు ఇది ఒక మంచి ప్రయత్నంగా నిలిచిందని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు.

## ఆరోపణలు చేసి పారిపోవడం కాదు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్ర అసెంబ్లీలో పరిశ్రమల భూముల కేటాయింపుల అంశం పై అధికార-విపక్షాల మధ్య మరోసారి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ వైసీపీ సభ్యులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. విపక్షం చేసిన ఆరోపణలకు ప్రతిస్పందిస్తూ, ఆరోపణలు చేసి పారిపోవడం కాదు...ఆధారాలు ఉంటే సభలో పెట్టండి. ఆధారాలు లేకుండా మాటలు చెప్పి బయటకు వెళ్లిపోవడం ప్రజాస్వామ్యం కాదు అని సవాల్ విసిరారు. భూములను డెడ్ చీప్గా కట్టబెడుతున్నారన్న ఆరోపణలను ఖండిస్తూ, పరిశ్రమలు రాకుండా అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యమని ఆరోపించారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ సంస్థలకు భూములు కేటాయించడం ప్రభుత్వ విధానంలో భాగమని పేర్కొంటూ, ఇది గవర్నమెంట్ పాలసీ. పెట్టుబడులు వస్తే ఉద్యోగాలు వస్తాయి. దేశంలోకి వచ్చే ప్రతి 100 రూపాయల పెట్టుబడిలో 25 రూపాయలకు పైగా ఆంధ్రప్రదేశ్కు వస్తున్నాయి అని తెలిపారు. పెట్టుబడులు వస్తే ఉద్యోగాలు వస్తాయి. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా ప్రభుత్వం లక్ష్యం. ప్రభుత్వానికి కొంత ఆదాయం తగ్గినా పర్వాలేదు, కానీ ఉద్యోగాలు రావాలి అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో వైసీపీ సభ్యుల వాకౌట్ పై కూడా లోకేష్ వ్యంగ్యంగా స్పందించారు. వైసీపీకి అసెంబ్లీకి రావడం ఫ్యాషన్ అయింది. ఇట్లా వస్తారు, అట్లా వెళ్తారు. ఆరోపణలు చేసి బయటికి వెళ్లిపోవడం ఒక అలవాటు అయింది. ఇది చర్చ నుంచి పారిపోవడమే అని వ్యాఖ్యానించారు. ఒక కప్పు కాఫీ కన్నా ఎక్కువ నేను ఎవరి దగ్గరైనా తీసుకున్నానని నిరూపిస్తే సిద్ధంగా ఉన్నాను.

## బాబుతో సినీ నిర్మాత బండ్ల గణేష్ భేటీ




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అసెంబ్లీలోని ఆయన ఛాంబర్లో బండ్ల గణేష్ గురువారం కలిశారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై 2023లో అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపింది. సీఎం చంద్రబాబు జైలు నుంచి విడుదలై ముఖ్యమంత్రి అయితే తిరుమలకు పాదయాత్రగా వస్తానని బండ్ల గణేష్ మొక్కుకున్నారు. 2024లో జరిగిన ఎన్నికల్లో కూటమి విజయం సాధించి చంద్రబాబు 4వసారి సీఎం అయ్యారు. సంకల్ప యాత్ర పేరుతో షాద్నగర్ ఇంటి నుంచి జనవరి 19న పాదయాత్ర చేపట్టి ఈ నెల 10వ తేదీన తిరుమలకు చేరుకున్నారు. 23 రోజుల పాటు 535 కి.మీ మేర బండ్ల గణేష్ పాదయాత్ర సాగింది. రెండ్రోజుల క్రితం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని బండ్ల గణేష్ తన మొక్కును చెల్లించు కున్నారు. ఈ నేపథ్యంలో గురువారం అమరావతిలో సీఎం చంద్రబాబును కలిశారు. తిరుమల నుండి తీసుకువచ్చిన శ్రీవారి ప్రసాదాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. బండ్ల గణేష్ను సీఎం చంద్రబాబు ఆత్మీయంగా పలకరించి ఆలింగనం చేసుకున్నారు. పాదయాత్ర సాగిన తీరును సీఎంతో బండ్ల గణేష్ పంచుకున్నారు. దారి పొడవునా పార్టీ కార్యకర్తలు అండగా నిలిచి తనతో నడిచారని, వారి ప్రోత్సాహంతో తాను మరింత ఉత్సాహంగా పాదయాత్ర చేస్తూ తిరుమలకు చేరుకున్నానని బండ్ల గణేష్ తెలిపారు.



## అసెంబ్లీ సమావేశాలు వీక్షించిన విద్యార్థులు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : చట్టసభల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు శాసనసభ సందర్శకుల గ్యాలరీ నుంచి సభా కార్యకలాపాలను వీక్షించేందుకు అనుమతించాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర శాసనసభ సమావేశాలను సుమారు 150 మంది విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించారు. సభా కార్యక్రమాలు ఎలా నిర్వహించబడుతున్నాయి, ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై ఏ విధంగా చర్చలు సాగిస్తున్నారు అనే అంశాలను వారు ఆసక్తిగా గమనించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా చూడటం విద్యార్థుల్లో విశేష ఉత్సాహాన్ని కలిగించింది. అసెంబ్లీ విరామ సమయంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించడం తమకు ఎంతో ప్రేరణనిచ్చిందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టసభ ప్రాధాన్యత గురించి అవగాహన పెరిగిందని పేర్కొన్నారు. ఈ అరుదైన అవకాశాన్ని కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విద్యార్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య చైతన్యాన్ని పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు మరింత ఉపయోగకరంగా ఉంటాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.




## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో బాలకృష్ణ భేటీ



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందూపురం ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ భేటీ అయ్యారు. అసెంబ్లీలోని పవన్ ఛాంబర్లో ఆయన్ని కలిశారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గం సమస్యలపై పవన్ తో చర్చించారు బాలకృష్ణ. పవన్ తో పాటు, ఎమ్మెల్సీ నాగబాబును కూడా బాలయ్య కలిశారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, తాజా రాజకీయాలు వీరు చర్చించారు.

## ఏపీ హై కోర్టు అదనపు న్యాయమూర్తి

### బాలాజి మెడమల్లి బాధ్యతల స్వీకరణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి గురువారం బాధ్యతలు స్వీకరించారు. హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి చేత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అదనపు న్యాయమూర్తి బాలాజి మెడమల్లి వైయస్సార్ కడప జిల్లా రాజంపేటలో జన్మించారు. హైదరాబాద్ లో న్యాయ శాస్త్ర విద్యను పూర్తి చేసుకున్న ఆయన న్యాయవాది గూడపాటి వెంకటేశ్వరరావు వద్ద జూనియర్ గా ప్రాక్టీస్ ప్రారంభించారు. 2004 నుండి 2006 వరకు ఏజీపీగా పనిచేశారు. 2018లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ గా సేవలందించారు. ఈకార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అదనపు సొలిసిటర్ జనరల్ చల్ల ధనంజయ, అడ్వకేట్ జనరల్ డి. శ్రీనివాస్, బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, పలువులు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు

### శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటిల్లో శాశ్వత సదుపాయాలకు అవసరమైన నిధుల కోసం ఆర్థికశాఖ మంత్రితో మాట్లాడాం. ఇందుకోసం కేంద్రప్రభుత్వం కొత్తగా సాస్కీ స్కీమ్ తీసుకొచ్చింది. డీపీఆర్ లు తయారు చేసి ఆ స్కీమ్ ద్వారా కొంత నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు గల అవకాశాలపై ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటుపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఏపీలో ప్రస్తుతం ట్రిపుల్ ఐటీలకు సంబంధించి 4 ఆర్ జీయూకేటీ క్యాంపస్ లు ప్రస్తుతం పనిచేస్తున్నాయి. నూజివీడు క్యాంపస్ లో పర్మినెంట్ ఫెసిలిటీస్ పూర్తిచేయడానికి రూ.60కోట్లు, అరకు వ్యాలీలో రూ.40 కోట్లు, ఒంగోలు క్యాంపస్ కు రెండు విడతలకు కలిపి రూ.600 కోట్లు, శ్రీకాకుళం క్యాంపస్ పూర్తిచేయడానికి రూ.300 కోట్లు నిధులు అవసరం. ఏ జిల్లాలో ట్రిపుల్ ఐటీ చదివే పిల్లలు అక్కడే పూర్తిచేయాలన్నది మా ఆలోచన. టెంపరరీ అకాడమీ కోసం వేర్వేరు జిల్లాలకు పంపాల్సి వస్తోంది. కేంద్రం నుంచి నిధులు తెచ్చి శాశ్వత సౌకర్యాలను కల్పించి...ఏ క్యాంపస్ లో పిల్లలు చేరారో అదే క్యాంపస్ లో కోర్సు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## చంద్రబాబు నిబద్ధతకు సాక్ష్యం సఖీ సురక్ష

### ఎమ్మెల్యే రెడ్డప్ప మాధవి



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత, సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రెడ్డప్ప మాధవి అన్నారు. మహిళలు కేవలం స్వయం ఉపాధికే పరిమితం కాదు, పరిశ్రమలు పెట్టే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని అసెంబ్లీలో తెలిపారు. ఈ క్రమంలోనే మహిళలకు పెట్టుబడి రాయితీని 35 శాతం నుంచి 45 శాతానికి పెంచారన్నారు. ఇక రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన సఖీ సురక్ష పథకం మహిళ ఆరోగ్యం పాలిట పెన్నిధిలా నిలుస్తుందన్నారు. దీని ద్వారా క్యాన్సర్ లాంటి వ్యాధుల్ని కూడా ఖర్చులేకుండా గుర్తించి, చికిత్స అందించేలా చేస్తున్నారని తెలిపారు.

## జంగిల్ రాజ్ నుంచి రాష్ట్రం బయటపడింది

### - ఎమ్మెల్యే మద్దిపాటి



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : వైసీపీ హయాంలోని జంగిల్ రాజ్ నుంచి రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం బయటపడేసి స్థిరత్వం తీసుకొచ్చిందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పేర్కొన్నారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం పై ధన్యవాద తీర్మానాన్ని ప్రారంభిస్తూ ఎమ్మెల్యే మద్దిపాటి ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో మహిళల భద్రత, శాంతిభద్రతలు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయని ఎమ్మెల్యే వెంకట్రాజు ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం 'సూపర్ సిక్స్' పేరుతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అమరావతి రాజధాని మాత్రమే కాదని.. ఆంధ్రప్రజల భవిష్యత్తు అని ఆయన అన్నారు. రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వంటి అనేక అంశాల్లో అద్భుతమైన పురోభివృద్ధి కనిపిస్తోందన్నారు.

## 11 నిమిషాల్లో 11 మందీ వెళ్లిపోయారు

### : హిందూపురం ఎమ్మెల్యే నటుడు నందమూరి బాలకృష్ణ

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : హిందూపురం ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ లాబీలో ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, బొజ్జల సుధీర్, ఎం.ఎస్.రాజుతో సరదాగా కొద్ది సేపు ముచ్చటిచ్చారు. ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజును డాకూ మహారాజ్ అని పిలిచారు బాలయ్య. హంద్రీనీవా నీళ్లు మడకశిర తీసుకెళ్తున్న ఎం.ఎస్. రాజు.. డాకూ మహారాజ్ అయ్యారని అన్నారు. వెనుకబడిన ప్రాంతానికి నీటి అవసరం ఉన్నందున పెద్ద మనసు చేసుకోవాలని బాలయ్యని కోరారు ఎం.ఎస్. రాజు. హిందూపురం ప్రజలతో పాటు మడకశిర ప్రజలూ బాగుండాలన్న బాలయ్య.. గవర్నర్ ప్రసంగానికి వచ్చి 11 నిమిషాల్లో 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు వెళ్లిపోయారని అన్నారు.

## నన్నయ్య యూనివర్శిటీ అక్రమాలు నిగ్గు తెలుస్తాం

● కళాశాలల అనుమతుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు ● త్వరలో వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియామకం చేపడతాం ● శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో అక్రమాలకు సంబంధించి ఆధారాలు పంపితే తప్పనసరిగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ పరిధిలో కళాశాలల అనుమతుల్లో అవకతవకలపై రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ... గతంలో ఈ విషయమై ఎమ్మెల్యే రిప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించి అనుమతులు పొందిన కళాశాలల వివరాలు పంపితే చర్యలు తీసుకుంటాం. అఫ్లియేషన్ కు ఒక్కొక్క యూనివర్సిటీ పరిధిలో ఒక్కో విధానం పాటిస్తున్నారు. దానిని స్టాండర్డైజ్ చేయడానికి యూనిఫైడ్ యాక్ట్ తేవడానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంది. అఫ్లియేషన్ స్ట్రీమ్ లైన్ చేసి డిజిటలైజేషన్, జియోట్యాగింగ్, ఫోటోస్, వీడియోస్ తో సహా ఆన్ లైన్ లైన్ పెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. త్వరలో పకడ్బందీ నిబంధనలు రూపొందించి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియామక ప్రక్రియ చేపడతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ... నన్నయ్య వర్సిటీ ప్రతిష్టాత్మకమైనది, 400కుపైగా అఫ్లియేటెడ్ కళాశాలలు ఉన్న ఏకైక యూనివర్సిటీ. గత ప్రభుత్వంలో మితిమీరిన అక్రమాలు జరిగాయి. ఏవిధమైన మౌలిక సదుపాయాలు, కావాల్సిన సిబ్బంది లేకుండా ముడుపులు తీసుకొని అధికారులు అనుమతులు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకే అధ్యాపకుడు అయిదారు కాలేజీల్లో కూడా పనిచేస్తున్నట్లు చూపి అనుమతుల ఇచ్చారు. యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కై ఈ అవకతవకలకు పాల్పడి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వాన విద్యావ్యవస్థలో ప్రక్షాళన తెస్తున్న నేపథ్యంలో ఇప్పుడు కూడా అధికారులు అక్రమాలకు పాల్పడటం దారుణం. అనుమతులు ఇచ్చే సమయంలో టెంపరరీ సినిమా సెట్టింగ్ వేస్తున్నారు. యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కై అనుమతులు ఇచ్చేస్తున్నారు.


# AU SMALL FINANCE BANK LIMITED A SCHEDULED COMMERCIAL BANK

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

**సెక్యూరిటైజేషన్ యాక్ట్ 2002లోని 13(2) క్రింద డిమాండ్ నోటీస్**

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "Au స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఓల్స్ ఏప్రిల్ 2024 నుండి విలీనం అయిందని అన్ని రుణగ్రహీతలకు మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. కింద సంతకం చేసిన వ్యక్తి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి. రుణ ఖాతా NPA గా మారినందున, "ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002" లోని సెక్షన్ 13(2) కింద అధీకృత అధికారి పట్టికలో ఇవ్వబడిన విధంగా రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు (సమిష్టిగా "రుణగ్రహీతలు" అని పిలుస్తారు) 60 రోజుల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసు ప్రకారం, రుణగ్రహీతలు 60 రోజుల్లోపు మొత్తం మొత్తాన్ని డిపాజిట్ చేయకపోతే, క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తుల వేలం నుండి మొత్తాన్ని తిరిగి పొందుతారు. అందువల్ల రుణగ్రహీతలు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్తు వడ్డీ మరియు ఖర్చులతో సహా మొత్తం రుణ మొత్తాన్ని డిపాజిట్ చేయాలని మీకు తెలియజేయబడింది, లేకుంటే ఆ చట్టంలోని 13(4) మరియు 14 నిబంధనల ప్రకారం, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకానికి స్వాధీనం చేసుకునే స్వేచ్ఛను కలిగి ఉంటారు.
ఈ నోటీసు అందిన తర్వాత, చట్టం, 2002లోని సెక్షన్ 13(13) ప్రకారం, సెక్యూర్డ్ రుణదాత ముందస్తు లిఖిత అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయకుండా మీరు నిషేధించబడ్డారని మరియు నిరోధించబడ్డారని రుణగ్రహీతలు గమనించాలి.
వేలం నోటీసు ప్రచురించబడటానికి ముందు క్రింద పేర్కొన్న విధంగా పూర్తి బకాయిలను చెల్లించిన తర్వాత రుణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తిని రీడీమ్ చేసుకోవడానికి అర్హులు అవుతారని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 చట్టంలోని సెక్షన్ 13(8) r/w నియమం 3(5) వైపు రుణగ్రహీతల దృష్టిని ఆకర్షిస్తారు, ఆ తర్వాత అది ఉనికిలో ఉండదు.

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేదీ మరియు వ్యయం | తనఖా పెట్టిన ఆస్తి వివరణ |
|---|---|---|
| (Loan A/C No.) 24660002115647, కొనంకి రాంబాబు, కొనంకి హెప్సిబ | 31-Oct-25 Rs. 623,354/- 31-అక్టోబర్-25 నాటికి ఆరు లక్షల ఇరవై మూడు వేల మూడు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే | ప్రకాశం జిల్లా - ఒంగోలు ఆర్.డి. - దర్శి ఎస్.డి. - ముండ్లమూరు మండలం - వేములబండ గ్రామ పంచాయతీ ప్రాంతం - వేములబండ గ్రామం ఎల్.పి. నెం.520 - సర్వే నెం.61/2 - ప్రస్తుతం వేములబండ గ్రామం నివాస స్థలం Ac.0-01.862 సెంట్లు లేదా 90.120 చదరపు గజాల స్థలం - డోర్ నెం.2-74 - అసెస్‌మెంట్ నెం.274 - RCC ఇల్లు మరియు స్థలం సరిహద్దులో Ac.0-01.862 సెంట్లు లేదా 90.120 చదరపు గజాల స్థలం, దీనిలో 300 చదరపు అడుగుల RCC ఇల్లు అన్ని ఫిక్చర్లు మరియు సౌలభ్య హక్కులతో |
| (Loan A/C No.) 24660001571784, తాటి దుర్గారావు, తాటి కుమారి | 31-Oct-25 Rs. 848,868/- 31-అక్టోబర్-25 నాటికి ఎనిమిది లక్షల నలభై ఎనిమిది వేల ఎనిమిది వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే | 43.44 చదరపు గజాలు లేదా 36.32 చదరపు మీటర్ల స్థలం, గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు బేరింగ్ డోర్ నెం.17- 3-63/1, అసెస్‌మెంట్ నెం. 1060105895 రెవెన్యూ వార్డ్ నెం.11లో T.S.No.1964లో పార్లోపేట, కాకినాడ, కాకినాడ నగరం, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ SRO, కాకినాడ జిల్లా సరిహద్దులు: తూర్పు నుండి పడమర వరకు కొలతలు: 17 చదరపు అడుగులు మరియు ఉత్తరం నుండి దక్షిణం వరకు కొలతలు: 23 చదరపు అడుగులు. మొత్తం 228 చదరపు అడుగులు, ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణంతో సహా. |
| (Loan A/C No.) 24660000404438 & 25660000515837, షేక్ సైదాబి, షేక్ హైబాబు | 31-Oct-25 Rs. 973,225/- 31-అక్టోబర్-25 నాటికి తొమ్మిది లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే మరియు రూ 298,359/- రెండు లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ డయాట్రిక్ ఆత్మకూరు జిల్లా ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ సంగం మండలం నీలాయపాలెం గ్రామ పంచాయతీ నీలాయపాలెం గ్రామ సర్వే నెం. 31-4 పరిధిలో 18.33 అంకణం లేదా 147 చదరపు గజాల ఖాళీ స్థలం ఉంది మరియు దానిలో 576 చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ఇల్లు మరియు 180 చదరపు అడుగుల విస్తీర్ణంలో పంచ కిచెన్ మరియు బాత్రూమ్‌తో పాటు నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో పాటు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నంబర్ 108 మొదలైనవి నిర్మించబడ్డాయి. |
| (Loan A/C No.) 24630000022606, ఉమ్మిడి మణికంట స్వామి, ఉమ్మిడి మధు మాధవి | 31-Oct-25 Rs. 1,477,961/- 31-అక్టోబర్-25 నాటికి పదాలుగు లక్షల డెబ్బై ఏడు వేల తొమ్మిది వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే | పశ్చిమ గోదావరి జిల్లా శ్రీ సబ్ రిజిస్ట్రార్ ఏరియా సజ్జపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పెరవలి మండలం ముక్కామల పంచాయతీ ప్రాంతం మరియు ఆస్తి గ్రామం శ్రీ వుమ్మిడి మణికంఠ స్వామి S/o వెంకటేశ్వర రావుకు చెందినది = సర్వే నం. 206/9 మరియు సప్లిమెంటరీ R S నం. 206/9B మరియు 206/9B1 బేరింగ్ డోర్ నం. 7-131 అసెస్‌మెంట్ నం. 959లో 193.06 చదరపు గజాల స్థలం మరియు పైన పేర్కొన్న సరిహద్దులలోని RCC భవనంతో పాటు అన్ని సాధారణ మరియు సౌలభ్య హక్కులతో 193.06 చదరపు గజాల స్థలం విస్తరించి ఉంది. |
| (Loan A/C No.) 24630000038196, గిద్దలూర్ సురేష్, మచ అమరావతి | 31-Oct-25 Rs. 1,266,004/-31-అక్టోబర్-25 నాటికి పన్నెండు లక్షల అరవై ఆరు వేల నాలుగు రూపాయలు మాత్రమే | వై ఎస్ ఆర్ కడప జిల్లా కడప గ్రామీణ ఉప జిల్లా కడప మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతం రామరాజుపల్లి డోర్ నెం 78/226 అసెస్‌మెంట్ నెం 1013061346 ఆర్‌సిసి హౌస్ రామరాజుపల్లి గ్రామం సైట్ ఫీల్డ్ సర్వే నెం 116/4 ఈ నిర్మాణంలో 72.33 చదరపు గజాల స్థలం ఆర్‌సిసి హౌస్ +ట 651 చదరపు అడుగులు మరియు సరిహద్దులో మొత్తం 72.33 చదరపు గజాల స్థలం RCC భవనం యొక్క ఈ నిర్మాణంలో +ట 651 చదరపు అడుగులు దాని ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణంతో పాటు |
| (Loan A/C No.) 24630000040032, అరిగ అంజిబాబు, అరిగ రాణి | 31-Oct-25 Rs. 573,877/-31-అక్టోబర్-25 నాటికి ఐదు లక్షల డెబ్బై మూడు వేల ఎనిమిది వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే | ప్రకాశం జిల్లా చిమకుర్తి సీనియర్ చిమకుర్తి మండలం పల్లమల్లి గ్రామం సర్వే నెం. 136/1 పల్లమల్లి గ్రామ పంచాయతీ వార్డు నెం. 9 దగ్గర డోర్ నెం. 4-273 సరిహద్దుల లోపల సరిహద్దులుగా ఉన్న 192 చదరపు గజాల స్థలం 192 చదరపు గజాల విస్తీర్ణం లేదా 24 గడిలు లేదా 160.53 చదరపు మీటర్ల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో |
| (Loan A/C No.) 24660001277478, పొట్లూరు కృపానంద, పొట్లూరు మౌనిక | 31-Oct-25 Rs. 697,433/-31-అక్టోబర్-25 నాటికి ఆరు లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే | నెల్లూరు జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా బుచ్చిరెడ్డిపాలెం ఉప జిల్లా బుచ్చిరెడ్డిపాలెం రెవెన్యూ మండలం బుచ్చిరెడ్డిపాలెం నగర్ పంచాయతీ వావేరు మజార కట్టుబడిపాలెం గ్రామ సర్వే నం. 1028 ఈ సరిహద్దుల్లో సరిహద్దుగా ఉన్న ఇంటి స్థలం అసెస్‌మెంట్ నం. 1185005034 ఈ సరిహద్దుల్లో 21 అంకనామ్స్ 08 చదరపు అడుగులు లేదా 168.88 చదరపు గజాల స్థలం 288 చదరపు అడుగులు ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇంటి నిర్మాణం ఈ ఇంటికి స్థిర తలుపులు తలుపు ఫ్రేమ్‌లు విండోస్ సీలింగ్ మెటీరియల్స్ ఒక అడుగు సైట్ ప్రస్తుత సర్వీస్ నం. 3724401000438 మీటర్ వైరింగ్ మొదలైనవి అందులోని అన్ని సౌలభ్య హక్కులతో సహా |
| (Loan A/C No.) 23630000064708, వి రాజ శేఖర్, వారణాసి రాజ్య లక్ష్మీ | 31-Oct-25 Rs. 3,359,350/- 31-అక్టోబర్-25 నాటికి ముప్పై మూడు లక్షల యాభై తొమ్మిది వేల మూడు వందల యాభై రూపాయలు మాత్రమే | 300 చదరపు గజాలు లేదా 252 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం "ప్రదీప్ నగర్" జీ-బ్లాక్ యొక్క ప్లాట్ నెం. 21 లేఅవుట్ రోడ్ యొక్క ఉత్తర వరుసలో ఉంది, ఇది విజయనగరం బిట్-1 లోని సర్వే నెం. 53/3 ద్వారా ఆక్రమించబడింది, విజయనగరం జిల్లా విజయనగరం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క విజయనగరం మునిసిపాలిటీ పరిమితుల్లో ఉంది మరియు కొలత మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: కొలతలు: తూర్పు నుండి పడమర: 45 అడుగులు (1371 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం: 60 అడుగులు (18.28 మీటర్లు). విస్తీర్ణం: 300 చదరపు గజాలు లేదా 252 చదరపు మీటర్లు మరియు సరిహద్దులు, కాబట్టి పైన పేర్కొన్న షెడ్యూల్ విస్తీర్ణం 300 చదరపు గజాలు లేదా 252 చదరపు మీటర్లు. ఇది అసైన్డ్ ఆస్తి కాదు. పైన పేర్కొన్న 30 చదరపు గజాల (25.08 చదరపు మీటర్లు) విస్తీర్ణంలో విభజించబడని మరియు పేర్కొనబడని వాటా 300 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. ఇది A-షెడ్యూల్ ఆస్తి. షెడ్యూల్ - B. సెమీ ఫినిష్డ్ లెవల్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.402, మూడవ అంతస్తులోని RCC స్లాబ్ భవనం "A" షెడ్యూల్‌లోని మొత్తం సైట్ 950 చదరపు అడుగుల బిల్టప్ ఏరియా (సాధారణ ప్రాంతాలు మరియు మెట్ల కేసుతో సహా) కార్ పార్కింగ్ 80 చదరపు అడుగుల స్టిల్ట్ ఫ్లోర్‌లో ఉంది, అవి "సిల్ హోమ్స్" అనే భవనం యొక్క సరిహద్దులు. |
| (Loan A/C No.) 22630000036813, వల్లూరు చిన్నమ్మ, వల్లూరు నరసయ్య | 31-Oct-25 Rs. 826,409/- 31-అక్టోబర్-25 నాటికి ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల నాలుగు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే | తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్-రిజిస్ట్రార్, మనుబోలు మండలం, మనుబోలు గ్రామ పంచాయతీ, మనుబోలు గ్రామం సర్వే నెం.267, వార్డ్ నెం.4, హరిజనవాడ ప్రాంతం ఆ ఖాళీ స్థలంలో నిర్మించిన ఇంటి అసెస్‌మెంట్ నెం.1955 సరిహద్దులో ఉంది. ప్రకటన 25 అంకణం లేదా 200 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలం నిర్మించిన RCC భవనం ప్రకటన 525 చదరపు అడుగుల కొలతలు మరియు నాలుగు వైపుల కాంపౌండ్ వాల్ మరియు ఆ భవనం అనుబంధ విద్యుత్ సేవ నెం.3112120001298, సాధారణ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గం అన్ని సౌలభ్య హక్కులు మరియు దానిపై అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లను నిర్మించడం |
| (Loan A/C No.) 24630000053367, దాసరి రూతమ్మ, దాసరి పిచ్చయ్య | 31-Oct-25 Rs. 629,558/- 31-అక్టోబర్-25 నాటికి ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల ఐదు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే | పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆర్.డి, వినుకొండ Sro, నూజెండ్ల మండలం, పాతచెరువుకొమ్ముపాలెం గ్రామ పంచాయతీ, నావోలు గ్రామం, సర్వే నెం.593-ఎ, డి.నెం.2-37, అసెస్‌మెంట్ నెం.407, 77.44 చదరపు గజాలు లేదా 8 నెలల క్రితం 64.747 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 300.0 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి ఇల్లు, విద్యుత్ మీటర్, విద్యుత్ పరికరాలు మరియు అన్ని గృహ సంబంధిత ఉపకరణాలతో సహా సైట్ సరిహద్దులు: మొత్తం కొలతలు 696.96 చదరపు అడుగులు, ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణంతో సహా. |
| (Loan A/C No.) 24660001789604, జెట్టి అంకారావు, జెట్టి సుభాషిణి | 31-Oct-25 Rs. 832,393/- 31-అక్టోబర్-25 నాటికి ఎనిమిది లక్షల ముప్పై రెండు వేల మూడు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే | గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రీ-డిస్ట్రిక్ట్, పొన్నూరు ఉప-జిల్లా, పొన్నూరు మునిసిపల్ ఏరియా, పొన్నూరు గ్రామం డోర్ నెం. 18-2-6A, పొన్నూరు గ్రామం డోర్ నెం. 413/7 64.50 చదరపు గజాలు లేదా 53.930 చదరపు మీటర్ల ఖాళీ స్థలంతో ప్రస్తుతం ఉన్న స్థలం 351 చదరపు అడుగుల పైకప్పు ఇల్లు ప్రస్తుతం చెందినది సరిహద్దు: మొత్తం కొలతలు 580.5 చదరపు అడుగులు ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణంతో సహా అందులో |
| (Loan A/C No.) 24630000061552, ప్రత్తిపాటి నాగరాజు, సగ్గుర్తి శ్రీలత | 31-Oct-25 Rs. 1,040,240/- 31-అక్టోబర్-25 నాటికి పది లక్షల నలభై వేల రెండు వందల నలభై రూపాయలు మాత్రమే | 108.9 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మాణంతో పాటు, మైలవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మైలవరం మండలం, వెల్వడం గ్రామ పంచాయతీ, వెల్వడం గ్రామం యొక్క R.S.No.494/8 ఉన్న స్థలం మరియు సరిహద్దు: |
| (Loan A/C No.) 24660001636834, మురారి చెల్లారావు, మురారి సుభాషిని | 31-Oct-25 Rs. 768,382/- 31-అక్టోబర్-25 నాటికి ఏడు లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే | 224 చదరపు గజాల విస్తీర్ణం లేదా 187.29 చదరపు మీటర్ల స్థలం, ఆర్‌సిసి టెర్రస్డ్ హౌస్ బేరింగ్ డోర్ నంబర్ 3-116, అసెస్‌మెంట్ నంబర్ 377 సర్వే నెం. 159లో పెదరాయవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, రంగంపేట మండలం, పెద్దాపురం సరోవరం, గతంలో తూర్పు గోదావరి జిల్లా సరిహద్దులుగా ఉన్నాయి: పైన పేర్కొన్న సరిహద్దులలో 224 చదరపు గజాల విస్తీర్ణం లేదా 187.29 చదరపు మీటర్ల స్థలం, ఆర్‌సిసి టెర్రస్డ్ హౌస్‌తో పాటు సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులతో మొదలైనవి. |
| (Loan A/C No.) 24660001855711, అప్పికట్ల ఇశ్రాయేలు, అప్పికట్ల మరియమ్మ | 31-Oct-25 Rs. 1,069,461/- 31-అక్టోబర్-25 నాటికి పది లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే | స్థిరాస్తి కలిగిన ఆస్తి నంబర్ Ac 0.03 1/2 సెంట్లు లేదా 169.4 చదరపు గజాలు లేదా 141.6404 చదరపు మీటర్ల నివాస స్థలం RCC పైకప్పు గల నివాస భవనంతో సహా అన్ని హక్కులతో సడలింపు బేరింగ్ R.S.No. 110/5A, S.No.1-177, అసెస్‌మెంట్ నెం.177, కొండూరు గ్రామం, కొండూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, నందిగామ మండలం, నందిగామ సబ్ రిజిస్ట్రార్, , N.T.R జిల్లా సరిహద్దు: |
| (Loan A/C No.) 23630000095519, గొల్లపలి& పెంచల నరసింహాలు, గొల్లపల్లి హజ్రతమ్మ | 31-Oct-25 Rs. 746,667/- 31-అక్టోబర్-25 నాటికి ఏడు లక్షల నలభై ఆరు వేల ఆరు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే | నెల్లూరు జిల్లా ఎస్పీఎస్ఆర్- ఉదయగిరి ఎస్.ఆర్. బి దుత్తలూరు మండలం- దుత్తలూరు గ్రామ పంచాయతీ- దుత్తలూరు గ్రామ సర్వే నం. 1278 - అసెస్‌మెంట్ నం. 1573 - సరిహద్దులో ఉన్న ఆస్తి. సరిహద్దుల లోపల 21.8 అంకణం లేదా 175 చదరపు గజాలు లేదా 146.34 చదరపు మీటర్ల స్థలం, ఇందులో 805 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్‌లు మరియు సౌలభ్య హక్కులతో ఉంది. |
| (Loan A/C No.) 23630000062922, తెల్ల కోటయ్య, తెల్ల రూతమ్మ | 31-Oct-25 Rs. 644,714/- 31-అక్టోబర్-25 నాటికి ఆరు లక్షల నలభై నాలుగు వేల ఏడు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే | ప్రకాశం జిల్లా - మార్కాపురం ఆర్.డి. - దర్శి ఎస్.డి. - దర్శి మండలం - దేవరం గ్రామం పంచాయతీ - దేవరం గ్రామం డోర్ నెం. 74- అసెస్‌మెంట్ నెం. 362 - సరిహద్దుల లోపల ఉన్న ఆస్తి A.C.0-03 సెంట్లు లేదా 145.2 చదరపు గజాలు లేదా 121.40 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 200 చదరపు అడుగుల RCC భవనం అన్ని భవనాలు మరియు సౌలభ్య హక్కులతో ఉంది. |

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేదీ మరియు వ్యయం | తనఖా పెట్టిన ఆస్తి వివరణ |
|---|---|---|
| (Loan A/C No.) 22660000856080 & 23660001374957, కోనేటి శెట్టి రవి శంకర్, కోనేటి శెట్టి బాల సరస్వతమ్మ | 31-Oct-25 Rs. 1,105,834/- 31-అక్టోబర్-25 నాటికి పదకొండు లక్షల ఐదు వేల ఎనిమిది వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే మరియు రూ. 251,907/- రెండు లక్షల యాభై ఒక్క వేల తొమ్మిది వందల ఏడు రూపాయలు మాత్రమే | డాక్యుమెంట్ ప్రకారం రెసిడెన్షియల్ హౌస్ బేరింగ్ కడప జిల్లా, రాజంపేట సబ్ డిసిషన్, రాజంపేట సబ్ రిజిస్ట్రార్, రాజంపేట మండలం, పెద్దకారంపల్లి గ్రామపంచాయతీ, గ్రౌండ్ ఫ్లోర్ హౌస్ బేరింగ్ డోర్ నెం. 6/99-2 విస్తీర్ణంలో ఉన్న స్థలంలో నిర్మించబడింది మరియు సర్వే న.0-029 మన్నూర్ విలేజ్ ఫీల్డ్స్ Rcc ప్రాంతం 945.5 అడుగుల సర్వే నెం. 69లో లింక్‌లు/105 చ.గజాలు. మొత్తం విస్తీర్ణం 105 చదరపు గజాలు. కొలతల స్థలం: తూర్పు నుండి పడమర వరకు రెండు వైపులా: 21 అడుగులు/ 6.40 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం వరకు రెండు వైపులా: 45 అడుగులు/ 13.71 మీటర్లు స్థల వైశాల్యం-చా.జ.0-02 సెం.మీ మరియు 169 చదరపు లింకులు/105 చదరపు గజాలు మరియు ఇంటి బేరింగ్ డోర్ నెం. 6/99-2 సైట్ లోపల నిర్మించబడింది. |
| (Loan A/C No.) 23660001374857, షేక్ షఖాష్, షేక్ మస్తానీ | 31-Oct-25 Rs. 570,837/- 31-అక్టోబర్-25 నాటికి ఐదు లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే | 120.9 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం యొక్క ఆస్తి, సర్వే నం. 370, సబ్ డివిజన్ సర్వే నం. 370/11, అసిస్టెంట్ నం. 314, బేరింగ్ డోర్ నం. 3-8, జయంతి గ్రామ పంచాయతీ ప్రాంతం, వీరుల్పాడు మండలం, కంచికచెర్ల సబ్ రిజిస్ట్రీ, N.T.R. జిల్లా సరిహద్దులో ఉన్న ప్లింత్ ఏరియా RCC- 288 చదరపు అడుగులు Acc- 288 -చదరపు అడుగులు |
| (Loan A/C No.) 23660000671875, బొడిగడ్డ శ్రీను, బొడిగడ్డ కుమారి | 31-Oct-25 Rs. 553,502/- 31-అక్టోబర్-25 నాటికి ఐదు లక్షల యాభై మూడు వేల ఐదు వందల రెండు రూపాయలు మాత్రమే | R.Sలో 160-0-0 చ.గజాల పరిధి లేదు. నం. 551/1, డోర్ నెం. 9-4/1, తిమ్మరాగూడెం గ్రామం, చాటపారు పంచాయితీ, ఎల్లు మండలం, ఏలూరు సబ్-రిజిస్ట్రీ, ఏలూరు జిల్లా, ఈ క్రింది సరిహద్దులలో ఉంది: పై సరిహద్దులలో 160-0-0 చదరపు గజాల స్థలంలో డాబా భవనాలు మరియు RCC అన్ని హక్కులు ఉన్నాయి |
| (Loan A/C No.) 24630000056882, గంపల బజినియ్య, గంపల బేబి | 7-Nov-25 Rs. 714,103/-6-నవంబర్-25 నాటికి ఏడు లక్షల పద్నాలుగు వేల నూట మూడు రూపాయలు మాత్రమే | 1వ ఐటెమ్ హౌస్ బేరింగ్ డోర్ నం 21-149 అసెస్‌మెంట్ నం 3149 దక్షిణం వైపున 117-66 చదరపు గజాల విస్తీర్ణంలో సర్వే నెం 261-1లో 69.66 చదరపు గజాల స్థలం గోకవరం గ్రామ పంచాయతీ గోకవరం రెవెన్యూ గ్రామం గోకవరం మండలం శ్రీ కోరుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మరియు ఆస్తి స్థలం యొక్క పరిమితుల్లో ఉంది. ఈ స్థలం 69-66 చదరపు గజాల విస్తీర్ణంలో ఖాళీ స్థలం మరియు అన్ని 2వ ఐటెమ్ హౌస్ బేరింగ్ డోర్ నం 21-149 అసెస్‌మెంట్ నం 3149 దక్షిణం వైపున 117-66 చదరపు గజాల విస్తీర్ణంలో సర్వే నెం 261-1లో 48 చదరపు గజాల స్థలం గోకవరం గ్రామ పంచాయతీ గోకవరం రెవెన్యూ గ్రామం గోకవరం మండలం శ్రీ కోరుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మరియు ఆస్తి స్థలం యొక్క పరిమితుల్లో ఉంది. పైన పేర్కొన్న సరిహద్దులలోని కొలత సరిహద్దులు 48 చదరపు గజాల విస్తీర్ణంలో ఖాళీ స్థలం మరియు అన్నీ కలిపి మొత్తం రెండు అంశాలను కలిగి ఉంటాయి 117-66 చదరపు గజాల విస్తీర్ణంలో స్థలం మరియు అందులో సాధారణ మార్గాలు ప్రయాణ మార్గాలు నీటి మార్గాలు పారుదల మార్గాలు మరియు అన్ని సాధారణ సౌలభ్య హక్కులతో |
| (Loan A/C No.) 24630000039294, సి బాబు, ఎ మౌనిక | 7-Nov-25 Rs. 698,258/- 6-నవంబర్-25 నాటికి ఆరు లక్షల తొంభై ఎనిమిది వేల రెండు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే | చిత్తూరు జిల్లా మరియు జెడ్పీ పుంగనూరు ఉప జిల్లా పుంగనూరు మండలం మరియు ఎంపీపీ కుమ్మరనాథం సర్వే గ్రూప్ మరియు రెవెన్యూ కుమ్మరనాథం జిపి కల్లుపల్లి గ్రామం సర్వే నం 360/5 తూర్పు నుండి పడమర వరకు సరిహద్దు 41 అడుగులు లేదా 12.505 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం వరకు 47 అడుగులు లేదా 14.335 మీటర్లు విస్తీర్ణం 1927 చదరపు అడుగులు లేదా 214.11 చదరపు గజాల స్థలం |
| (Loan A/C No.) 23660001693336, వల్లెపు బంగారయ్య, వల్లెపు శేషమ్మ | 7-Nov-25 Rs. 664,664/- 6-నవంబర్-25 నాటికి ఆరు లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే | ప్రకాశం జిల్లా చిమకుర్తి సీనియర్ చిమకుర్తి మండలం పల్లమల్లి గ్రామం సర్వే నెం. 207 -వార్డ్ నెం. 11 డోర్ నెం. 5-185/1 అసెస్‌మెంట్ నెం. 985 అక్రా ఇల్లు మరియు స్థలం అక్రా ఇంటితో సరిహద్దులుగా ఉంది. సరిహద్దుల్లో 240 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. అందులో అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో కూడిన ఇల్లు ఉంది. |
| (Loan A/C No.) 23660002170143, బురగ ప్రేమ్ కుమార్, బురగ నిర్మల | 7-Nov-25 Rs. 5,88,448/- 6-నవంబర్-25 నాటికి ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల నాలుగు వందల నలభై ఎనిమిదిరూపాయలు మాత్రమే | ప్రకాశం జిల్లా చిమకుర్తి సీనియర్ చిమకుర్తి మండలం గోనుగుంట గ్రామ పంచాయతీ ప్రాంతం గోనుగుంట గ్రామం నా నెం 641/9 డోర్ నెం 1-14 అసెస్‌మెంట్ నెం 14 సరిహద్దుల లోపల సరిహద్దుగా ఉన్న ఏస్ షెడ్ 16.33 గజాలు లేదా 130.64 చదరపు గజాలు లేదా 109.73 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 420 చదరపు అడుగుల అక్ షెడ్ అన్ని ఫిక్చర్లు మరియు సౌలభ్య హక్కులతో |
| (Loan A/C No.) 23660001292691, వేముల చిన్న మస్తాన్, వేముల మస్తాన్ బీ | 7-Nov-25 Rs. 574,625/- 6-నవంబర్-25 నాటికి ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల ఆరు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే | ప్రకాశం జిల్లా- మార్కాపురం రోడ్డు - దర్శి వీధి - తాళ్లూరు మండలం - బెల్లంకొండవారిపాలెం గ్రామం డోర్ నెం. 20-5 - అసెస్‌మెంట్ నెం. 1-43 - డోర్ నెం. 2-17-1 - ఆర్‌సిసి భవనం మరియు స్థలం 300 అడుగుల ఆర్‌సిసి సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల 121 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది, దీనిలో ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్‌లు మరియు సౌలభ్య హక్కులతో ఉంది. |
| (Loan A/C No.) 24660001329262, రాపూరు లక్ష్మమ్మ, రాపూరు వెంకటశేషయ్య | 7-Nov-25 Rs. 696,353/- 6-నవంబర్-25 నాటికి ఆరు లక్షల తొంభై ఆరు వేల మూడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - ఆత్మకూరు సబ్-రిజిస్ట్రేషన్ - ఎ.ఎస్.పేట మండలం - ఎ.ఎస్.పేట జి.పి. - ఎ.ఎస్.పేట గ్రామం - 22 అంకణం లేదా 176 చదరపు గజాల స్థలం, ప్రకటన 176 చదరపు గజాల స్థలం, నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ఇంట్లో 288 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫిక్చర్లు మరియు నిర్మాణాలు, ప్రస్తుత సర్వీస్ నెం.3411414002095, అసెస్‌మెంట్ నెం.1505 మొదలైనవి. |
| (Loan A/C No.) 24660000231363, బి శంకర్, బి నాగరత్నమ్మ | 7-Nov-25 Rs. 1,043,868/- 6-నవంబర్-25 నాటికి పది లక్షల నలభై మూడు వేల ఎనిమిది వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే | కడప జిల్లా కడప సబ్ డివిజన్ కడప సబ్ రిజిస్ట్రార్ గ్రౌండ్ ఫ్లోర్ హౌస్ బేరింగ్ డోర్ నెం 112/107 -463 -1 రుద్రభతి పేట గ్రామం యొక్క సర్వే నెం 134 లో 120.88 చదరపు గజాల స్థలంలో నిర్మించబడింది. మొత్తం విస్తీర్ణం 120.88 చదరపు గజాలు స్థలం యొక్క కొలత తూర్పు పడమర ఉత్తరం వైపు 34 అడుగులు తూర్పు పడమర దక్షిణం వైపు 34 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వైపు తూర్పు వైపు 32 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వైపు పశ్చిమం వైపు 32 అడుగులు మొత్తం విస్తీర్ణం 120.88 చదరపు గజాలు ఇంటి కొలతలు తూర్పు పడమర ఉత్తరం వైపు 34 అడుగులు తూర్పు పడమర దక్షిణం వైపు 34 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వైపు తూర్పు వైపు 32 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వైపు పశ్చిమం వైపు 32 అడుగులు మొత్తం నిర్మాణం వైశాల్యం 1088 చదరపు అడుగులు |
| (Loan A/C No.) 23630000083972, బోయన సమత, బోయన రంగనాయకులు | 7-Nov-25 Rs. 1,778,215/- 6-నవంబర్-25 నాటికి పదిహేడు లక్షల డెబ్బై ఎనిమిది వేల రెండు వందల పదిహేను రూపాయలు మాత్రమే | కుమూల్ జిల్లాలోని నంద్యాల పట్టణం మరియు మునిసిపాలిటీ వద్ద ఉన్న భూమి మరియు భవనం బేరింగ్ హౌస్ నెం.28/1494A, సర్వే నెం.367/A1 C1 భూమిలో 96.8 చదరపు గజాలు మరియు 871.2 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది, ఇది నూనేపల్లి గ్రామం 28వ వీధి షాదిక్ నగర్ ప్రాంతం. |
| (Loan A/C No.) 25660000254577, గన్నెపల్లి సాంసన్, గన్నెపల్లి మరియ కుమారి | 7-Nov-25 Rs. 553,575/- 6-నవంబర్-25 నాటికి ఐదు లక్షల యాభై మూడు వేల ఐదు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే | ప్రకాశం జిల్లా - ఒంగోలు ఆర్.డి. - దర్శి ఎస్.డి. - దొనకొండ మండలం - గంగదేవిపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం - గుడిపాడు గ్రామ సర్వే నం. 195/4 - 8-34 సెంట్ల విస్తీర్ణంలో స్థలం - పెద్ద గుడిపాడు గ్రామ నివాస ప్రాంతం - 0-05 సెంట్లు లేదా 242 చదరపు గజాల విస్తీర్ణంలో స్థలం - 4-50 అసెస్‌మెంట్ నం. 591- ఆర్‌సిసి భవనం మరియు స్థలం సరిహద్దు: సరిహద్దుల లోపల 0-05 సెంట్లు లేదా 242 చదరపు గజాల విస్తీర్ణంలో స్థలం, 350 చదరపు అడుగుల ఆర్‌సిసి ఇల్లు అన్ని ఫిక్చర్లు మరియు సౌలభ్య హక్కులతో |
| (Loan A/C No.) 24660002404214, మెడబలిమి బాలచంద్ర, మెడబలిమి శ్రీలక్ష్మి | 7-Nov-25 Rs. 967,263/- 6-నవంబర్-25 నాటికి తొమ్మిది లక్షల అరవై ఏడు వేల రెండు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే | స్థిరాస్తి నంబర్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - వింజమూరు సబ్-రిజిస్టర్ - వింజమూరు మండలం - శంఖవరం గ్రామం - ఆర్.సి.సి. ఇల్లు అసెస్‌మెంట్ నెం.32 చూడండి - సర్వే నెం.117 సరిహద్దు: ఈ మధ్య తూర్పు నుండి పడమర వరకు 61 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం వరకు 26 అడుగులు. ప్రకటన 22 అంకణం లేదా 175.69 చదరపు గజాల స్థలం, దీనిలో ఆర్.సి.సి. ఇల్లు నిర్మించబడింది 504 చదరపు అడుగులు లేదా 7 అంకణం విస్తీర్ణంలో ఫిక్చర్లు మరియు నిర్మాణాలు మొదలైనవి. |
| (Loan A/C No.) 23660001599283, కొడింగారి వాసు, కొడింగారి లక్ష్మీ | 7-Nov-25 Rs. 682,607/- 6-నవంబర్-25 నాటికి ఆరు లక్షల ఎనభై రెండు వేల ఆరు వందల ఏడు రూపాయలు మాత్రమే | నెల్లూరు Rd కావలి Sr బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామ పంచాయితీ ప్రాంతం జువ్వలదిన్నె మజర కొత్తకడపాలెం గ్రామం సర్వే నెం 437-1 అసెస్‌మెంట్ నెం 569 ఇల్లు మరియు స్థలం సరిహద్దుల పరిధిలో 28 అంకనాములు లేదా 224 చదరపు గజాల స్థలం 80 చదరపు అడుగుల Acc షీట్‌లతో కూడిన టాయిలెట్‌లతో కూడిన భవనం Hsc నంబర్ 3211136000108 ప్రస్తుత మీటర్‌తో కూడిన కిచెన్ రూమ్ అన్ని ఫిక్స్చర్‌లు మరియు సౌలభ్య హక్కులు |
| (Loan A/C No.) 24660001025734, ఇల్లు అశోక్, ఇల్లు జయమ్మ | 7-Nov-25 Rs. 950,462/- 6-నవంబర్-25 నాటికి తొమ్మిది లక్షల యాభై వేల నాలుగు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే | స్థిరాస్తి సంఖ్య S.P.S.R నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూరు సబ్ - రిజిస్ట్రార్, విడవలూరు మండలం, చౌకచర్ల గ్రామ పంచాయతీ, చౌకచర్ల గ్రామం, L.P.No. 954, సర్వే నెం. 152/B1, అసెస్‌మెంట్ నెం. 211 ఇల్లు, స్థలం సరిహద్దు: ఈ సరిహద్దుల లోపల 30 అంకణం లేదా 240 చదరపు గజాల స్థలం, దానిలో 071/2 అంకణం లేదా 540 చదరపు అడుగుల R.C.C. నిర్మాణం, ఈ ఇంటికి, ప్రస్తుత సేవ, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, మొదలైనవి, దానిలోని అన్ని సౌలభ్య హక్కులతో సహా |
| (Loan A/C No.) 24660000770307, వేల్పుల కాంతయ్య, వేల్పుల నాగమణి | 7-Nov-25 Rs. 519,006/- 6-నవంబర్-25 నాటికి ఐదు లక్షల పంతొనిమిది వేల ఆరు రూపాయలు మాత్రమే | భూమిపై స్థిరాస్తి ప్రకటన సర్వే నెం. 149-8దీ లో 118.25 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. ముంచింతల గ్రామ పంచాయతీ ప్రాంతం, పెనుగంచిప్రోలు మండలం, ముంచింతల గ్రామ సచివాలయం సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా సరిహద్దులుగా ఉన్నవారు: Rcc ప్లింత్ ఏరియా 412 చదరపు అడుగులు. |
| (Loan A/C No.) 24660001005512, కట్టవరపు సలోమి, కట్టవరపు చిన్న | 7-Nov-25 Rs. 612,365/- 6-నవంబర్-25 నాటికి ఆరు లక్షల పన్నెండు వేల మూడు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే | స్థిరాస్తి ఉన్న ప్రాంతం బాపట్ల జిల్లా - బాపట్ల ఆర్.డి. - అద్దంకి ఎస్.డి. - జె. పంగులూరు మండలం - తూర్పు కొప్పెరపాడు గ్రామ పంచాయతీ - తూర్పు కొప్పెరపాడు గ్రామకంఠం ఎల్.పి.నం. 617 - సర్వే నెం. 256, 258/1 - 3-2250 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న ఇల్లు మరియు స్థలం సరిహద్దుల లోపల 121 చదరపు గజాలు లేదా 101.15 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఇల్లు మరియు స్థలం, దీనిలో 400 చదరపు అడుగుల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు మరియు 50 చదరపు అడుగుల అక్వాడ్ బాత్రూమ్ అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో |

తేది : 12/02/2026
స్థలం : ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి,
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్




## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో బాలకృష్ణ భేటీ



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందూపురం ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ భేటీ అయ్యారు. అసెంబ్లీలోని పవన్ ఛాంబర్లో ఆయన్ని కలిశారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గం సమస్యలపై పవన్ తో చర్చించారు బాలకృష్ణ. పవన్ తో పాటు, ఎమ్మెల్సీ నాగబాబును కూడా బాలయ్య కలిశారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, తాజా రాజకీయాలు వీరు చర్చించారు.

## ఏపీ హై కోర్టు అదనపు న్యాయమూర్తి

**బాలాజి మెడమల్లి బాధ్యతల స్వీకరణ**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి గురువారం బాధ్యతలు స్వీకరించారు. హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి చేత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అదనపు న్యాయమూర్తి బాలాజి మెడమల్లి వైయస్సార్ కడప జిల్లా రాజంపేటలో జన్మించారు. హైదరాబాద్ లో న్యాయ శాస్త్ర విద్యను పూర్తి చేసుకున్న ఆయన న్యాయవాది గూడపాటి వెంకటేశ్వరరావు వద్ద జూనియర్ గా ప్రాక్టీస్ ప్రారంభించారు. 2004 నుండి 2006 వరకు ఏజీపీగా పనిచేశారు. 2018లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ గా సేవలందించారు. ఈకార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అదనపు సాలిసిటర్ జనరల్ చల్ల ధనంజయ, అడ్వకేట్ జనరల్ డి. శ్రీనివాస్, బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, పలువులు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు

**శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**



ఏపీ స్టేట్ బ్యూరో,అమరావతి : రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటిల్లో శాశ్వత సదుపాయాలకు అవసరమైన నిధుల కోసం ఆర్థికశాఖ మంత్రితో మాట్లాడాం. ఇందుకోసం కేంద్రప్రభుత్వం కొత్తగా సాస్కీ స్కీమ్ తీసుకొచ్చింది. డీపీఆర్ లు తయారు చేసి ఆ స్కీమ్ ద్వారా కొంత నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు గల అవకాశాలపై ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటుపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఏపీలో ప్రస్తుతం ట్రిపుల్ ఐటీలకు సంబంధించి 4 ఆర్ జీయూకేటీ క్యాంపస్ లు ప్రస్తుతం పనిచేస్తున్నాయి. నూజివీడు క్యాంపస్ లో పర్మినెంట్ ఫెసిలిటీస్ పూర్తిచేయడానికి రూ.60కోట్లు, అరకు వ్యాలీలో రూ.40 కోట్లు, ఒంగోలు క్యాంపస్ కు రెండు విడతలకు కలిపి రూ.600 కోట్లు, శ్రీకాకుళం క్యాంపస్ పూర్తిచేయడానికి రూ.300 కోట్లు నిధులు అవసరం. ఏ జిల్లాలో ట్రిపుల్ ఐటీ చదివే పిల్లలు అక్కడే పూర్తిచేయాలన్నది మా ఆలోచన. టెంపరరీ అకాడమీ కోసం వేర్వేరు జిల్లాలకు పంపాల్సి వస్తోంది. కేంద్రం నుంచి నిధులు తెచ్చి శాశ్వత సౌకర్యాలను కల్పించి...ఏ క్యాంపస్ లో పిల్లలు చేరారో అదే క్యాంపస్ లో కోర్సు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## చంద్రబాబు నిబద్ధతకు సాక్ష్యం సఖీ సురక్ష

**ఎమ్మెల్యే రెడ్డప్ప మాధవి**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత, సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రెడ్డప్ప మాధవి అన్నారు. మహిళలు కేవలం స్వయం ఉపాధికే పరిమితం కాదు, పరిశ్రమలు పెట్టే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని అసెంబ్లీలో తెలిపారు. ఈ క్రమంలోనే మహిళలకు పెట్టుబడి రాయితీని 35 శాతం నుంచి 45 శాతానికి పెంచారన్నారు. ఇక రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన సఖీ సురక్ష పథకం మహిళ ఆరోగ్యం పాలిట పెన్నిధిలా నిలుస్తుందన్నారు. దీని ద్వారా క్యాన్సర్ లాంటి వ్యాధుల్ని కూడా ఖర్చులేకుండా గుర్తించి, చికిత్స అందించేలా చేస్తున్నారని తెలిపారు.

## జంగిల్ రాజ్ నుంచి రాష్ట్రం బయటపడింది

**- ఎమ్మెల్యే మద్దిపాటి**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : వైసీపీ హయాంలోని జంగిల్ రాజ్ నుంచి రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం బయటపడేసి స్థిరత్వం తీసుకొచ్చిందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పేర్కొన్నారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం పై ధన్యవాద తీర్మానాన్ని ప్రారంభిస్తూ ఎమ్మెల్యే మద్దిపాటి ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో మహిళల భద్రత, శాంతిభద్రతలు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయని ఎమ్మెల్యే వెంకట్రాజు ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం 'సూపర్ సిక్స్' పేరుతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అమరావతి రాజధాని మాత్రమే కాదని.. ఆంధ్రప్రజల భవిష్యత్తు అని ఆయన అన్నారు. రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వంటి అనేక అంశాల్లో అద్భుతమైన పురోభివృద్ధి కనిపిస్తోందన్నారు.

## 11 నిమిషాల్లో 11 మందీ వెళ్లిపోయారు

**: హిందూపురం ఎమ్మెల్యే నటుడు నందమూరి బాలకృష్ణ**

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : హిందూపురం ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ లాబీలో ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, బొజ్జల సుధీర్, ఎం.ఎస్.రాజుతో సరదాగా కొద్ది సేపు ముచ్చటిచ్చారు. ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజును డాకూ మహారాజ్ అని పిలిచారు బాలయ్య. హంద్రీనీవా నీళ్లు మడకశిర తీసుకెళ్తున్న ఎం.ఎస్. రాజు.. డాకూ మహారాజ్ అయ్యారని అన్నారు. వెనుకబడిన ప్రాంతానికి నీటి అవసరం ఉన్నందున పెద్ద మనసు చేసుకోవాలని బాలయ్యని కోరారు ఎం.ఎస్. రాజు. హిందూపురం ప్రజలతో పాటు మడకశిర ప్రజలూ బాగుండాలన్న బాలయ్య.. గవర్నర్ ప్రసంగానికి వచ్చి 11 నిమిషాల్లో 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు వెళ్లిపోయారని అన్నారు.



# నన్నయ్య యూనివర్శిటీ అక్రమాలు నిగ్గు తెలుస్తాం

● కళాశాలల అనుమతుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు ● త్వరలో వర్శిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియామకం చేపడతాం
● శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో అక్రమాలకు సంబంధించి ఆధారాలు పంపితే తప్పనసరిగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ పరిధిలో కళాశాలల అనుమతుల్లో అవకతవకలపై రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమధానమిస్తూ... గతంలో ఈ విషయమై ఎమ్మెల్యే రిప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించి అనుమతులు పొందిన కళాశాలల వివరాలు పంపితే చర్యలు తీసుకుంటాం. అఫ్లియేషన్ కు ఒక్కొక్క యూనివర్సిటీ పరిధిలో ఒక్కో విధానం పాటిస్తున్నారు. దానిని స్టాండర్డైజ్ చేయడానికి యూనిఫైడ్ యాక్ట్ తేవడానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంది. అఫ్లియేషన్ స్ట్రీమ్ లైన్ చేసి డిజిటలైజేషన్, జియోట్యాగింగ్, ఫోటోస్, వీడియోస్ తో సహా ఆన్ లైన్ లైన్ పెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. త్వరలో పకడ్బందీ నిబంధనలు రూపొందించి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియామక ప్రక్రియ చేపడతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ... నన్నయ్య వర్సిటీ ప్రతిష్టాత్మకమైనది, 400కుపైగా అఫ్లియేటెడ్ కళాశాలలు ఉన్న ఏకైక యూనివర్సిటీ. గత ప్రభుత్వంలో మితిమీరిన అక్రమాలు జరిగాయి. ఏవిధమైన మౌలిక సదుపాయాలు, కావాల్సిన సిబ్బంది లేకుండా ముడుపులు తీసుకొని అధికారులు అనుమతులు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకే అధ్యాపకుడు అయిదారు కాలేజీల్లో కూడా పనిచేస్తున్నట్లు చూపి అనుమతుల ఇచ్చారు. యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కై ఈ అవకతవకలకు పాల్పడి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వాన విద్యావ్యవస్థలో ప్రక్షాళన తెస్తున్న నేపథ్యంలో ఇప్పుడు కూడా అధికారులు అక్రమాలకు పాల్పడటం దారుణం. అనుమతులు ఇచ్చే సమయంలో టెంపరరీ సినిమా సెట్టింగ్ వేస్తున్నారు. యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కై అనుమతులు ఇచ్చేస్తున్నారు.

ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ప్రతి మూడేళ్లకు ఒకసారి మారుతుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో నన్నయ్య యూనివర్సిటీకి కౌన్సిల్ నియమించారు. మంత్రి అనుచరుడు ఒకరు, మాజీ ఎమ్మెల్యే మామ ఒకరిని సభ్యులుగా నియమించారు. వీరితో యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. నన్నయ యూనివర్సిటీ ఏర్పాటు నుంచి అవకతవకలకు అడ్డాగా మారింది. టెండర్ల విషయంలో వారికి నచ్చిన వారికి టెండరు దక్కేలా నిబంధనలు రూపొందిస్తున్నారు. వారి అక్రమాలకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మద్దతు ఇస్తోంది. గత ప్రభుత్వంలో అక్రమాలకు రాచబాట వేశారు.

గతంలో చేపట్టిన ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం ఇప్పటికీ పూర్తికాలేదు. బిల్లులు మాత్రం పెద్దఎత్తున డ్రా చేసుకున్నారు. ఫీజుల విషయంలో డీడీలు క్లోనింగ్ చేసి దారుణమైన దోపిడీకి పాల్పడ్డారు. ఎగ్జామినేషన్ ఫీజుకు ఇచ్చిన ఒకే డీడీని పదిహేను కాలేజిలకు అదే నెంబరుతో సబ్మిట్ చేశారు. సీనియర్లను పక్కనబెట్టి చాలామంది జూనియర్లకు ప్రమోషన్లు ఇస్తున్నారు, చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే బలరామకృష్ణ విజ్ఞప్తి చేశారు.



# పార్టీ లేకపోతే జీరో !

**తిరువూరు ఎమ్మెల్యేకు పల్లా శ్రీనివాస్ గట్టి హెచ్చరిక**

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారం గత కొంతకాలంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారంపై ఇప్పటికే టీడీపీ అధిష్టానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారంపై ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా... అసెంబ్లీ లాబీలో కొలికపూడి శ్రీనివాస్‌తో పల్లా శ్రీనివాస్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గత కొద్దిరోజులుగా తిరువూరు టీడీపీలో చోటుచేసుకుంటున్న పరిణామాలకు సంబంధించి ప్రస్తావించారు. సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలుగా కొలికపూడి శ్రీనివాస్‌కు పల్లా శ్రీనివాస్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ లేకపోతే వ్యక్తిగతంగా జీరో అనే విషయం గుర్తించి ప్రవర్తించాలని చెప్పారు. టీడీపీ క్రమశిక్షణ దాటి ప్రవర్తిస్తే చూస్తూ ఉండటానికి సీఎం చంద్రబాబు సిద్దంగా లేరని పల్లా శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఎన్నిసార్లు మందలించినా పద్దతి మార్చుకోకుండా తప్పులు మీద తప్పులు చేసుకుంటూ పోతే పార్టీ కూడా ఎమ్మెల్యే గా గుర్తించటం మానేస్తుందని తెలిపారు. పిచ్చి పిచ్చి స్టేటస్‌లతో ఎవరిమీద నీ పోరాటం అని ప్రశ్నించారు. పార్టీనే సుప్రీం అని... పార్టీ లైన్ దాటి ప్రవర్తిస్తున్నందున తప్పుల్ని ఉపేక్షించటానికి అధిష్టానం సిద్ధంగా లేదని తెలిపారు. పల్లా శ్రీనివాస్ హెచ్చరికల నేపథ్యంలో కొలికపూడి శ్రీనివాస్ వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినట్టుగా తెలుస్తోంది. అనుభవ రాహిత్యంతోనే పొరపాట్లు జరుగుతున్నాయని కొలికిపూడి శ్రీనివాస్ చెప్పినట్టుగా సమాచారం. సీనియర్లు తనకు మార్గనిర్దేశం చేయాలని కోరారు. ఇక, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్న మధ్య విభేదాలు చాలా కాలంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం భారీ మెజారిటీతో అధికారం చేపట్టగా... టీడీపీలో మాత్రం కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సొంత పార్టీ నేతలనే ఆయన టార్గెట్ చేయడంతో తిరువూరు రాజకీయం హాట్ హాట్‌గా మారింది. ఈ క్రమంలోనే టీడీపీ అధిష్టానం... కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే పార్టీ క్రమశిక్షణ కమిటీ కూడా కొలికపూడి శ్రీనివాస్‌ను మందలించింది. అయితే ఇన్నాళ్లు పార్టీ నేతలనే టార్గెట్ చేసిన కొలికపూడి... ఇప్పుడు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారనే టాక్ వినిపిస్తుంది. ఇందుకు కారణం ఆయన సోషల్ మీడియాలో చేస్తున్న రచ్చే. ఈ పరిణామాలపై టీడీపీ అధిష్టానం సీరియస్ అయింది. ఇటీవల పల్లె కన్నీరు పెడుతుందంటూ పోస్టు చేయడంతో ఇకపై కొలికపూడి శ్రీనివాస్‌పై చర్యలు తీసుకునేందుకు టీడీపీ అధిష్టానం సిద్ధమైనట్టుగా వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే తాజాగా సీఎం చంద్రబాబు ఆదేశాలుగా కొలికపూడి శ్రీనివాస్‌కు పల్లా శ్రీనివాస్ హెచ్చరికలు జారీ చేశారు. అయితే ఇది కొలికపూడి శ్రీనివాస్‌కు టీడీపీ అధిష్టానం చివరి అల్టిమేటం అని సొంత పార్టీలోనే చర్చ జరుగుతుంది.

# ఉండవల్లిలో కార్మికుల భారీ ర్యాలీ

**అఖిలభారత సమ్మెకు మద్దతుగా సిఐటియు రాజధాని కమిటీ ఆధ్వర్యంలో నిరసన సభ**




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : అఖిలభారత సమ్మె సందర్భంగా సిఐటియు రాజధాని కమిటీ ఆధ్వర్యంలో ఉండవల్లిలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉండవల్లి సెంటర్‌లో జరిగిన నిరసన సభలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. కృష్ణయ్య మాట్లాడుతూ, లేబర్ కోడ్ల పేరుతో కార్మికులకు సంకెళ వేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. చైతన్యం గల కార్మికులు అలాంటి చర్యలను చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. కార్మికులు తమ హక్కులను అడగకుండా ఉండేందుకు పాత కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్లు తీసుకువచ్చారని ఆయన ఆరోపించారు. కార్మికులను కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని, తొలగించిన పాత కార్మిక చట్టాలన్నీ పునరుద్ధరించాలనీ ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విదేశీ విత్తనాలను కొనుగోలు చేయాలని చెప్పడం దుర్మార్గమని విమర్శించారు. కార్మికులు, రైతులు, కౌలు రైతులు, పేద ప్రజలు ఐక్యమై కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సిఐటియు గుంటూరు జిల్లా నాయకుడు ఎం.రవి మాట్లాడుతూ, కార్పొరేట్లకు వత్తాసుగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లు, నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబించిన గత ప్రభుత్వాలకు ప్రజలు తగిన తీర్పు ఇచ్చారని, అదే గతి కేంద్ర ప్రభుత్వానికీ పడుతుందని హెచ్చరించారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాజధాని ప్రాంత కమిటీ అధ్యక్షురాలు ఏ. శాంతకుమారి, కార్యదర్శి తోకల బాబు, మున్సిపల్ యూనియన్ నాయకులు రాచూరి వేణు, ఆవుల నారాయణ, ఎం. స్వర్ణకుమారి, తోకల ఆదిలక్ష్మి, ఓ. రామారావు, ఎస్. దివ్య, ఎం. పార్వతి, కే. నాగమణి, ఎడ్లూరి రజిని, పి. వెంకటేశ్వరరావు, కోటి రెడ్డి గురవయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రజా సంఘాల నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, ఈమని రామారావు, సంకూరు ఇమ్మానియేల్ రాజు, సిహెచ్. సుందర్రావు, ఆర్.వి. రాఘవయ్య, కే. రామకృష్ణ, సైకం వెంకటనారాయణ, ఎస్.కె. ఎర్రపేరు, కంచర్ల శేషయ్య, తిరుమలేష్, కోటేశ్వరరావు, ఎస్.కె. సుభాని, గాంధీ, మేరీ, స్వరూప, శ్రావణి, సుబ్బులు తదితరులు హాజరయ్యారు. సమ్మె సందర్భంగా కార్మికులు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

## వైసీపీ మాజీ ఎంపీపీ గడ్డం వెంకట్రావు అక్రమాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

● లాయర్ ముసుగులో మోసం.. చర్యలు తీసుకోవాలంటూ వినతి ● ప్రభుత్వ భూమి ఆక్రమించి తారు ప్లాంట్ ఏర్పాటు.. తారు సెగకు ఎండిపోతున్న తోటలు ● అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు ● గుంటూరు మేయర్, జోనల్ కోఆర్డినేటర్ కోవెలమూడి నాని, ఏపీ నూర్ బాషా, దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ కసునూరి నాగుల్ మీరా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం చిట్టిపోతులవారిపాలెం గ్రామానికి చెందిన రమేష్ కుమార్ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. అలవాల గ్రామంలోని సర్వే నెం. 54/1ఎ లో పూర్వీకుల నుండి సంక్రమించిన భూమి ఉంది. దీనికి సంబంధించి తన పేరిట 0.80 సెంట్లు (ఖాతా నెం. 563), తల్లపనేని అంజయ్య పేరిట 0.80 సెంట్లు (ఖాతా నెం. 635) పట్టాదారు పాసుపుస్తకాలు కూడా ఉన్నాయి. వీటితో పాటు వీరి కుటుంబానికి మరో 7.90 ఎకరాల పూర్వార్జిత భూమి, గతంలో మట్టి కోసం ఇచ్చి తిరిగి స్వాధీనం చేసుకున్న 6.15 ఎకరాల భూమి ఉంది. గత ప్రభుత్వ హయాంలో యం.పి.పి.గా పనిచేసిన గడ్డం వెంకట్రావు అనే వ్యక్తి అధికారులతో చేతులు కలిపి ఎటువంటి డాక్యుమెంట్లు లేకపోయినా రీ–సర్వే సమయంలో తమ భూమిని తన పేరు మీద ఆన్‌లైన్ ఎక్కించుకున్నాడు. ఈ అక్రమ నమోదుపై రొంపిచర్ల తహశీల్దార్‌ను వివరణ కోరగా "గతంలో పనిచేసిన వారు చేశారు వి.ఆర్.ఓని అడగండి అంటూ బాధ్యతారాహిత్యంగా సమాధానం చెబుతున్నారు. గత ఐదేళ్లుగా తహశీల్దార్, ఆర్.డి.ఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఆధారాలు సమర్పించినా, "కోర్టుకు వెళ్లి తేల్చుకోండి" అని అధికారులు చెబుతున్నారే తప్ప, అక్రమంగా ఆన్‌లైన్ అయిన పేరును తొలగించడం లేదు. మొత్తం భూమిలో కేవలం 2 ఎకరాలపై మాత్రమే కోర్టులో వివాదం ఉంది. మిగిలిన 14.05 ఎకరాలకు ఎలాంటి వివాదం లేకపోయినా అధికారులు కాలయాపన చేస్తున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు గుంటూరు మేయర్, జోనల్ కోఆర్డినేటర్ కోవెలమూడి నాని, ఏపీ నూర్ బాషా, దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ కసునూరి నాగుల్ మీరాలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. అనంతపురం జిల్లా రాయదుర్గంకు చెందిన లక్ష్మీ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. విజయ్‌కుమార్ అనే వ్యక్తి తాను లాయర్‌ని అని పరిచయం చేసుకుని నమ్మకం కలిగించారు. తనకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చి, మానసికంగా నమ్మబలికి మోసం చేశారు. అతని నమ్మకంపై తన పేరుమీద ఉన్న ఇల్లు (ప్లాట్ నెం. 14), బంగారం, రూ.40,000 నగదు బ్యాంక్ ద్వారా ఇచ్చాను. ఈ లావాదేవీకి సంబంధించిన బ్యాంక్ రసీదు తన వద్ద ఉన్నాయి. అదేవిధంగా ఆ వ్యక్తితో జరిగిన ఫోన్ సంభాషణల రికార్డులు కూడా తన వద్ద ఉన్నాయి. ఇటీవల అతనిని ప్రశ్నించగా అధికారికంగా ఫోన్ చేస్తే తానే ఆ ఇల్లు కొనుగోలు చేశానని చెప్పుతూ పత్రాలను వాట్సాప్ ద్వారా పంపుతున్నాడు. పెద్దల ద్వారా సంప్రదించినప్పుడు స్పందించడంలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కర్నూలు జిల్లా దేవనకొండ మండలం మాచపురం గ్రామానికి చెందిన దానమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామ పరిధిలో ఉన్న సర్వే నంబర్లు 192/2, 142/3, 143, 149, 125 ప్రాంతాలలో ప్రభుత్వ భూమిని గౌస్ మొహిద్దీన్ అక్రమంగా ఆక్రమించి తారుమిక్సింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేశాడు. ఈ భూమి కర్నూలు--బళ్లారి ప్రధాన రహదారి సమీపంలో ఉండటంతో యంత్రం నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ కారణంగా రహదారి సరిగా కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే కొన్ని ప్రమాదాల్లో ప్రాణనష్టం సంభవించింది. అదేవిధంగా సమీపంలోని సర్వే నెం. 142/12లో నాటిన కొబ్బరి, మామిడి తోటలు తారు కాలుష్య ప్రభావంతో ఎండిపోతున్నాయి. ఈ ప్రాంతంలోని కూచుపురం, కొత్తి బోడేపాడు, వీరంపల్లి, పి.డొకొండ, దుర్షది గుర్తి గ్రామాల ప్రజలు గత 70 సంవత్సరాలుగా ఈ భూములను పశుగ్రాసం, జీవనోపాధి కోసం వినియోగిస్తున్నారు. అలాగే ఈ సర్వే నంబర్లలో సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన నీటి కుంటలు కూడా ఉన్నాయని, తారు తయారీ కార్యకలాపాల వల్ల వాటి ఉనికి ప్రమాదంలో పడుతోంది. కావునా వారిపై చర్యలు తీసుకోని కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు. వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామానికి చెందిన సుష్మిత గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త గత ఏడాది (06-12-2025) మరణించారు. భర్త మరణానంతర కార్యక్రమాలు ముగిసినప్పటి నుండి తన భర్త అన్న అయినా తమ బావ జయరాజు శారీరకంగా



నిరంతరం వేధింపులకు గురిచేస్తున్నాడు. అందుకు నిరాకరించడంతో తన పసిబిడ్డను బలవంతంగా లాక్కొని వెళ్లి ఒక రోజంతా బందీగా ఉంచుకున్నాడు. ఈ విషయంపై పోలీసులను ఆశ్రయించగా బిడ్డను తనకు అప్పగించిన పోలీసులు.. నిందితుడు జయరాజును మందలించాల్సింది పోయి అతనికే మద్దతుగా నిలిచారు. తనను కించపరిచేలా మాట్లాడటమే కాకుండా అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని కోరారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం దొప్పర్ల గ్రామానికి చెందిన వరహాలు రావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో 2010లో బార్క్ టౌన్‌షిప్ భూసేకరణకు ఏపీఐఐసీ అధికారులు సుమారు 100 ఎకరాలకు నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ నేటికీ ఆ భూములన్నీ రైతుల స్వాధీనంలోనే ఉన్నాయి. ఈ భూములే ఆధారంగా వందలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీ కోసం ఇదే సర్వే నంబర్ (168/1)లో 5 ఎకరాలు సేకరించినప్పుడు, 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఎకరానికి రూ. 39.50 లక్షలు చెల్లించేందుకు కలెక్టర్ అంగీకరించి ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చారు. కానీ ప్రస్తుతం ఆర్డీవో కేవలం రూ. 20 లక్షలు మాత్రమే ఇస్తామంటున్నారు. ప్రస్తుతం దొప్పర్ల గ్రామంలో ఎకరం మార్కెట్ విలువ బహిరంగంగా రూ. 2 కోట్లు పలుకుతోంది. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ కూడా రూ. 27.50 లక్షలుగా ఉంది. పొరుగున ఉన్న నక్కపల్లి, తుర్లువాడ ప్రాంతాల్లో 2013 చట్టం ప్రకారం పరిహారం చెల్లించినప్పుడు, తమకు ఎందుకు నిరాకరిస్తున్నారు. ఈ భూసేకరణపై రైతులందరూ కలిసి హైకోర్టును ఆశ్రయించగా, 2013 చట్టం ప్రకారం 'స్టేటస్ కో' ఉత్తర్వులు ఇచ్చింది. కావునా ప్రభుత్వం తమపై దయ ఉంచి 2013 భూసేకరణ చట్టం నిబంధనల ప్రకారం ప్రస్తుత మార్కెట్ విలువకు అనుగుణంగా నష్టపరిహారం చెల్లించాలని కోరాడు. బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన లక్ష్మీ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త మరణించి సంవత్సరం పూర్తయింది. తమకు ముగ్గురు కుమారులు ఉన్నారు. కుటుంబానికి చెందిన 7 ఎకరాల వ్యవసాయ భూమి, 2 ఇళు ఉన్నాయి. భర్త మరణించిన నాటి నుండి కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు తలెత్తి, తనను పిల్లల నుండి దూరం చేసి ఎటువంటి సహకారం అందకుండా చేస్తున్నారు. వ్యవసాయ భూమికి సంబంధించిన కౌలు డబ్బులు కూడా తనకు అందకుండా చేస్తున్నారని, తన పెళ్లి సమయంలో వచ్చిన బంగారం కూడా తనకు ఇవ్వడం లేదు. అనారోగ్య కారణాల వల్ల ఒంటరిగా జీవించడం కష్టమై, ప్రస్తుతం తన తండ్రి సంరక్షణలో సత్తెనపల్లిలో నివసించాలని కోరుకుంటున్నాను. అలాగే తనకు రావలసిన నగదు ఇవ్వకుండా భర్త బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బును తనకు తెలియకుండా తీసుకున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

**ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే**

## అగ్రశ్రేణి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యం

**స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ వినీల్ కృష్ణతో సమావేశమైన మంత్రి రాంప్రసాద్ రెడ్డి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జాతీయ యువజన వ్యవహారాలు, సాయ్ జాయింట్ సెక్రెటరీ వినీల్ కృష్ణతో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాయచోటి నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి అవసరమైన నిధులు, ఖేలో ఇండియా పథకం కింద ప్రతిపాదనల ఆమోదం, అలాగే ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రశ్రేణి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు నిధుల మంజూరు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో బీజేపీ జాతీయ నాయకులు సాయి లోకేష్ పాల్గొన్నారు.

**తిరుమల లడ్డూ నెయ్యిలో**

## కల్తీ మాట వాస్తవమే !

**సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం పై సీపీఐ నేత నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. నారాయణ గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంత రం నారాయణ మాట్లాడు తూ... తిరుపతి లడ్డూ వివాదం పై రాజకీయ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని కోరారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిన మాట వాస్తవమేనని, ఆ దోషులని కచ్చితంగా శిక్షించాల్సిందేనని తెలిపారు. తప్పు చేసిన అధికారులను, పాత ఈవో ను వదిలేయకూడదని చెప్పారు. రాజకీయ లబ్ధి కోసమే అధికార, ప్రతిపక్ష పార్టీలు లడ్డుపై రాద్ధాంతం చేస్తున్నాయని తెలిపారు. దేవుడిని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు. రాజకీయాల కోసం కోట్లాది మంది భక్తులను మనోవేదనకు గురి చేయొద్దని నారాయణ కోరారు. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు విచారణ జరుపుతోందని, ఈ సమయంలో రాజకీయ నేతలు లడ్డు పై మాట్లాడటం ఆపేయాలని కోరారు. మీ రాజకీయాల కోసం కావాలంటే కొట్టుకోండి.. కానీ దేవుడిని మాత్రం లాగొద్దని, లడ్డు వివాదంపై అనవసర చర్చలు ఆపి, భక్తుల మనోభావాలను కాపాడండి" అని నారాయణ అన్నారు.

## ముంబై రాజకీయాల్లో బిజెపి కొత్త శకం!

బీఎంసీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసి దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ముంబై మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఈ కీలక బాధ్యతలను స్వీకరించిన రీతూ తావ్డే ముంబై నగర 78వ మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు, ఆమె ఈ పదవిని చేపట్టిన ఎనిమిదో మహిళగా గుర్తింపు పొందారు. గత 25 ఏళ్లుగా శివసేన ఉద్ధవ్ థాకరే వర్గం గుప్పిట్లో ఉన్న ఈ సంపన్న నగరపాలక సంస్థ ఇప్పుడు పూర్తి స్థాయిలో మార్పును చవిచూస్తోంది. జనవరి 15న జరిగిన ఎన్నికల్లో 227 స్థానాలకు గాను బిజెపి ఏకంగా 89 స్థానాలను గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది, దాని మిత్రపక్షమైన ఏక్ నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 29 స్థానాలను సాధించడంతో మహాయుతి కూటమి స్పష్టమైన మెజారిటీని పొందింది. ఈ అద్భుత విజయం ముంబై రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయానికి తెరలేపింది, మరాఠీ ఓటర్లతో పాటు అన్ని వర్గాల ప్రజలు బిజెపి అభివృద్ధి మంత్రాన్ని విశ్వసించినట్లు ఈ ఫలితాలు నిరూపించాయి. రీతూ తావ్డే గతంలో మూడుసార్లు కార్పొరేటర్‌గా పనిచేసిన అనుభవం ఉన్న నాయకురాలు, బిఎంసి విద్యా కమిటీ అధ్యక్షురాలిగా ఆమె చేసిన సేవలు ఆమెకు ఈ ఉన్నత పదవి దక్కేలా చేశాయి. ముంబై నగరం కేవలం మహారాష్ట్ర రాజధాని మాత్రమే కాదు, ఇది భారతదేశ ఆర్థిక రాజధానిగా యావత్ ప్రపంచానికి సుపరిచితం. అమెరికాకు న్యూయార్క్ నగరం ఎలాంటి ఆర్థిక ప్రాముఖ్యతను కలిగి ఉందో, భారత దేశానికి ముంబై అచ్చం అలాగే ఆర్థిక వెన్నెముకగా నిలుస్తోంది. ఇక్కడ జరిగే ప్రతి చిన్న మార్పు దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది, అందుకే కొత్త మేయర్ రీతూ తావ్డే ఈ నగరాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. రవాణా సౌకర్యాల మెరుగుదల, మురికివాడల నిర్మూలన, పరిశుభ్రమైన తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాలతో పాటు డిజిటల్ వ్యవస్థల ద్వారా అవినీతి రహిత పాలనను అందించడం ఆమె ముందున్న ప్రధాన లక్ష్యం.ముంబైనగరం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, వర్షాకాలంలో తలెత్తే వరదలు అత్యంత కీలకమైనవి. రీతూ తావ్డే తన బాధ్యతలను స్వీకరించిన తర్వాత ముంబైని వరదల నుండి విముక్తి చేస్తానని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నగర పరిపాలనను పారదర్శకం చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించాలంటే నగర మౌలిక సదుపాయాలు అత్యున్నతంగా ఉండాలి, ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని నిధులు రాబట్టి ముంబైని స్మార్ట్ సిటీగా మార్చడం మేయర్ కర్తవ్యం. భారతదేశ కలల నగరంగా పిలవబడే ముంబైలో సామాన్యుల నుంచి సంపన్నుల వరకు అందరికీ నాణ్యమైన జీవన ప్రమాణాలు కల్పించడం ద్వారానే ఈ చారిత్రక విజయాన్ని సార్థకం చేసుకోవచ్చు. రాబోయే ఐదేళ్లలో రీతూ తావ్డే నాయకత్వంలో ముంబై నగరం గ్లోబల్ సిటీగా ఎదిగి దేశ గర్వకారణంగా నిలుస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు. రీతూ తావ్డే తన ప్రాధాన్యతలను స్పష్టం చేస్తూ మౌలిక సదుపాయాల కల్పనే తన మొదటి లక్ష్యమని ప్రకటించారు. ముంబైని కేవలం ఒక నగరంగా కాకుండా భారతదేశ ఆర్థిక ఇంజిన్‌గా అభివర్ణించిన ఆమె, ప్రపంచ స్థాయి నగరాల సరసన నిలబెట్టడానికి రహదారుల ఆధునీకరణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా నగరంలోని రహదారులన్నింటినీ రాబోయే కాలంలో సిమెంట్ కాంక్రీట్ రోడ్లుగా మార్చడం ద్వారా గుంతల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆమె ప్రణాళికలు సిద్ధం చేశారు. ముంబైలో వర్షాకాలంలో తలెత్తే అతిపెద్ద సమస్య అయిన వరదలను అరికట్టడానికి మురుగునీటి పారుదల వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయాల్సి ఉంది. గార్గాయ్ డ్యామ్ వంటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడం, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం ద్వారా నగర ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంపై మేయర్ ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

భారతదేశానికి న్యూయార్క్ నగరంగా పరిగణించబడే ముంబైలో రవాణా వ్యవస్థ అత్యంత వేగంగా ఉండాలి. ఇందుకోసం ఇప్పటికే కొనసాగుతున్న కోస్టల్ రోడ్డు రెండో దశ పనులు, మెట్రో రైలు విస్తరణ పనులను వేగవంతం చేయడానికి బిఎంసి పూర్తి సహకారం అందిస్తుంది. ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్మార్ట్ ట్రాఫిక్ ప్రయారిటీ సిస్టమ్‌ను ప్రవేశపెట్టడం ద్వారా డిజిటల్ ముంబై దిశగా అడుగులు వేయాలని రీతూ తావ్డే భావిస్తున్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, పారిశుధ్యం, విద్య, వైద్యం వంటి రంగాల్లో కూడా అత్యాధునిక సాంకేతికతను, కృత్రిమ మేధను ఉపయోగించి పారదర్శకమైన పాలనను అందించడం ఆమె ముందున్న ప్రధాన సవాలు. 75,000 కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్ ఉన్న బిఎంసి నిధులను ప్రతి పైసా అభివృద్ధి పనులకే వెచ్చించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగడం ద్వారా ముంబైని ప్రపంచ ఆర్థిక రాజధానిగా మరింత పటిష్టం చేయవచ్చు.

ముంబై నగరం ప్రస్తుతం అనేక వైరుధ్యాల కలయికగా ఉంది. ఒకవైపు ఆకాశాన్ని తాకే భవనాలు, విలాసవంతమైన జీవనశైలి కనిపిస్తుంటే, మరోవైపు పాతబడిన మౌలిక సదుపాయాలు మరియు విపరీతమైన జనాభా ఒత్తిడి నగర జీవనాన్ని సవాలు చేస్తున్నాయి. ప్రస్తుతం ముంబైలో 2.1 కోట్లకు పైగా జనాభా నివసిస్తున్నారు, ఇది ప్రపంచంలోని అత్యంత రద్దీ నగరాల్లో ఒకటిగా నిలిచింది. రోడ్లపై విపరీతమైన వాహనాల రద్దీ వల్ల ప్రయాణ సమయం గంటల తరబడి పెరిగిపోతోంది, ముఖ్యంగా వర్షాకాలంలో మురుగునీటి కాల్వల నిర్వహణ లోపం వల్ల నగరం జలమయమై జనజీవనం స్తంభించిపోతోంది. భారతదేశ ఆర్థిక రాజధానిగా ముంబై దేశ జిడిపిలో పెద్ద వాటాను కలిగి ఉన్నప్పటికీ, సామాన్యులకు అవసరమైన తక్కువ ధర గృహ సదుపాయాలు మరియు నాణ్యమైన ప్రజా రవాణా వ్యవస్థ ఇంకా పూర్తిస్థాయిలో అందుబాటులో లేవు. ఆధునికత వైపు అడుగులు వేస్తున్నప్పటికీ, పాత ముంబైలోని కొన్ని ప్రాంతాల్లో ఇంకా బ్రిటిష్ కాలం నాటి నీటి సరఫరా మరియు మురుగునీటి పైపులే ఉండటం ప్రస్తుత దయనీయ స్థితికి అద్దం పడుతోంది. ఈ పరిస్థితుల్లో ముంబైని ఒక ప్రపంచ స్థాయి నగరంగా మార్చాలంటే అభివృద్ధి కోణం పూర్తిగా మారాల్సి ఉంది. భవిష్యత్తు ముంబై కేవలం భవనాల నగరంగానే కాకుండా, ప్రజల సౌకర్యార్థం ఉండే స్మార్ట్ సిటీగా ఎదగాలి. ఇందుకోసం ప్రతి రహదారిని గుంతలు పడకుండా ఉండేలా సిమెంట్ కాంక్రీట్ రోడ్లుగా మార్చడం, నగరవ్యాప్తంగా మెట్రో రైలు వ్యవస్థను పూర్తి చేసి లోకల్ రైళ్లపై ఒత్తిడిని తగ్గించడం అత్యంత ముఖ్యం. అంతేకాకుండా, నవీ ముంబై వైపు నగరాన్ని విస్తరిస్తూ అక్కడ నిర్మిస్తున్న నూతన అంతర్జాతీయ విమానాశ్రయం మరియు అటల్ సేతు వంటి ప్రాజెక్టుల ద్వారా ప్రధాన ముంబైపై రద్దీని తగ్గించాలి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను పెంచడం, తీరప్రాంత పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం మరియు డిజిటల్ వ్యవస్థల ద్వారా పాలనలో పారదర్శకతను తీసుకురావాలి. ముంబైని థర్డ్ ముంబై (నవ ముంబై 2.0) దిశగా అభివృద్ధి చేసి, ఐటీ మరియు డేటా సెంటర్లకు కేంద్రంగా మార్చడం ద్వారానే న్యూయార్క్ లాంటి నగరాలతో ముంబై పోటీ పడగలదు. సామాన్యుల కోసం మెరుగైన మురికివాడల పునరావాస పథకాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునీకరణ జరిగితేనే ముంబై నిజమైన అర్థంలో సుస్థిరమైన గ్లోబల్ సిటీగా మారుతుంది.ముంబై నగర భవిష్యత్తు ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉంది, రీతూ తావ్డే నేతృత్వంలోని నూతన పాలన ఈ అవకాశాన్ని ఏ విధంగా అందిపుచ్చుకుంటుంది అనేదే ఇప్పుడు అందరి ముందున్న ఆసక్తికరమైన అంశం. మూడు దశాబ్దాల తర్వాత లభించిన ఈ అధికారం కేవలం ఒక రాజకీయ విజయం మాత్రమే కాకుండా, ముంబైకర్ల దశాబ్దాల కలలను సాకారం చేసే ఒక గొప్ప బాధ్యతగా బిజెపి గుర్తించాలి. భారతదేశానికి ఆర్థిక వెన్నెముకగా ఉన్న ఈ నగరం, న్యూయార్క్ లేదా లండన్ వంటి నగరాల స్థాయికి చేరాలంటే కేవలం నిధుల కేటాయింపు సరిపోదు, ఆ నిధులు క్షేత్రస్థాయిలో ప్రతి సామాన్యుడికి ఉపయోగపడేలా పారదర్శకమైన అమలు జరగాలి. ఆధునిక మౌలిక సదుపాయాలు, మెరుగైన రవాణా సౌకర్యాలు, కాలుష్య రహిత వాతావరణం మరియు డిజిటల్ పాలన కలిసినప్పుడే ముంబై నిజమైన అర్థంలో గ్లోబల్ సిటీగా అవతరిస్తుంది. రాబోయే ఐదేళ్లలో ముంబై ముఖచిత్రం మారి, అది ప్రపంచ దేశాలకు ఒక ఆదర్శప్రాయమైన నగరంగా నిలుస్తుందని, రీతూ తావ్డే తన పాలనతో ముంబై చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని లిఖిస్తారని ఆశిద్దాం.

# రాహుల్ రచ్చ రచ్చ

- అర్థవంతమైన చర్చలకు వేదిక కావలసిన పార్లమెంట్
- అధికార విపక్షాల మధ్య మాటల తూటాలతో రభస రభస
- అగ్ర రాజ్యంతో వాణజ్య ఒపస్పందాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్
- ప్రపంచంలోని ఆర్థికంగా, శక్తివంతమైన పెద్ద రాజ్యంతో తగాదాలు పెట్టుకోవటమెందుకో
- వాణిజ్య ఒప్పందాల వ్యవహారంలో తలోదిశగా వ్యవహరిస్తున్న రాజకీయ నేతలు




తేజస్విని

హైదరాబాద్


ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయ పరిణామాల నేపథ్యంలో దేశం గమనాన్ని నిర్దేశించాల్సిన అసెంబ్లీ సమావేశాలు అర్థవంతమైన చర్చలకు వేదిక కావాలి, కానీ దురదృష్టవశాత్తు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వైఖరి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, అనిశ్చితి రాజ్యమేలుతున్న తరుణంలో దేశ ప్రయోజనాలను పక్కన పెట్టి ప్రభుత్వంపై కేవలం విమర్శల కోసమే విమర్శలు చేయడం ఆయన శైలిగా మారింది. భారతదేశం ఒక వైపు ఆర్థికంగా ఎదుగుతున్న క్రమంలో, అమెరికా వంటి అగ్రరాజ్యంతో శత్రుత్వం కొనితెచ్చుకోవడం దేశ భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు వంటిది. అమెరికా ఆర్థిక వ్యవస్థ, జిడిపి అత్యంత శక్తివంతమైనవి కావడంతో ఆ దేశంతో వాణిజ్య సంబంధాలు దెబ్బతింటే మన ఎగుమతులు, ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇవన్నీ విస్మరించి రాహుల్ గాంధీ కేవలం వ్యక్తిగత విమర్శలకు ప్రాధాన్యత ఇవ్వడం దేశ సమగ్రతకు ఏమాత్రం శ్రేయస్కరం కాదు.

**నిర్మాణాత్మక విమర్శలు లోపించిన తీరు బీ** అసెంబ్లీ సాక్షిగా రాహుల్ గాంధీ ప్రభుత్వ విధానాలపై నిర్మాణాత్మక సూచనలు చేయడం మానేసి, వ్యక్తిగత దూషణలకు పరిమితం కావడం విచారకరం. ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా దేశ ఆర్థిక సంస్కరణలపై దృష్టి పెట్టాల్సింది పోయి, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలు గుప్పించడం వల్ల సమయం వృథా అవుతోంది. ముఖ్యంగా క్రిప్టో కరెన్సీ సంస్కరణలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెంచే మార్గాల గురించి చర్చించాల్సిన సమయంలో ఆయన కేవలం ప్రతికూల ధోరణిని ప్రదర్శిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశించిన రీతిలో ఆయన ఒక నిర్మాణాత్మక నాయకుడిగా ఎదగాలంటే, కేవలం లోపాలను ఎత్తిచూపడమే కాకుండా ప్రత్యామ్నాయ మార్గాల ను సూచించే స్థాయికి చేరాలి. ఈ నిర్మాణాత్మక చర్చలు జరిపినప్పుడే, అది దేశాభివృద్ధికి నిజమైన తోడ్పాటుగా మారుతుంది, కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో బలమైన ఆశను చిగురింపజేస్తుంది.ఖచ్చితంగా, ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ అసెంబ్లీలో దేశాన్ని ముందుకు నడిపే కింద పేర్కొన్న కీలక సంస్కరణలు మీద చర్చలు జరిపితే దేశానికి ఆయన మీద నమ్మకం,గౌరవం కూడా పెరుగుతాయి.

**1. ఎన్ఆర్ఐ హోదా కాలపరిమితి మార్పు బీ** భారతదేశం వెలుపల నివసిస్తున్న భారతీయులు ఎన్ఆర్ఐ హోదా పొందడానికి ప్రస్తుతం 180 రోజులు విదేశాల్లో ఉండాలి, దీనిని 90 రోజులకు తగ్గించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేయాలి. ఈ మార్పు వల్ల విదేశాల్లోని ప్రతిభావంతులు భారతదేశంలో ఎక్కువ సమయం గడపడానికి, ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి ఆస్కారం ఏర్పడుతుంది.

ఇది దేశంలోకి విదేశీ ద్రవ్యం రావడానికి తోడ్పడటమే కాకుండా, నైపుణ్యం కలిగిన భారతీయులు తమ మాతృదేశంలో వ్యాపారాలు ప్రారంభించేలా ప్రోత్సహిస్తుంది. ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేసేలా ఒత్తిడి తేవడం ఒక నిర్మాణాత్మక ప్రతిపక్ష బాధ్యత.

2. అమెరికాతో వాణిజ్య సంబంధాల బలోపేతం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా జిడిపి మరియు మార్కెట్ పరిధి చాలా పెద్దవి, కాబట్టి ఆ దేశంతో సత్సంబంధాలు కొనసాగించడంపై రాహుల్ గాంధీ దృష్టి సారించాలి. అమెరికాతో శత్రుత్వం కొనితెచ్చుకోవడం వల్ల మన ఐటీ ఎగుమతులు మరియు వాణిజ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది.భారతదేశం అగ్రరాజ్యంతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం ద్వారా మన వస్తువులకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. వ్యక్తిగత విమర్శలు పక్కన పెట్టి, అమెరికా మార్కెట్‌ను మనం ఎలా అందిపుచ్చుకోవాలో ఆయన చర్చించాలి.

**3. క్రిప్టో కరెన్సీ క్రమబద్ధీకరణ :** డిజిటల్ యుగంలో క్రిప్టో కరెన్సీని కేవలం నిషేధించడం కాకుండా, దానిని ఒక ఆర్థిక ఆస్తిగా గుర్తించి చట్టబద్ధమైన నిబంధనలు తీసుకురావాలని ఆయన సూచించాలి. దీనివల్ల బ్లాక్ చైన్ టెక్నాలజీలో భారత్ అగ్రగామిగా మారుతుం ది.టెక్నాలజీ రంగంలో ఉన్న యువతకు ఇది ఎంతో మేలు చేస్తుంది, పెట్టుబడ దారుల భద్రతను కాపాడేందుకు స్పష్టమైన పన్ను విధానాలను డిమాండ్ చేయడం ద్వారా ఆయన యువత మద్దతు పొందగలరు.దేశ ఆర్థిక వ్యవస్థ కూడా బలపడు తుంది.ఇప్పటికే ప్రపంచంలో ఎన్నో దేశాలు ఈ బాటలో ఉన్నాయి.

**4. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రోత్సాహం** చైనా నుండి వైదొలుగుతున్న అంతర్జాతీయ కంపెనీలను భారత్‌కు ఆకర్షించేలా ఎఫ్‌డిఐ నిబంధనలను సరళీకరించాలని రాహుల్ గాంధీ ప్రతిపాదించాలి. కేవలం విమర్శలు కాకుండా, పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించే వాతావరణాన్ని ఎలా సృష్టించాలో చర్చించాలి.రక్షణ మరియు తయారీ రంగాలలో మరిన్ని పెట్టుబడులు రావడం వల్ల దేశీయంగా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఇది దేశ జిడిపి వృద్ధికి బలమైన పునాది వేస్తుంది.

**5. వ్యవసాయ మార్కెటింగ్ సంస్కరణలు** రైతులు తమ ఉత్పత్తులను నేరుగా ప్రపంచ మార్కెట్లకు అమ్ముకునేలా అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన చర్చించాలి. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర అందేలా చూడాలి.అగ్రి-టెక్ స్టార్టప్‌లను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయాన్ని ఒక లాభసాటి వ్యాపారంగా మార్చవచ్చు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

**6. కార్పొరేట్ పన్నుల హేతుబద్ధీకరణ** చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి కార్పొరేట్ పన్నులను తగ్గించాలని ఆయన వాదించాలి. దీనివల్ల స్థానిక వ్యాపారాలు అంతర్జాతీయ కంపెనీలతో పోటీ పడగలవు.తక్కువ పన్నులు ఉండటం వల్ల వ్యాపారస్తులు తమ లాభాలను తిరిగి పెట్టుబడిగా పెడతారు, తద్వారా కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయి.

**7. విద్యా వ్యవస్థలో వృత్తి విద్యా కోర్సులు** కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాలను నేర్పించే విద్యా సంస్కరణలను ఆయన ప్రతిపాదించాలి. కోడింగ్ మరియు డేటా సైన్స్ వంటి అంశాలను పాఠశాల స్థాయి నుంచే ప్రవేశపెట్టాలి. ఇది నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుంది. ప్రపంచ స్థాయి విద్యా సంస్థలు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేసేలా నిబంధనలు ఉండాలని ఆయన చర్చించాలి.

**8. ప్రభుత్వ రంగ సంస్థల సమర్థత**

నష్టాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను నిర్వహించడం వల్ల ప్రజల పన్నుల డబ్బు వృథా అవుతోందని, వాటిని ఆధునీకరించడం లేదా వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా లాభాల్లోకి తేవాలని ఆయన సూచించాలి.

ప్రభుత్వం వ్యాపారం చేయడం కంటే, వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణం కల్పించడంపై దృష్టి పెట్టాలని ఆయన వాదించడం సరైన దిశ అవుతుంది.

9. ఆరోగ్య రంగంలో డిజిటల్ విప్లవం

ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ ఐడి కల్పించి, మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేయాలి. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల పెంచడానికి ప్రైవేట్ భాగస్వామ్యం అవసరమని గుర్తించాలి.ఔషధ రంగంలో పరిశోధనలకు నిధులు పెంచడం ద్వారా భారత్‌ను ప్రపంచ ఫార్మసీగా మార్చవచ్చని ఆయన చర్చించాలి.

10. లాజిస్టిక్స్ - రవాణా సంస్కరణలు

వస్తువుల రవాణా ఖర్చు తగ్గించడానికి రైల్వే మరియు జల రవాణా మార్గాలను అభివృద్ధి చేయాలని ఆయన ప్రతిపాదించాలి. లాజిస్టిక్స్ ఖర్చు తగ్గితేనే మన ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లో తక్కువ ధరకే లభిస్తాయి.మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్కుల నిర్మాణం ద్వారా సమయాన్ని ఆదా చేయవచ్చని ఆయన సూచించాలి.

11. బ్యాంకింగ్ రంగ ప్రక్షాళన

మొండి బకాయిల సమస్యను పరిష్కరించడానికి మరియు చిన్న వ్యాపారులకు సులభంగా రుణాలు అందేలా బ్యాంకింగ్ సంస్కరణలను ఆయన డిమాండ్ చేయాలి. డిజిటల్ బ్యాంకింగ్‌ను మరింత భద్రంగా మార్చాలని సూచించాలి.ఇది దేశ ఆర్థిక వ్యవస్థలో నగదు ప్రవాహాన్ని పెంచుతుంది మరియు వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తుంది.

**12. గ్రీన్ ఎనర్జీ - ఎలక్ట్రిక్ వాహనాలు :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా సౌర మరియు పవన విద్యుత్ ప్రాజెక్టులకు రాయితీలు పెంచాలని రాహుల్ గాంధీ వాదించాలి. ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో భారత్ ప్రపంచ కేంద్రంగా మారేలా ప్రణాళికలు ఉండాలని సూచించాలి.ఇది చమురు దిగుమతుల భారాన్ని తగ్గించి, దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తుంది.

**13. భూ సంస్కరణలు మరియు పారిశ్రామిక జోన్లు :**పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను సులభతరం చేస్తూనే, భూమి కోల్పోయిన వారికి సరైన పరిహారం అందేలా చూడాలని ఆయన చర్చించాలి. ప్రత్యేక ఆర్థిక మండళ్ల పనితీరును మెరుగుపరచాలని డిమాండ్ చేయాలి.ఇది విదేశీ కంపెనీలు భారత్‌లో కర్మాగారాలు స్థాపించేలా ప్రోత్సహిస్తుంది.

**14. పన్నుల విధానంలో పారదర్శకత:** జీఎస్టీ విధానాన్ని మరింత సరళీకరించి, చిన్న వ్యాపారస్తులపై భారం తగ్గించాలని ఆయన సూచించాలి. పన్నుల ఎగవేతను అరి కట్టేందుకు సాంకేతికతను వాడాలని చర్చించాలి.సరళమైన పన్ను విధానం వల్ల ఎక్కువ మంది పన్నుల పరిధిలోకి వస్తారు, తద్వారా ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది.

**15. స్టార్టప్ ఈకోసిస్టమ్ బలోపేతం:** కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే యువతకు ఏంజెల్ ట్యాక్స్ వంటి నిబంధనల నుండి మినహాయింపు ఇవ్వాలని ఆయన వాదించాలి. స్టార్టప్‌లకు నిధులు సులభంగా అందేలా వెంచర్ క్యాపిటల్ నిబంధనలను మార్చాలని సూచించాలి.ఇది ఆవిష్కరణలను ప్రోత్సహించి, భారత్‌ను గ్లోబల్ స్టార్టప్ హబ్‌గా మారుస్తుంది.

**16. రియల్ ఎస్టేట్ - గృహ నిర్మాణం :**అందరికీ ఇల్లు పథకం కింద నాణ్యమైన గృహాలను వేగంగా నిర్మించడానికి రియల్ ఎస్టేట్ రంగంలో సంస్కరణలు తేవాలని ఆయన డిమాండ్ చేయాలి. రేరా చట్టాన్ని మరింత పటిష్టం చేయాలని సూచించాలి.ఇది నిర్మాణ రంగంలో ఉపాధిని పెంచుతుంది మరియు లక్షలాది కుటుంబాలకు మేలు చేస్తుంది.

**17. పర్యాటక రంగ అభివృద్ధి :** భారతదేశంలోని చారిత్రక కట్టడాలను మరియు తీరప్రాంతాలను ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ఆయన ప్రతిపాదించాలి. పర్యాటకం ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని రాబట్టవచ్చని చర్చించాలి.దీనివల్ల స్థానిక కళాకారులు, వ్యాపారస్తులకు ఆదాయం లభిస్తుంది.

**18. లేబర్ కోడ్- కార్మిక సంక్షేమం :**కార్మిక చట్టాలను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా మారుస్తూనే, కార్మికులకు కనీస వేతనం మరియు సామాజిక భద్రత కల్పించాలని ఆయన వాదించాలి. నైపుణ్య శిక్షణను తప్పనిసరి చేయాలని సూచించాలి.ఇది ఉత్పాదకతను పెంచి, పారిశ్రామిక వృద్ధికి దోహదపడుతుంది.

**19. ఎగుమతుల ప్రోత్సాహకం :**మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తం చేయడానికి ఎగుమతిదారులకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని ఆయన ప్రతిపాదించాలి. నాణ్యత ప్రమాణాలను పెంచడంపై దృష్టి సారించాలని చర్చించాలి. దీనివల్ల వాణిజ్య లోటు తగ్గి, రూపాయి విలువ పెరుగుతుంది.

**20. డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఏఐ :** కృత్రిమ మేధ రంగంలో భారత్ వెనుకబడకుండా ఉండటానికి జాతీయ స్థాయిలో ఏఐ పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేయాలి. ప్రతి గ్రామానికి హై-స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం ఉండా లని సూచించాలి. భారతదేశం వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దబలీయమైన ప్రతిపక్షం ఉండటం ఎంతో అవసరం, కానీ నేడు అనేక ప్రతిపక్ష పార్టీలు కేవలం నిరసనలకే పరిమితమవుతున్నాయి. ఒక నిర్దిష్టమైన సిద్ధాంతం లేదా ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాను ప్రజల ముందు ఉంచడంలో అవి విఫలమవుతున్నాయి. కేవ లం అధికార పక్షాన్ని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకోవడం వల్ల, ప్రజలకు ఆ పార్టీల పట్ల నమ్మకం కలగడం లేదు. ముఖ్యంగా జాతీయ ప్రయోజనాలు, విదేశీ విధా నం వంటి కీలక విషయాల్లో కూడా రాజకీయ లబ్ధి కోసం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం వల్ల ప్రతిపక్షాల విశ్వసనీయత దెబ్బతింటోంది.అంతేకాకుండా, ప్రతిపక్ష పార్టీల మధ్య ఐక్యత లోపించడం మరో ప్రధాన బలహీనతగా మారింది. ఎన్నికల సమయంలో తాత్కాలికంగా పొత్తులు పెట్టుకోవడం తప్ప, దేశాభివృద్ధికి సంబంధించి ఒక ఉమ్మడి అజెండాను అవి రూపొందించుకోలేకపోతున్నాయి. రాహుల్ గాంధీ వంటి నేతలు వ్యక్తిగత దూషణలకు ఇచ్చే ప్రాధాన్యతను తగ్గించి, దేశ ఆర్థిక వ్యవస్థను ఎలా మెరుగుపరచవచ్చో గణాంకాలతో సహా వివరించగలిగితేనే ప్రజలు వారిని ప్రత్యామ్నాయంగా గుర్తిస్తారు. అంతర్జాతీయ వేదికలపై దేశ ప్రతిష్టను తగ్గించేలా మాట్లాడటం వల్ల కూడా ప్రతిపక్షం తన పట్టును కోల్పోతోంది.ప్రతిపక్షం అంటే కేవలం అడ్డుకోవడం మాత్రమే కాదు, ప్రభుత్వానికి సరైన మార్గదర్శనం చేయడం. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ఒక షాడో గవర్నమెంట్ (నీడ ప్రభుత్వం) వలె పనిచేయాలి. ప్రభుత్వం ఏదైనా తప్పు చేసినప్పుడు దానిని ఎత్తిచూపడమే కాకుండా, తాము అధికారంలో ఉంటే ఆ సమస్యను ఎలా పరిష్కరిస్తామో ప్రజలకు వివరించాలి. ఉదాహరణకు, పెరుగుతున్న ధరలపై విమర్శలు చేసేటప్పుడు, పన్నుల సరళీకరణ లేదా సరఫరా గొలుసులో మార్పుల వంటి ఆర్థిక పరిష్కారాలను ప్రతిపాదించాలి.అంతర్జాతీయ సంబంధాల విషయంలో ప్రతిపక్షం దేశం పక్షాన నిలబడాలి. అమెరికా వంటి అగ్ర రాజ్యాలతో సంబంధాలు దెబ్బతింటే అది దేశ ఐటీ రంగంపై, కోట్లాది మంది ఉద్యోగులపై ప్రభావం చూపుతుందని గుర్తించి, విదేశీ వాణిజ్యాన్ని ప్రోత్సహించేలా ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలి. యువతను ఆకట్టుకోవాలంటే క్రిప్టో సంస్కరణలు, డిజిటల్ ఎకానమీ మరియు ఎఫ్‌డిఐల గురించి చర్చించాలి. లోతైన అధ్యయనం, పార్లమెంటరీ కమిటీలలో క్రియాశీలక పాత్ర మరియు నిరంతర క్షేత్రస్థాయి పోరాటాల ద్వారా మాత్రమే ప్రతిపక్షం ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించగలదు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.

# పరభాష పోరుకై పరాశక్తి


పట్ట. హరిప్రసాద్

8790 84 3009


ప్రస్తుత కాలంలో వస్తున్న సైన్మాలు ఎట్లున్నాయో కొత్తగా చెప్పనవసరం లేదు. పక్కా కమర్షియల్ అనడంలో ఏమాత్రం సందేహం లేదు.. చివరికి పక్కా కమర్షియల్ పేరుతోనూ కమర్షియల్ సినిమా వచ్చింది. ఈ తరంలో సమాజం ఒకటి ఉందని గుర్తించే సినిమా కావాలంటే అరుదే అనుకోవాలి. పెద్ద పెద్ద నటులు సైతం సందేశాత్మక చిత్రాలకు దూరం అవడమూ బాధాకరమైన విషయమే. అయితే ప్రకృతి పాజిటివ్ వైపరీత్యమేమో తెలియదు కానీ పాత ఉద్యమాల జ్ఞాపకాలను రివైజ్ చేసి సినిమాలు వస్తున్నాయంటే మంచి విషయమే. దేశ ప్రజలకు తెలిసిన విషయం... ప్రస్తుత జనరేషన్ లోనూ కొనసాగుతున్న వివాదంపై సైన్మా తీయడం శుభపరిణామమే. హిందీభాషను బలవంతంగా రుద్దడం అంశంపై ఇప్పటికే చాలా రాష్ట్రాలు పోరాటాలు చేశాయి.. అందులో ముఖ్యంగా ముందున్న పోరాటం తమిళనాట హిందీభాష వివాదం.భాష అంటే శబ్దమో, అక్షరాలు కాదు.. అది జాతి సంస్కృతి, గుర్తింపు, భాషకోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారు. అందులో తమిళనాడులో భాషా యుద్ధ వీరుడు రాజేంద్రన్.. ఇప్పటికీ తమిళనాడులోనే కాదు, ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాట క లాంటి హిందీ మాట్లాడని రాష్ట్రాల్లోనూ ఆయన విగ్రహాలు ఉన్నాయి. అయితే ప్రత్యేక్షంగా జరిగిన పోరాటాన్ని పరాశక్తి అనే పేరుతో సినిమా రూపంలో సమా జానికి చూపించే ప్రయత్నం జరిగింది. అన్ని భాషాల్లోనూ డబ్బింగ్ జరిగింది. శివ కార్తికేయన్ హిరోగా, శ్రీలీల కథానాయకగా, సుధా కొంగర డైరెక్షన్ చేశారు. తమి ళంలో ఆధారంగా చిత్రీకరించింది. మన తెలుగు రాష్ట్రాల్లోనూ విడుదల కావాల్సిం ది కానీ కొందరు పెద్దపెద్ద నటుల చిత్రాలు ఉండటంతో థియేటర్లలో రిలీజ్ కాకుండా ఓటీటీలో విడుదలైంది. హిందీని అధికార భాష చేయాలన్న నిర్ణయానికి దక్షిణాదిలో ముఖ్యంగా తమిళనాడులో జరిగిన ఉద్యమం ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా పరాశక్తి (పరభాషపై శక్తివంతంగా పోరాటం చేయాలనే అంశం)ప్రత్యేక్ష కథాంశం: ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ కొనసాగుతున్న రోజుల్లో రైల్వే ఉద్యోగ ప్రకటనను ప్రాంతీయ భాషా పత్రికల్లో ఇవ్వకుండా హిందీ ప్రతికల్లో మాత్రమే ఇవ్వడంతో దక్షిణాదిలో కొంత ఆవేశాగ్రహాలు వెల్లువెత్తాయి. చెల్లయన్ (శివకా ర్తికేయన్ పాత్ర) ఆధ్వర్యంలో పురాణాపూర్ గ్యాంగ్ ఓ రైలుకు నిప్పుంటించి దగ్ధం చేస్తుంది. అలా కట్ చేస్తే... కొన్ని రోజులకు రైల్వే ఇంజన్‌లో బొగ్గు వేసే ఉద్యోగం లో శివకార్తికేయన్(చెల్లయన్) చేరతాడు. అలా కొనసాగుతూ ఉండగా ప్రధాని ఇందిరాగాంధీ టైమ్‌లో మళ్లీ హిందీ ఉద్యమం రిపీట్ అవుతుంది. ఆ ఉద్య మంలో కాలేజీలో చదువుతున్న శివకార్తికేయన్ తమ్ముడు చిన్నదురై (నటుడు అథర్వ మురళీ) ఉద్యమంలో చురుగ్గా ఉంటాడు. దాన్ని తెలుసుకొని అడ్డు పడతాడు శివకార్తికే యన్. ముందు జరిగిన ఉద్యమంలో ఎన్నో ఇబ్బందుల్లో చిక్కుకుంటాడు శివకార్తికేయన్, ఉద్యమానికి ప్రణాళిక, మద్దతు, కుటుంబ వ్యవహార విషయాలను బేరేజు వేసుకొని బలమైన ఉద్యమం కోసం ఎదురుచూస్తుంటాడు కార్తికేయన్.. అందుకే ఆవేశం, ఉద్రేగపూరితమైన ఉద్యమాలతో ప్రాణాలు నష్టపోవడమే కాక ఫలితం రాదు అని తమ్ముడు (చిన్నదురై) చేస్తున్న ఉద్యమానికి అడ్డుగా శివకార్తికేయన్ (చెల్లయన్) ఉంటాడు.విశ్లేషణాత్మక వివరణ: వాస్తవ ఘటనల నేపథ్యంలో తెరకెక్కిన సినిమా. హిందీని అధికార భాష చేయడం పట్ల జరిగిన ఉద్యమాల్లో కొందరు ప్రాణాలు కోల్పోయారు. ఆ వీరుల త్యాగాన్ని తక్కువ చేయలేం కాదూ..? తమిళనాడులో జరిగిన ఉద్యమాన్ని కథగా తీసుకున్నారు డైరెక్టర్ సుధా కొంగర. కథకు తెలుగు, కన్నడ, మలయాళ ప్రజలతో పాటు ఉత్తరాది నుంచి మద్దతు లభించింది. ఉద్యమం ఎక్కడ మొదలైంది అనేది కాదు.. ఇప్పుడు దక్షిణాది ఐక్యమత్యంమే మహాబలం అనే సందేశాత్మకం ఎంతో విలువైంది...కన్నడ (కర్ణాటక), మహారాష్ట్ర (మరాఠీ), వెస్ట్ బెంగాల్ (బెంగాలీ)లోనూ ఈ ఏడాది భాషపై ఎన్నో ఉద్యమాలు జరిగాయి. ప్రస్తుతానికి మాతృ భాషను విడిచి పరాయి భాష (హిందీ) రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రత్యేక్ష సంఘటనలపై తీసిన సినిమాలో ఉద్యమాన్ని మరింత రగిలించే సన్నివేశాలుంటే ఇంకా బాగుండేదేమో...వాస్తవ రూపం: హిందీభాష వివాదంపై తీసిన పరాశక్తి సినిమాపై వివాదమూ కనిపించింది. అదేంటంటే హిందీభాషపై పోరాటం విషయంలో తెలుగువాళ్లను అవమానించేలా డైలాగులు ఉన్నాయని మండిపాటు... నిజానికి తెలుగువాళ్లు వేరే ప్రాంతానికి వెళ్తే ఏ రకమైన గౌరవం ఉండేదో తెలిసిన విషయమే. తెలుగువారంటే చిన్నచూపు.. నిజానికి హిందీ వ్యతిరేక ఉద్యమం 1960లో తమిళనాడుతో జరిగింది. ఆ టైమ్ లోనూ హిందువులకు దగ్గరగా ఉండేలా గోల్టీ అనే పదాన్ని వాడింద్రు... గోల్టీ అంటే చోరీ (దొంగ) అని ప్రాచుర్యం మాత్రమే.. కానీ తమిళభాషలో తెలుగును రివర్స్ గా పిలుస్తారు.



తెలుగు-గులుతె.. ఇది భాష విధాన పర్యం... అది కాస్త గుల్టీగా మారింది. మనం ఇంగ్లీషును తెలుగులోకి తర్జుమా చేస్తే ఎట్లా నిర్మిస్తమో... తెలుగును తమిళంలోకి తర్జుమా చేస్తే అదే విధానం.. కానీ ఈ పదం కొత్తగా దొంగ అంటూ ప్రాచుర్యంలోకి రావడంతో తెలుగువాళ్లు కొంత ఆగ్రహానికి గురైయ్యారు... దీన్ని అవకాశంగా తీసుకున్న సెంట్రల్ సెన్సార్ బోర్డు కావాలనే అభ్యంతరం తెలిపి ఆధారిత అంశాలను కట్ చేయమని సూచించింది. గుల్టీ అనే పదం సినిమాకు మెయిన్ పాయింట్.. అంటే తెలుగువాళ్లు (ఆంధ్రోళ్లు) అని తెలపడం... దాన్నే తొలగిస్తే సినిమాలో ఫ్లో పోతుంది. ఇదే కాకుండా కేంద్రానికి వ్యతిరేకంగా ఉన్న మరో 25కు పైగా సన్నివేశాలను కట్ చేయమని ఆదేశాలు జారీ చేసింది.

మనస్సును కదిలించే భావం: సోషల్ మీడియాలో పరాశక్తిని తెలుగువాళ్లు బాయ్ కట్ చేయాలంటూ విమర్శలు చేస్తున్నారు. ఇది సరైనది కాదు... ఏదైనా ఒక అంశాన్ని కట్టినట్లు చూపించాలంటే ఎంతోకొంత క్రియేటివిటీ చేయాలి.. కానీ ప్రత్యేక్షంగా జరిగిన విషయం.. కొత్త తరానికి ఇది స్ఫూర్తిగా ఉండాలనే తీసిన చిత్రం మాత్రమే. ఇందులో కొన్ని సన్నివేశాలు ఉద్యమ కాలంలో జరిగిన సంఘటనలే.. మిగతా భాషారాష్ట్రాలు ఇలానే చేయాలని కాదు... తమిళనాడులో ఉద్యమం మొదలైనప్పుడు పరిస్థితి వేరు.. ఇప్పుడు పరిస్థితి వేరు... అర్థవంతమైన విమర్శలు పరిష్కార మార్గాలను చూపుతాయి.. తమిళ రూపంలో వచ్చిన ఐక్యత చిత్రానికి తెలుగురాష్ట్రాల నుంచి మద్దతు ఉంది.. తెలంగాణ నుంచి స్పష్టమైన మద్దతు ఉంది. కానీ ఆంధ్ర ప్రభుత్వం నుంచే కొంత వెనుకంజ కనిపించింది. తమిళనాడుకు తెలంగాణ కంటే ఆంధ్రా బంధమే దగ్గర అని చెప్పాలి. తమిళనాడు, ఆంధ్రకు ఎప్పటి నుంచో విడదీయరాని సంబంధాలు ఉన్నాయి. ఇప్పటికీ ఆంధ్రాలో కొన్ని జిల్లాల్లో తమిళ సాంప్రదాయాలు కొనసాగిస్తుంటాం.. అలాంటిది ఆంధ్ర ప్రభుత్వం పరాశక్తిలాంటి సినిమాను ప్రోత్సాహించకపోయినా పర్వాలేదు కానీ విమర్శలను అడ్డుకోకపోవడం బాధాకరం. కేంద్ర కూటమిలో ఉండి అధికారాన్ని కొనసాగించేందుకు మౌనం పాటిస్తే తల్లిలాంటి మాతృభాషకు ప్రభుత్వమే తూట్లు పొడిచినట్లవుతుంది. హిందీకి కొత్త బంధుత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం నుంచి హిందీ వ్యతిరేక ఉద్యమానికి పోత్సాహాన్ని ఆశించిడం అందని ద్రాక్షేలానే కనిపిస్తోంది. ఇప్పటికైనా వాస్తవ ఉద్యమాన్ని విస్తృతం చేసుకోకపోతే తల్లిపాలు లాంటి జాతి జాగృతిని విడిచి డబ్బాపాలు లాంటి మోసపూరితమైన సమాజంలోకి నెట్టవేయబడతాం...

## కృత్రిమ బురద

కృత్రిమ మేధ ని ఉపయోగించి తయారుచేసిన వీడియో,ఫోటో లేదా కంటెంట్ పై స్పష్టంగా లేబిల్ ఉంచాలని సామాజిక మాధ్యమాలను ఆదేశిస్తూ కేంద్రప్రభుత్వం కొత్త నిబంధనల్ని ఈనెల నుండి అమలుపరచబోతుంది.ఆ మేరకు ఐటీ చట్టాన్ని సవరిస్తోంది. ఇది మంచి నిర్ణయం.కృత్రిమ మేధ అందుబాటులోకి వచ్చింది లగాయతు సామాజిక మాధ్యమాల నిండా ఏ ఐ జెనెరేటెడ్ కంటెంట్ వెల్లువెత్తుతుంది. ఏది వాస్తవమో,ఏది నకిలీయో తెలుసుకోవడం ఆలోచనాపరులకు కూడా కష్టమైపోతుంది.ప్రముఖులు మాట్లాడినట్టు చూపించే వీడియోల ద్వారా మరింత నకిలీ సమాచారం చలామణి అయిపోతోంది.వివాదాస్పద,రాజకీయ పక్షపాత సందేశాలు నేతల నోటినుండి వచ్చినట్టు చూపించడం,అవి వైరల్ అవుతూ సామాజిక గందరగోళానికి దారితియ్యడం రొటీన్ వ్యవహారమైపోయింది. ఇది ఒక ఎత్తు కాగా ఆర్థిక మోసాలకు,అమాయకుల్ని వంచించడానికి కూడా పెద్ద ఎత్తున ఈ కృత్రిమ మేధ అసాంఘిక శక్తులకు ఉపయోగపడడం, అందుకు సామాజిక మాధ్యమాలు వేదికలుగా అందిరావడం మామూలైంది.ఈ నేరాలకు అడ్డుకట్ట వెయ్యడంలో సమాజం వెనకబడే ఉంది.కనీసం ఏ ఐ ఆధారిత దృశ్య సందేశాలపై లేబుల్ బాగా కనబడినట్టు తగిలిస్తే కనీసం ఇది నిజం కాదు అన్న స్పృహ వీక్షకులకు తడుతుంది.ఇక వేరే నిబంధనల విషయానికి వస్తే చట్ట వ్యతిరేక,హానికర సందేశాల్ని సామాజిక మాధ్యమాలు వెనువెంటనే తొలగించే విషయమై ఉన్నాయి. ఏదైనా కోర్టుగానీ,అధికారిక సంస్థ గానీ ఫలానా సందేశం హానికరం గావున తొలగించాలి అని ఆయా సామాజిక మాధ్యమం దృష్టికి తెస్తే మూడు గంటల్లో ఆ ఆదేశాన్ని అమలు చెయ్యాలి.ఇంతవరకూ అలా చెయ్యడానికి రెండు రోజుల గడువు ఉండేది. దాన్ని మూడు గంటలకు కుదించడమైంది. అంతర్జాల యుగంలో ఒక వార్త ప్రయాణించే స్పీడ్,పరిధి చాలా ఎక్కువ. క్షణాల్లో ఖండాంతరాలు దాటిపోతుంది. అలా చూసినప్పుడు ఈ నిబంధన సమంజసం.కానీ హానికరం,చట్ట వ్యతిరేకం అన్నవాటిని స్పష్టంగా నిర్వచించాలి.పారదర్శకంగా వ్యవహరించాలి. లేదంటే ప్రభుత్వానికి నచ్చనివి,అసౌకర్యం కలిగించేవి అన్నీ ఈ లిస్టులో చేరే ప్రమాదం ఉంటుంది.రాజకీయ వ్యతిరేకుల అభిప్రాయాలు సెన్సార్ కి గురవుతాయి.అలా అధికార దుర్వినియోగం కాకుండా ఒక స్వతంత్ర పర్యవేక్షక సంస్థ వుంటే మంచిది. కృత్రిమ మేధ సాయంతో వెల్లువెత్తుతున్న కృత్రిమ బురదని కడిగి పారేసే లేదా నియంత్రించే వ్యవస్థ సామాజిక ఆరోగ్యానికి ఎంతో అవసరం.


డా. డీవీ.జీ.శంకరరావు,మాజీ ఎంపీ,9440836931.



పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి

మెయిల్: suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## మార్కెట్‌లో భారీ ఐటీ షాక్ ₹3 లక్షల కోట్ల సంపద సర్దుబాటు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ నష్టాలతో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ రంగంలో షేర్ల అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచినాయి. అమెరికాలో జనవరి నెలకు సంబంధించి అంచనాల కంటే మెరుగైన జాబ్స్ డేటా వచ్చిన నేపథ్యంలో, మార్కెట్‌లో ప్రతికూల భావన వ్యాప్తి చెందింది. సెంటిమెంట్ ప్రభావంతో ఫెడ్ వడ్డీ రేట్లలో తక్షణ తగ్గింపు కనిపించకపోవచ్చని అనుమానం మరింత స్థిరమైంది.




ఐటీ షేర్లను ఏఐ భయాలు కూడా వెంటాడుతున్నాయి. గతంలో వరుస లాభాలు పొందిన షేర్లలో మదుపర్లు లాభాలను తీసుకోవడం ప్రారంభించడంతో సూచీలపై ఒత్తిడి మరింత పెరిగింది. అమెరికాలో వెలువడిన జాబ్స్ డేటా కూడా ఈ మిశ్రమ పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించకపోతే అమెరికన్ కంపెనీలు ఖర్చులను తగ్గించుకోవాల్సి వస్తుంది, దీనివల్ల భారత ఐటీ కంపెనీలకు వచ్చే ఆర్డర్లు కూడా తగ్గే అవకాశం ఉంది.

ఈ నేపథ్యంలో ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వంటి ప్రధాన ఐటీ కంపెనీల షేర్లు భారీ నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 5 శాతం పడిపోయింది. బీఎస్‌ఈలో మదుపర్ల సంపదగా భావించే నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3 లక్షల కోట్ల వరకు తగ్గింది. సెన్సెక్స్ ఉదయం 83,968.43 పాయింట్ల వద్ద ప్రారంభమై, రోజంతా నష్టాల ఒరవడిలో కొనసాగింది. ఇంట్రాడే కనిష్ఠ స్థానం 83,516.67 పాయింట్లను తాకిన సూచీ చివరికి 558.72 పాయింట్ల నష్టంతో 83,674.92 వద్ద ముగిసింది. నిఫ్టీ 146.65 పాయింట్ల నష్టంతో 25,807.20 వద్ద స్థిరపడింది. రూపాయి విలువ డాలరుకు 90.61 వద్ద కొనసాగుతోంది.

టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అదే సమయంలో బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ట్రెంట్, బీఈఎల్, ఎస్‌బీఐ షేర్లు లాభాలను సాధించాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడ్ ధర 69 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు ధర 5064 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

మొత్తంగా, ఐటీ రంగంలో అమ్మకాలు, ఫెడ్ వడ్డీ భవిష్యత్తు, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు ఈ నష్టానికి ప్రధాన కారణంగా నిలిచాయి. మదుపర్లు సురక్షిత పన్ను మరియు లాభాల స్వీకరణ మార్గాలను ప్రాధాన్యతగా తీసుకోవడం కూడా

## మేడ్ ఇన్ ఇండియా: దేశ్ బంధు గుప్తా, లూపిన్ మరియు భారత ఫార్మా విజయ గాథ

ముంబైలో ఫిబ్రవరి 12, 2026న 'మేడ్ ఇన్ ఇండియా' పుస్తకాన్ని సందీప్ ఖన్నా మరియు మనీష్ సభర్వాల్ ఆవిష్కరించారు. ఈ పుస్తకం భారత ఫార్మా పరిశ్రమ, లూపిన్ కంపెనీ అభివృద్ధి మరియు వ్యవస్థాపకుడు దేశ్ బంధు గుప్తా జీవిత ప్రయాణాన్ని మూడు అద్భుతమైన కోణాల్లో చూపిస్తుంది. పుస్తకం ద్వారా, ఒకప్పుడు ఔషధాల దిగుమతిపై ఆధారపడిన దేశం ఎలా ప్రపంచ ఫార్మసీగా మారిందో, ఒక వ్యక్తి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, తన దృఢ సంకల్పం మరియు ఉత్సాహంతో బహుళ బిలియన్ డాలర్ల కంపెనీని నిర్మించాడో వివరించబడుతుంది.



(L to R) - Author Sundeep Khanna; Chiki Sarkar, Juggernaut Books; Manju D Gupta, Lupin; Dilip Shanghvi, Sun Pharma; Vinita Gupta, Lupin; Dr. Yusuf Hamied, Cipla; Prof. M. M. Sharma, Ex-(UDCT) ICT; G.V. Prasad, Dr. Reddy's; Nilesh Gupta, Lupin; Author Manish Sabharwal.

రాజస్థాన్‌లోని ఓ చిన్న గ్రామంలో ప్రారంభమైన దేశ్ బంధు గుప్తా జీవితం ఉపాధ్యాయుడు, ప్రొఫెసర్, ఫార్మాస్యూటికల్ ఉద్యోగిగా మారిన తర్వాత 10 బిలియన్ డాలర్ల విలువైన లూపిన్‌ను స్థాపించాడు. మొదట ఎదుర్కొన్న కష్టాలు, వ్యవస్థను అధిగమించడం, బోధన, ఉద్యోగాలను వదిలి విజయవంతమైన కంపెనీ నిర్మాణం చేయడం, ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా 120 కంటే ఎక్కువ దేశాలలో మందులు అందించడం పుస్తకంలో విపులంగా వివరించబడింది.

పుస్తకం డిబిజి గారి నాయకత్వంలో వైఫల్యాలు, ఆర్థిక సంక్షోభాలు, వ్యక్తిగత నష్టాలు, విజయం వంటి అంశాలను నిజాయితీగా చూపిస్తుంది. వ్యవస్థాపకతలో ఉన్న అద్భుతమైన దృఢ సంకల్పం, అనూహ్యమైన ఉత్సాహ్, మరియు ఎదురుదెబ్బల నుండి ఎదగడం పుస్తక ప్రధాన అంశాలు. డిబిజి గారి భార్య మంజు గుప్తా పోషించిన కీలక పాత్రను కూడా పుస్తకం హైలైట్ చేస్తుంది; జంట సంయుక్తంగా సమాజ సేవ, గ్రామీణ మద్దతు కార్యక్రమాలను ప్రోత్సహించారు. భారత ఫార్మా పరిశ్రమ ప్రపంచానికి కేంద్రపాయింట్‌గా మారిందని పుస్తకం స్పష్టం చేస్తుంది. ప్రపంచ వ్యాక్సిన్లలో 60% మరియు అమెరికా మార్కెట్లో వినియోగించే 400 బిలియన్ మాత్రలలో సగం భారత్‌లో తయారు అవుతున్నాయి. డిబిజి మరియు ఇతర భారతీయ ఫార్మా వ్యవస్థాపకులు దేశానికి వ్యాపార చిహ్నాలను, అంతర్జాతీయ నమ్మకాన్ని, మరియు గ్లోబల్ మార్కెట్‌లో ప్రాముఖ్యతను తీసుకువచ్చారు. పుస్తకం యువత, భవిష్యత్ నాయకులు మరియు వ్యాపారవేత్తలకు శక్తివంతమైన ప్రేరణగా నిలుస్తుంది.

## టీసీఎస్ భారతీయ విద్యార్థుల కోసం పెద్ద ఏఐ హ్యాకథాన్‌ను నిర్వహిస్తోంది

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కోడింగ్ లేదా ఇంజనీరింగ్ నేపథ్యం లేని విద్యార్థుల కోసం ప్రపంచంలోనే పెద్ద-స్థాయి ఏఐ హ్యాకథాన్‌ను ఆరంభించింది. గత ఆరు వారాలలో, ఆర్ట్స్, కామర్స్, నర్సింగ్, అగ్రికల్చర్, క్రిమినాలజీ, లా వంటి విభాగాల నుండి 10 రాష్ట్రాల 22 కళాశాలల నుండి 10,000 మందికి పైగా విద్యార్థులు ఉపగ్రహ ఎడిషన్‌లలో పాల్గొన్నారు. తొమ్మిది భారతీయ భాషలలో అందుబాటులో ఉన్న వాయిస్-ఫస్ట్ ఏఐ సాధనాలను ఉపయోగించి, వారు తమ రంగాల వాస్తవ సవాళ్లను గుర్తించి, 90--120 నిమిషాల్లో ప్రోటోటైప్‌లను అభివృద్ధి చేశారు.




ఈ ఉపగ్రహ ఎడిషన్‌ల విజయంపై ఆధారపడి, ఫిబ్రవరి 17న జరిగే ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో ఫ్లాగ్‌షిప్ 'టాటా భారత్ యువై హ్యాకథాన్' దాదాపు 2,000 మంది విద్యార్థులను ఒకచోట చేర్చుతుంది. రియల్-టైమ్ ప్రోగ్రెస్ విజువలైజేషన్ మరియు ఏఐ-ఆధారిత మూల్యాంకనం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతనిస్తాయి, పరిశ్రమ నాయకులు మరియు ప్రతినిధులకు విద్యార్థుల ప్రోటోటైప్‌లను ప్రదర్శించడానికి వేదికగా పనిచేస్తాయి.

ంజూ ఈ చొరవ ద్వారా నాన్-టెక్నికల్ విద్యార్థులను డిజిటల్, ఏఐ నైపుణ్యాల కోసం సన్నద్ధం చేస్తూ, భారతీయ సాంకేతిక పర్యావరణంలో వైవిధ్యమైన వర్క్‌ఫోర్స్‌ను అభివృద్ధి చేయడానికి, కొత్త ఆవిష్కరణలకు దారి ఏర్పరచడానికి కట్టుబడి ఉంది. భారత్‌లోని అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులలో 62% మంది ఆర్ట్స్, సైన్స్, కామర్స్ విభాగాల నుండి ఉన్నారని, కానీ వారి 10--12% మాత్రమే ఆంగ్లంలో నిష్ణాతులని పరిశీలన చూపించింది. ఈ హ్యాకథాన్ భాష, సాంకేతిక శిక్షణ, కోడింగ్ జ్ఞానం లాంటి అడ్డంకులను తొలగిస్తుంది, విద్యార్థులు ఒకే సెషన్‌లో సమస్య గుర్తింపు నుండి పని చేసే యాప్‌ను అభివృద్ధి చేయగలరని నిరూపిస్తుంది.

జనవరి 2026 నుండి, ఈ చొరవ కేరళ, తమిళనాడు, అస్సాం, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలోని కళాశాలల్లో విస్తరించబడింది. ఉపగ్రహ ఎడిషన్‌లు ఫ్లాగ్‌షిప్ హ్యాకథాన్ మరియు భవిష్యత్తు ఎడిషన్‌లకు మద్దతు ఇవ్వడానికి మార్గదర్శకుల నెట్‌వర్క్‌ను నిర్మించాయి, తద్వారా విద్యార్థులను సాంకేతిక వినియోగదారుల నుండి సృష్టికర్తలుగా మార్చే నిరంతర జాతీయ చొరవకు బలాన్ని అందించాయి.

## బరోడా బిఎన్‌పి పరిబాస్ ఈఎల్ ఎస్ ఎస్ టాక్స్ సేవర్ ఫండ్ కు 20 ఏళ్లు

ముంబై, : బరోడా బిఎన్‌పి పరిబాస్ ఈఎల్ ఎస్ ఎస్ టాక్స్ సేవర్ ఫండ్ గత రెండు దశాబ్దాలుగా పన్ను ఆదాలో సహాయపడుతూ, భారతీయ పెట్టుబడిదారులకు స్థిరమైన సంపద సృష్టిలో కీలక పాత్ర పోషిస్తోంది.రెండు దశాబ్దాల క్రమశిక్షణతో కూడిన సంపద సృష్టించిన విషయమై బరోడా బిఎన్‌పి పరిబాస్ అసెట్ మేనేజ్‌మెంట్ (ఇండియా) చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్--ఈక్విటీ సంజయ్ చావ్లా మాట్లాడుతూ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ ఫండ్ ప్రస్తుతం ₹922 కోట్లకు పైగా సగటు నిర్వహణలో ఉన్న ఆస్తులను కలిగి ఉంది. ప్రారంభం నుండి ఈ పథకం 11.65% సిఏజీఆర్ రాబడిని అందిస్తూ, దీర్ఘకాలిక విలువ సృష్టిపై దృష్టి సారించినప్పుడు పలు మార్కెట్ చక్రాలను విజయవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోంది.అన్నారు.ప్రారంభంలో లక్ష రూపాయల పెట్టుబడి 2026 జనవరి చివరి నాటికి సుమారు 91.48 లక్షల రూపాయలకు పెరిగింది. లక్రమబద్ధమైన విధానాన్ని ఉపయోగించే పెట్టుబడిదారులు కూడా గణనీయంగా ప్రయోజనం పొందారు. ప్రారంభమైనప్పటి నుండి 10,000 రూపాయల నెలవారీ సిప్ విలువ ఈ రోజు సుమారు 1.03 కోట్ల రూపాయలు ఉంటుంది, అనివివరించారు




## ఓటీపీ లీకేజీల మోసాలకు చెక్

వేగంగా విస్తరిస్తున్నవన్-టైమ్-పాస్‌వర్డ్ (ఓటీపీ ) సంబంధిత బ్యాంక్ మోసాల ముప్పు నుంచి వినియోగదారులకు రియల్-టైమ్ రక్షణ అందిస్తుంది. ఈ చర్య గురించి ఎయిర్టెల్ మేనేజింగ్ డైరెక్టర్ , సీఈఓ శాశ్వత్ శర్మమాట్లాడుతూ ఎయిర్ టెల్‌ను సురక్షితమైన నెట్‌వర్క్‌గా మార్చాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నాము, ఈ దిశగా పని చేస్తున్నసమయంలో డిజిటల్ లావాదేవీల్లో ఓటీపీలకు కీలకపాత్ర ఉన్నప్పటికీ, నేరపూరిత వ్యూహాల కారణంగా వాటి సామర్థ్యం తరచుగా దెబ్బతింటుందని మేము గ్రహించామన్నారు.

స్కామ్‌ల ముప్పు నివారించడంలో అద్భుతమైన స్థాయి కచ్చితత్వం, ప్రభావంఉందనివిస్తృత ప్రయోగాల్లోరుజువైంది. గడిచినరెండు సంవత్సరాలుగామోసాలను ఆదిలోనే అడ్డుకట్టవేయడానికి స్పామ్-కాల్ హెచ్చరికలు, హానికరమైన లింక్-బ్లాకింగ్ వంటి ఏఐ ఆధారిత, సాంకేతికత-ఆధారిత రక్షణలను ఎయిర్ టెల్ రూపొందించిందని వివరించారు.

స్పామ్ ముప్పును తిప్పికొట్టేందుకు కొనసాగిస్తున్నప్రయత్నాలలో భాగంగా ఎయిర్ టెల్ ఫ్రాడ్ అలర్ట్ ను తాజాగా ఆవిష్కరించింది. ఇది ఏఐ - ఆధారిత, అత్యాధునిక పరిష్కారం. ఇది

## అనంతపురం గ్యాస్ పైప్‌లైన్ ప్రమాదం - భద్రతా జాగ్రత్తలు తప్పనిసరి

అనంతపురం: రామ్ నగర్ కంఫర్ట్ అపార్ట్‌మెంట్ సమీపంలో మున్సిపల్ కార్పొరేషన్ వాటర్ పైప్‌లైన్ విభాగం పని చేస్తుండగా, అనుకోకుండా జెసిబి తవ్వకం పనిలో థింక్ గ్యాస్ నగర పైప్‌లైన్ దెబ్బతింది. తక్షణమే థింక్ గ్యాస్ అత్యవసర బృందం స్పందించి ప్రభావిత విభాగాన్ని వేరుచేసి, తక్కువ సమయంలో గ్యాస్ సరఫరాను పునరుద్ధరించింది. ఈ చర్యల ద్వారా ప్రజల భద్రతను సురక్షితం చేస్తూ నివాసితులకు అసౌకర్యాన్ని తగ్గించారు.



అనంతపురంలో థింక్ గ్యాస్ గృహాల కోసం పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్‌జీ+) మరియు రవాణా వినియోగదారుల కోసం కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ సరఫరా చేస్తుంది. కంపెనీ పెద్ద పైప్‌లైన్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసింది. పైప్‌లైన్ మార్గంలో రూట్ మార్కర్లు, హెచ్చరికల సంకేతాలు మరియు అత్యవసర కాంటాక్ట్ బోర్డులు ఉన్నప్పటికీ, తవ్వకంలో పాల్గొన్న కాంట్రాక్టర్ కంపెనీని ముందస్తుగా తెలియజేయడంలో విఫలమయ్యారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఏదైనా తవ్వకం పనులు చేపట్టే మూడవ పక్షం 'డయల్ బిఫోర్ యు డిగ్' సర్వీస్ ద్వారా మున్సిపల్ లేదా గ్యాస్ పంపిణీ సంస్థకు ముందస్తు సమాచారం ఇవ్వాలి. ఈ సంఘటనలో, అవసరమైన ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల థింక్ గ్యాస్ బాధ్యత వహించిన పార్టీపై అధికారిక ఫిర్యాదు దాఖలు చేసింది. పిఎన్‌జిఆర్‌బి (థ్రెట్...) సెక్షన్లు 285 మరియు 336 ప్రకారం, అటువంటి అనధికార నష్టం మూడు సంవత్సరాల జైలు శిక్ష లేదా ₹25 కోట్ల వరకు జరిమానా విధించదగిన నేరం.

థింక్ గ్యాస్ అన్ని కాంట్రాక్టర్లు, ఏజెన్సీలు మరియు వ్యక్తులను భద్రతా నిబంధనలు పాటించాలని కోరుతోంది. ఏదైనా తవ్వకం కార్యకలాపాలకు ముందుగా కంపెనీ టోల్-ఫ్రీ నంబర్ 1800 2022 999 ద్వారా సంప్రదించాలి. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించబడతాయి మరియు నగరానికి నిరవధిక గ్యాస్ సరఫరా కొనసాగుతుంది.

## ఆనందన మద్దతుతో మాఘ్ మేళా 2026లో బాధ్యతాయుత వ్యర్థాల నిర్వహణ

ప్రయాగ్‌రాజ్: ఆనందన -- కోకా-కోలా ఇండియా ఫౌండేషన్ మాఘ్ మేళా 2026లో బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణ మరియు సందర్శకుల మౌలిక సదుపాయాలకు మద్దతు అందిస్తోంది. జనవరి 3 నుండి ఫిబ్రవరి 15 వరకు జరిగే ఈ మేళా, 44 రోజులలో దాదాపు 10 కోట్ల మంది సందర్శకులను ఆతిథ్యం ఇవ్వనుంది. చమైదాన్ సాఫ్ ప్రచారంతో, పెద్ద ప్రజా సమావేశాలలో వ్యర్థాల సమగ్ర మరియు బాధ్యతాయుతమైన నిర్వహణకు అవగాహన పెంచడమే లక్ష్యంగా ఉంది.

ఆనందన, ఎకాన్షియస్ మరియు ఎకోడెకో ది రీసైకిల్ హోమ్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో, మేళా ప్రాంతంలో రీసైకిల్ ప్లాస్టిక్ నుండి తయారైన మౌలిక సదుపాయాలను అమలు చేసింది. ఇందులో 20 దుస్తులు మార్చుకునే గదులు మరియు 25,000 రీసైకిల్ డస్ట్‌బిన్ లైనర్లు ఉన్నాయి. వీటితో ప్రజల సౌకర్యం పెరుగుతూనే, ప్లాస్టిక్ పునర్వినియోగం యొక్క ఆచరణాత్మక ప్రదర్శన కూడా కనిపిస్తుంది.

స్థానిక విక్రేతల ద్వారా నిర్వహించబడిన హైడ్రేషన్ కార్ట్‌లు మేళా ప్రాంతం అంతటా ఏర్పాటు చేయబడ్డాయి. వినియోగ బాటిళ్లను బాధ్యతాయ-ుతంగా పారవేయడానికి వీలుగా కార్ట్‌ల వద్ద




వ్యర్థాల సేకరణ వ్యవస్థలను అమలు చేశారు. ఈ వ్యవస్థలు యాత్రికులకు తాగునీటిని అందించడం మరియు స్థానిక విక్రేతలకు తాత్కాలిక జీవనోపాధి అవకాశాలను కల్పించడం కూడా నిర్ధారించు చేస్తాయి.

## ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా - క్యూ3 ఫలితాలు




ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ 2026 ఆర్థిక సంవత్సరం త్రైమాసిక క్యూ3 ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో ₹41.14 బిలియన్ ఆదాయంతోపాటు 4.8% ఇబిఐటిడిఎ మార్జిన్ సాధించింది. గత సంవత్సరం త్రైమాసికంతో పోలిస్తే ఆదాయం తగ్గినప్పటికీ, ఎల్‌జీ ఇండియా అనేక కీలక రంగాలలో మార్కెట్ నాయకత్వాన్ని కొనసాగించింది. కంపెనీ శక్తివంతమైన బ్రాండ్ నమ్మకాన్ని కలిగి, వచ్చే కాలంలో అమెరికా మరియు యూరప్ కు విస్తరణకు సిద్ధంగా ఉంది. యుఎస్ టారిఫ్ తగ్గింపుతో ఎక్స్‌పోర్ట్ అవకాశాలు పెరిగాయి, మరియు కంపెనీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు తమ మూడవ ప్లాంట్‌ను ప్రారంభించింది.

## భరత్ ఫోర్జ్ - క్యూ3 ఎఫ్వై26 ఆర్థిక ఫలితాలు



భరత్ ఫోర్జ్ లిమిటెడ్ 2025 డిసెంబరు 31తో ముగిసిన త్రైమాసికంలో బలమైన జంట వృద్ధిని నమోదు చేసింది. కంపెనీ యొక్క ఆందోళనాత్మక స్థితిని తిరుగబెట్టింది మరియు దేశీయ ఆటోమోటివ్ వ్యాపారంలో పటిష్ట వృద్ధి, అలాగే రక్షణ ఆర్డర్ బుక్‌ను అమలు చేయడంలో అద్భుత ప్రదర్శన కనబరచింది. కొత్త ఆర్డర్‌లలో ₹2,388 కోట్లు, ఇందులో ₹1,878 కోట్లు రక్షణ ఆర్డర్‌లు ఉన్నాయి. డిఫెన్స్ ఆర్డర్ బుక్ ₹11,130 కోట్లు చేరుకుంది. విదేశీ మార్కెట్లలో, సన్నగడులు మరియు పారిశ్రామిక రంగంలో వృద్ధి జరిగింది, కానీ ఆటో రంగం కొంత క్షీణించింది. రక్షణ రంగంలో కొత్త ఒప్పందాలతో గొప్ప అభివృద్ధి అవకాశాలు ఉన్నాయని కంపెనీ అంగీకరించింది.

## కార్24 - హైదరాబాద్ మార్కెట్లో వృద్ధి




కార్24, భారతదేశంలోని ప్రముఖ ఆటో-టెక్ ప్లాట్‌ఫారమ్, హైదరాబాద్‌లో పర్యవేక్షణను మరింత పటిష్టం చేస్తోంది, ఎందుకంటే ప్రీ-ఓన్డ్ కారు కొనుగోలు సేవలకు డిజిటల్ ఫస్ట్, ఆర్గనైజ్డ్ విధానం పెరుగుతున్నది. తెలంగాణ లో, కారు24 హెచ్ 1 ఎఫ్ వై26లో రిటైల్, ఫైనాన్స్, వాహన యాజమాన్య సేవలలో కీలక వృద్ధి నమోదుచేసింది. హైదరాబాద్ నగరం, ప్రీ-ఓన్డ్ కార్ల కొనుగోళ్లలో అత్యధిక భాగాన్ని కలిగి, పెట్రోల్ ఆధారిత మోడళ్లకు ప్రాధాన్యం ఇస్తోంది. నెక్సాన్, బాలెనో, మరియు స్విఫ్ట్‌మోడళ్లను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. వాహనాలు కొనుగోలుకు సరైన ఆర్థిక సౌలభ్యం, అర్థవంతమైన ధరల పోకడ, మరియు ట్రస్ట్ ఆధారిత చానెల్స్ వంటి లక్షణాలు ఈ మార్కెట్‌ను తిరిగి రూపొత్తు చేస్తున్నాయి. కార్24 హెచ్ 1 ఎఫ్ వై26లో ₹651 కోట్లు నికర ఆదాయం సాధించి, ₹3,731 కోట్లు జిఎంవి ని జనరేట్ చేసింది.

## సుందరామ్ ఫైనాన్స్ - 'సుందరామ్ సర్కిల్' కస్టమర్ మీట్



సుందరామ్ ఫైనాన్స్, డిజిటల్ యుగంలో మానవ సంబంధాల మౌలికతను గుర్తించి, "సుందరామ్ సర్కిల్" అనే ప్రత్యేకమైన కస్టమర్ మీట్‌ను నిర్వహించింది. ఈ సమావేశం "లెగసీ మరియు లాయల్టీ కలిసే చోట - తదుపరి తరం కు స్వాగతం" అనే థీమ్‌పై ఆధారపడింది. దీని ద్వారా గతంలో ఉన్న వాణిజ్య వాహన కస్టమర్లతో పాటు వారి తదుపరి తరం సభ్యులను కలిపి, సంబంధాలు మరింత గాఢంగా మార్చుకోవడానికి అవకాశం అందించింది. ఈ కార్యక్రమంలో 113 మంది కస్టమర్లు పాల్గొన్నారు. 1924 నుండి తమ వ్యవస్థాపకులు శ్రీ సుందరం అయ్యంగార్ మరియు ఎస్.టీ. సంథానమ్ నిరంతరం నమ్మిన "సంప్రదింపు, సంప్రదింపు, సంప్రదింపు" భావనను పటిష్టంగా కొనసాగించి, ఈ కార్యక్రమం వారి శాశ్వత కస్టమర్ సంబంధాల నిర్మాణాన్ని ఆచరణలో పెట్టింది.

## హైదరాబాద్‌లో సెకండ్ హగ్స్ మరియు మైగేట్ యొక్క డిక్లట్టరింగ్ డ్రైవ్




హైదరాబాద్‌లో సెకండ్ హగ్స్ (ప్యాన్-ఇండియా కిడ్స్ ప్రోడక్ట్స్ కొనుగోలు, అమ్మకాలకు వెబ్‌సైట్) మరియు మైగేట్ (ఇండియా యొక్క ప్రముఖ కమ్యూనిటీ మేనేజ్‌మెంట్ వెబ్‌సైట్) సంయుక్తంగా నగరంలోని కొన్ని హౌసింగ్ సొసైటీలలో డిక్లట్టరింగ్ డ్రైవ్‌ను నిర్వహించనున్నాయి. 15 ఫిబ్రవరి 2026 (ఆదివారం) రోజున, మంత్రి సెలెస్టియా, ఇండిస్ విబి సిటీ, హిల్ కంట్రీ అపార్ట్‌మెంట్స్ వంటి మూడు సొసైటీల్లో ఇంటరాక్టివ్ కియోస్కులను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ, నివాసితులు సెకండ్ హగ్స్ వెబ్‌సైట్ ద్వారా పిల్లల ప్రోడక్ట్స్ కొనుగోలు మరియు అమ్మకం చేయడం ఎలా అనేది నేర్చుకుంటారు. ఈ కార్యక్రమం మైగేట్ యాప్ ద్వారా డిజిటల్ ప్రమోషన్లతో కూడా మద్దతు పొందుతుంది, ఇది నగరంలో లక్షల మంది నివాసితులకు సమర్థమైన, డిక్లట్టరింగ్ పరిష్కారాలను అందిస్తుంది. ఈ కార్యక్రమంపై సెకండ్ హగ్స్ ఫౌండర్ & సిఇఒ స్వర్ణ దాగా మిమాని మాట్లాడుతూ, "పిల్లలు వస్తువులను త్వరగా పెరిగిపోతున్నారు, దీనివల్ల అంగనాలను అధికంగా ఉంచడం అవుతుంది. ఈ క్యాంపెయిన్ ద్వారా, మేము ప్రతి ప్యారెంటును ఉత్సాహపరుస్తున్నాము, ఎందుకంటే వారు వాటిని అమ్మడం ద్వారా ఆ వస్తువుల విలువను తిరిగి పొందగలుగుతారు, ఇది మరొక ప్యారెంటుకు తక్కువ ధరలో అవసరమైన వస్తువులను అందిస్తుంది."

## అంతర్జాతీయ అక్రమ రవాణాపై భారత్ కట్టుదిట్టం

న్యూఢిల్లీ లో జరిగిన ఐదవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో కేంద్ర పరోక్ష పన్నులు మరియు సుంకాల మండలి అనుసరణ నిర్వహణ సభ్యుడు మోహన్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో అక్రమ రవాణా నియంత్రణ కోసం భారత్ ఇప్పటికే 42 పరస్పర సుంక సహకార ఒప్పందాలు కుదుర్చుకున్నదని, మరిన్ని 21 ఒప్పందాలు చర్చల్లో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి మూడు త్రైమాసికాల్లోనే వందల కిలోల బంగారం, మాదక ద్రవ్యాలు, కోట్ల సంఖ్యలో అక్రమ సిగరెట్లు, ఎర్రచందనం, వన్యప్రాణి ఉత్పత్తులు, ఆయుధాలు వంటి సరుకులను స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధస్సు ఆధారిత విశ్లేషణ, ప్రమాద ఆధారిత తనిఖీలు, కంటైనర్ స్కానింగ్ వంటి చర్యలతో సరిహద్దు భద్రతను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. అక్రమ వాణిజ్యం దేశ ఆర్థిక వ్యవస్థకు, ఉపాధికి తీవ్రమైన నష్టం కలిగిస్తోందని, సమన్వయంతో కూడిన అంతర్జాతీయ సహకారం, ఆర్థిక ప్రవాహాల విచారణ, సంస్థాగత చర్యలు అవసరమని నిపుణులు అభిప్రాయపడ్డారు. యువతలో నైతిక వినియోగంపై అవగాహన పెంచేందుకు నిర్వహించిన డిజిటల్ కళా పోటీలో భారీ స్పందన లభించడం విశేషంగా నిలిచింది.

## మహీంద్రా యుడిఓ - ఎలక్ట్రిక్ ఈ-ఆటో ప్రారంభం




మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ తన తాజా ఇలక్ట్రిక్ 3-వీలర్, మహీంద్రా ఉడో ను భారతదేశంలో లాంచ్ చేసింది. విమానాల నుండి ప్రేరణ పొందిన ఈ ఆటో అద్భుతమైన డిజైన్, అద్భుతమైన పనితనం, మరియు బహుళ సౌకర్యాలను అందిస్తుంది. ఉడో, 200 కిమీ వాస్తవ ప్రపంచ రేంజ్ మరియు ఎంఐఎల్ కొత్త ఫీచర్లతో, అత్యుత్తమ పనితనాన్ని అందించడమే కాకుండా, డ్రైవర్లకు "పైలట్ సీట్స్" మరియు ప్రయాణీకుల కోసం ఫస్ట్-క్లాస్ సీటింగ్‌ను కూడా అందిస్తుంది. ఇది సురక్షితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందించేందుకు ఇండస్ట్రీ-ఫస్ట్ రివర్స్ థ్రోటిల్ మరియు క్రీప్ మోడ్ వంటి ఫీచర్లతో వస్తుంది. ₹3,58,999 ప్రారంభ ధరతో, మహీంద్రా ఉడో ఆధునిక ఇలక్ట్రిక్ ట్రాన్స్‌పోర్టేషన్ మార్కెట్లో ఒక కొత్త మైలురాయిని నమోదు చేయనుంది.

## ఆల్‌పెట్స్ - 'క్లినిక్ & బియండ్' ప్రారంభం




ఆల్‌పెట్స్, ఇండియా యొక్క ప్రముఖ పెట్ హెల్త్‌కేర్ సంస్థ, హైదరాబాద్ బంజారా హిల్స్‌లో తన "క్లినిక్ ఙ బియండ్" పేరిట కొత్త వెటర్నరీ హబ్‌ను ప్రారంభించింది. ఈ కేంద్రం ఆధునిక వైద్య సేవలు, డయాగ్నొస్టిక్, 24x7 అత్యవసర సేవలు, ఫార్మసీ, గ్రూమింగ్, హైడ్రోథెరపీ, బోర్డింగ్, పిల్లి మరియు అసాధారణ పెట్లు కోసం ప్రత్యేక సేవలను ఒకటిగా అందిస్తుంది. ఆల్‌పెట్స్ ఈ కొత్త ఫలకం ద్వారా మెట్రో నగరాలు కాకుండా, టియర్ 2 మరియు టియర్ 3 నగరాలలో పెట్ హెల్త్‌కేర్‌ను విస్తరించడానికి సిద్ధమైంది. ఈ ప్రారంభం, దేశంలోని పెట్ హెల్త్‌కేర్ విస్తరణకు కొత్త దిశను చాటిచెప్పింది.

## ఆదిత్య బిర్లా సన్ లైఫ్ - స్పెషల్ ఆపర్చునిటీస్ ఫండ్ క్లోజ్

ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఎఎంసి లిమిటెడ్ (అబ్‌స్లామ్) తన "ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇండియా స్పెషల్ ఆపర్చునిటీస్ ఫండ్" ఫైనల్ క్లోజ్‌ను ప్రకటించింది. ₹500 కోట్లకు పైగా కమిట్‌మెంట్స్‌ను పొందిన ఈ ఫండ్, మార్కెట్ లో తాత్కాలిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కంపెనీ-పైన మరియు ఇతర ప్రత్యేక పరిస్థితులపై దృష్టి సారిస్తుంది. 5 సంవత్సరాల మూసివేత-ఆధారిత ఫండ్‌గా రూపొందించబడిన ఈ ఫండ్, మల్టీ-క్యాప్ ఎక్విటీ స్ట్రాటజీతో, బలమైన బ్యాలెన్స్ షీట్లతో, నాణ్యమైన నిర్వహణతో కూడిన 25-30 స్టాక్స్‌లో పెట్టుబడులను పెట్టడం లక్ష్యంగా పనిచేస్తుంది.

## హయత్ ఎక్స్‌ప్రెస్ -ఎస్.విద్యాశంకర్ నియామకం



హయత్, ఇండియా మరియు దక్షిణ పశ్చిమ ఆసియాలో మానవ వనరుల ప్రాంతీయ వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్. విద్యాశంకర్‌ను నియమించుకున్నట్లు ప్రకటించింది. హాస్పిటాలిటీ మానవ వనరులలో 23 సంవత్సరాల అనుభవం కలిగిన విద్యాశంకర్, రెండు దశాబ్దాల పాటు హయత్‌లో పనిచేశారు. ఈ కొత్త పదవిలో, హయత్ యొక్క ప్రజాదీక్షా మరియు విలువలను ప్రతిబింబించే సుస్థిర, భవిష్యత్తుకు సరిపోయే ప్రజా విధానాలను రూపొందించడం మరియు కంపెనీ వృద్ధి, విస్తరణను మద్దతు ఇవ్వడం మొదలైన అంశాలపై దృష్టి పెట్టనున్నారు.

## సిఎన్హెచ్ ఇండియా - క్షేత్ర యంత్రీకరణలో అగ్రగామి




సిఎన్హెచ్ ఇండియా, పూణేలో తయారయ్యే అత్యాధునిక కృష్ణ సాగు యంత్రాలతో భారతీయ రైతులకు ఉన్నత స్థాయి వ్యవసాయ పరిష్కారాలను అందిస్తుంది. పూణేలోని ఈ ఫ్యాక్టరీలో షుగర్‌కేన్ హార్వెస్టర్లు, కాబ్ కాంబైన్ హార్వెస్టర్లు మరియు బేలర్స్ వంటి దేశంలో అత్యధికంగా అమ్ముడయ్యే పరికరాలు తయారు చేయబడ్డాయి. ఈ ఫ్యాక్టరీ నుండి భారతదేశంలోనే మొట్టమొదటి ట్రెమ్- వి ఎమిషన్ స్టేజ్ కంప్లైయంట్ షుగర్‌కేన్ హార్వెస్టర్ విడుదల చేయబడింది. ఈ మానిఫ్యాక్చరింగ్ యూనిట్ శక్తివంతమైన టెక్నాలజీని, ఇంధన-దక్షతను, మరియు భూమి మరియు వ్యవసాయ పరిస్థితులపై అనుకూలంగా ఇంజినీరింగ్ చేసిన పరికరాలను అందించి, వ్యవసాయ యంత్రీకరణలో దోహదపడుతుంది.

## ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ పిల్లల భవిష్యత్తు భద్రత




ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్త ప్లాన్ ఐసిఐసిఐ ప్రు స్మార్ట్ కిడ్ 360 ద్వారా పిల్లల భవిష్యత్తు ఆర్థిక అవసరాలను సురక్షితం చేయడం లక్ష్యం. ఇది దీర్ఘకాలిక పొదుపు పథకం, పిల్లల విద్య, ఉన్నత విద్య లేదా యుక్తవయస్సు లక్ష్యాలకు అనుగుణంగా ముందుగా నిర్ణయించిన చెల్లింపులను లేదా మనీబ్యాక్ రూపంలో ప్రయోజనాలను అందిస్తుంది. పాలసీధారి అకాల మరణం జరిగితే, ప్రీమియం మాఫీతో హామీ ఇచ్చిన జీవిత బీమా కవర్ నామినీకి చెల్లించబడుతుంది, తద్వారా పిల్లల భవిష్యత్తులో అంతరాయం రాకుండా చూసుకుంటుంది. అదనంగా, కుటుంబ ఆదాయ ప్రయోజనాల వంటి ఐచ్ఛిక ఫీచర్లు కూడా అందించడం ద్వారా, కుటుంబానికి ఆర్థిక మద్దతు కల్పించబడుతుంది.

## ఎన్‌టిటి డేటా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వ్యాపార మార్పులు



హైదరాబాద్‌లో నిర్వహించిన ఇప్పుడు పరివర్తన! 2026 సమ్మిట్‌లో 1,500 కంటే ఎక్కువ వ్యాపార నాయకులు, పరిశ్రమ నిపుణులు పాల్గొని భారత సంస్థల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వ్యాపార మార్పులను చర్చించారు. ఈ కార్యక్రమంలో భారతీయ డిజిటల్ మౌలిక సదుపాయాలను ఉపయోగించడం, డేటా భద్రతను కాపాడుతూ ఏఐ ని వినియోగించడం, అంతర్జాతీయ మార్కెట్లలో వ్యూహాత్మక ప్రతిస్పందనలు రూపొందించడం వంటి కీలక అంశాలపై దృష్టి పెట్టారు. ఫార్మా, ఆటోమోటివ్, రసాయన, ఉత్పత్తి రంగాల్లో పర్యావేక్షణ, సరఫరా శ్రేణి సుశ్రావ్యత మరియు డేటా సమగ్రతపై ప్రత్యేక సమావేశాలు జరిగాయి.

## ప్రోటినెక్స్ భారతంలో ప్రోటీన్ లోపం పెరుగుతోంది




ముంబైలో ప్రారంభమైన చనోచైర్‌డేర్ ఉద్యమం ద్వారా ప్రోటినెక్స్ భారతీయులకు వారి మాంసంపేషీ శక్తిని పరీక్షించేందుకు ప్రోత్సహిస్తోంది. సాధారణ వాల్-సిట్ పోజ్ (స్త్రీలు 27 సెకన్లు, పురుషులు 34 సెకన్లు) ద్వారా వ్యక్తులు తమ దైనందిన మాసిల్ స్థాయి తెలుసుకోవచ్చు. చాలామంది భారతీయులు ప్రోటీన్ అవసరాలను తృప్తిపరుస్తారని భావించినప్పటికీ, వాస్తవ శక్తి తరచుగా వేరే కథ చెబుతుంది. 25 మంది డిజిటల్ క్రియేటర్లు, ఫిట్నెస్ ఇన్ఫ్లుయెన్సర్స్ తో భాగస్వామ్యం ద్వారా ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించబడుతుంది. ప్రోటినెక్స్ ప్రతి రోజూ ప్రోటీన్ అవసరాల 40% ని సరళంగా అందిస్తూ, శక్తివంతమైన మాంస పేశీ మరియు సజీవ జీవితానికి సహాయపడుతుంది.




# రాహుల్ గాంధీకి బీజేపీ షాక్..



● సభ్యత్వ రద్దు కోరుతూ లోక్ సభలో నోటీసు! ● భారత్-అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాలపై తీవ్ర విమర్శలు
● రాహుల్ వ్యాఖ్యలు దేశ ప్రతిష్ట మసకబార్చేలా ఉందని మండిపడిన అధికారపక్షం

న్యూఢిల్లీ : లోక్సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ లక్ష్యంగా బీజేపీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. ఇటీవల ఆయన పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, సభను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఆరోపిస్తూ బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే సభా హక్కుల ఉల్లంఘన నోటీసును దాఖలు చేశారు. రాహుల్ గాంధీ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కూడా ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై, వ్యవస్థలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీజేపీ తన నోటీసులో పేర్కొంది. రాహుల్ గాంధీ తన ప్రసంగాల్లో ముఖ్యంగా భారత్-అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాలపై తీవ్ర విమర్శలు సంధించారు. ఈ ఒప్పందాలు కేవలం కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. దీనిపై స్పందించిన అధికార పక్షం, అంతర్జాతీయ సంబంధాలు, ద్వైపాక్షిక ఒప్పందాలపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల దేశ ప్రతిష్ట మసకబారుతుందని మండిపడింది. వాస్తవాలను వక్రీకరించి ప్రజల్లో అపోహలు సృష్టించేందుకే రాహుల్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని నిషికాంత్ దూబే విమర్శించారు. జియో పాలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక అంశాలపై కూడా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ఈ వివాదంలో కీలకంగా మారాయి. భారతదేశ ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఆయన విదేశీ వేదికలపై లేదా సభలో మాట్లాడటం సరికాదని బీజేపీ వాదిస్తోంది. సాంకేతికత, అంతర్జాతీయ రాజకీయాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యూహాలను తప్పుబడుతూ, రాహుల్ చేస్తున్న విమర్శలు జాతీయ భద్రతకు, వ్యూహాత్మక ప్రయోజనాలకు ఇబ్బందికరంగా మారతాయని అధికార పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ వివాదంలో మరో ప్రధాన అంశం మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవణె రాసిన మెమోయర్ (జ్ఞాపకాలు) ప్రస్తావన. సరిహద్దుల్లోని పరిస్థితులు, అగ్నిపథ్ వంటి పథకాలపై నరవణె పుస్తకంలోని అంశాలను రాహుల్ గాంధీ ప్రస్తావించడంపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. సైనిక వ్యవహారాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారని, ఆర్మీ ఉన్నతాధికారుల వ్యాఖ్యలను తనకు అనుకూలంగా మలచుకుని ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని దూబే తన నోటీసులో ఘాటుగా వివరించారు.
ప్రస్తుతం ఈ నోటీసు స్పీకర్ పరిశీలనలో ఉంది. గతంలో కూడా ఒకసారి రాహుల్ గాంధీపై అనర్హత వేటు పడటం, ఆ తర్వాత సుప్రీంకోర్టు జోక్యంతో అది రద్దవ్వడం మనందరికీ తెలిసిందే. ఇప్పుడు మళ్ళీ అదే తరహాలో బీజేపీ పావులు కదుపుతుండటంతో, రాబోయే రోజుల్లో పార్లమెంటు వేదికగా అధికార, విపక్షాల మధ్య పోరు మరింత ముదిరే అవకాశం కనిపిస్తోంది. రాహుల్ గాంధీపై వచ్చిన ఈ ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తిప్పికొడుతూ, ఇది కేవలం విపక్ష గొంతు నొక్కే ప్రయత్నమేనని విమర్శిస్తోంది.

# ఇది మత స్వేచ్ఛపై దాడి



● కేంద్రం ఏక పక్ష నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శ
● ఆర్టికల్ 25తో పాటు అనేక సుప్రీంకోర్టు తీర్పులను ఉల్లంఘించడమే ● జమియత్ ఉలామా-ఇ-హింద్ మండిపాటు

న్యూఢిల్లీ : అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గేయం వందేమాతరం పాడడాన్ని తప్పనిసరి చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ప్రముఖ ముస్లిం సంస్థ జమియత్ ఉలామా-ఇ-హింద్ మండిపడింది. వందేమాతరం గేయంలోని ఆరు చరణాలను ముందుగా పాడాలని చెప్పడాన్ని కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ఏకపక్షమని అభివర్ణించింది. ఇది రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛపై దాడి అని జమియత్ అధ్యక్షుడు మౌలానా అర్షద్ మదానీ ఎక్స్ వేదికగా ఆరోపించారు. ముస్లింలు ఎవరూ వందేమాతరం పాడకుండా నిరోధించరని, అయితే పాటలోని కొన్ని చరణాలు మాత్రం మాతృభూమిని దేవతగా చిత్రీకరించే నమ్మకాలపై ఆధారపడి ఉన్నాయని తెలిపారు. ఇది ఏకధర్మ మతాల ప్రాథమిక విశ్వాసానికి విరుద్ధంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది ఆర్టికల్ 25తో పాటు అనేక సుప్రీం కోర్టు తీర్పులను ఉల్లంఘించడమేనని చెప్పారు. "కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలలు, కళాశాలలు, కార్యక్రమాల్లో వందేమాతరం అన్ని చరణాలను పాడాలని తప్పనిసరి చేయాలనేది ఏకపక్ష, బలవంతపు నిర్ణయం. ఇది భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన మత స్వేచ్ఛపై స్పష్టమైన దాడి. ముఖ్యంగా మైనారిటీల రాజ్యాంగ హక్కులను తగ్గించడానికి ఒక క్రమబద్ధమైన ప్రయత్నం. ఒక ముస్లిం ఒక అల్లాను మాత్రమే ఆరాధిస్తాడు కాబట్టి, ఈ పాటను పాడమని అతనిని బలవంతం చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, సుప్రీంకోర్టు అనేక తీర్పుల స్పష్టమైన ఉల్లంఘనే." అని మౌలానా అర్షద్ మదానీ, జమియత్ అధ్యక్షుడు అన్నారు. వందేమాతరం గీతాన్ని తప్పనిసరి చేయడం, పౌరులపై రుద్దడానికి ప్రయత్నించడం దేశభక్తి వ్యక్తీకరణ కాదన్నారు మౌలానా అర్షద్ మదానీ. ఇది ఎన్నికల రాజకీయాలను, మతపరమైన ఎజెండాగా కనిపిస్తుందని చెప్పారు ముఖ్యంగా ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేసిన ఉద్దేశపూర్వక ప్రయత్నమని అన్నారు. వందేమాతరం తప్పనిసరి చేయడం రాజ్యాంగం, మత స్వేచ్ఛ, ప్రజాస్వామ్య సూత్రాలపై స్పష్టమైన దాడి అని ఆయన పేర్కొన్నారు.
"ఒకరికి దేశం పట్ల ఉన్న ప్రేమకు నిజమైన కొలత నినాదాల్లో కాదు, వారి వ్యక్తిత్వం, త్యాగాల్లో ఉంటుంది. దేశం కోసం ముస్లింలు, జమియత్ ఉలామా-ఇ-హింద్ చేసిన త్యాగాలను చారిత్రాత్మక పోరాటంలో చూడవచ్చు. ఇటువంటి నిర్ణయాలు దేశ శాంతి, ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను బలహీనపరుస్తాయి. ముఖ్యంగా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తాయి." అని మదానీ అన్నారు.
వందేమాతరంపై కేంద్ర మార్గదర్శకాలు : అంతకుముందు బంకించంద్ర ఛటోపాధ్యాయ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం'లో మొత్తం ఆరు చరణాలను ఇకపై అధికారిక కార్యక్రమాల్లో పాడాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశించింది. జాతీయ గేయం వందేమాతరం, జాతీయ గీతం జనగణమన రెండింటినీ కలిపి పాడాల్సి వచ్చినప్పుడు మొదట వందేమాతరాన్నే ఆలపించాలని స్పష్టం చేసింది. జాతీయ గేయం పాడటానికి సంబంధించి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తొలిసారిగా కొన్ని నిబంధనలను రూపొందించి జనవరి 28న ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాకం ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి అధికారిక కార్యక్రమాల్లో 3 నిమిషాల 10 సెకన్ల నిడివి గల వందేమాతరంలోని ఆరు చరణాలను పాడాలని ఆదేశించింది. జాతీయ గేయం పాడుతున్నప్పుడు సభలో ఉన్నవారంతా లేచి నిలబడాలని స్పష్టం చేసింది. జాతీయ గేయం అధికారిక చరణాలు పాడినా లేక ప్లేచేసి వినిపించినా ప్రేక్షకులు గౌరవార్థం నిలబడాలని కేంద్రం తెలిపింది. అయితే న్యూస్రీల్ లేదా డాక్యుమెంటరీలలో భాగంగా చలనచిత్రం మధ్యలో ఈ గేయం వస్తే ప్రేక్షకులు నిలబడాల్సిన అవసరం లేదని స్పష్టత ఇచ్చింది. పాఠశాలల్లో రోజువారీ కార్యకలాపాలను జాతీయ గేయంతోనే ప్రారంభించాలని సూచించింది. జాతీయ జెండా ఆవిష్కరణ, పరేడ్లు కాకుండా ఇతర సాంస్కృతిక లేదా అధికారిక వేడుకలు, ప్రభుత్వ కార్యక్రమాలకు రాష్ట్రపతి విచ్చేసినప్పుడు అధికారిక రూపంలోని వందేమాతరాన్ని సామూహికంగా పాడాలని తేల్చిచెప్పింది.



# మేం ఎవరినీ దూషించలేదు

ఎంపీలను రెచ్చగొట్టారనే రిజిజు ఆరోపణలను తిరస్కరించిన ప్రియాంక

న్యూఢిల్లీ : లోక్సభ స్పీకర్ ఛాంబర్లో జరిగిన ఘటనపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చేసిన ఆరోపణలను కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఖండించారు. తాను ఎవరినీ రెచ్చగొట్టలేదని, అలాగే దూషించలేదని స్పష్టం చేశారు. గురువారం పార్లమెంట్ ఆవరణంలో మాట్లాడుతూ ఈ మేరకు తెలిపారు. 'మేం ఎవరినీ దూషించలేదు. ఒకరిద్దరు ఎంపీలు ఆవేశంలో ఉన్నారు. వారు తమ భావాలను వ్యక్తం చేశారు. నేను వారిని రెచ్చగొట్టానని రిజిజు అన్నారు. ఇది అబద్ధం. నేను నిశ్శబ్దంగా కూర్చున్నా. చివరల్లో మాత్రమే శాంతియుతంగా కొన్ని విషయాలు చెప్పా' అని ప్రియాంక గాంధీ అన్నారు.
భారత్-యూఎస్ ఒప్పందంపై విమర్శ : భారత్- అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రియాంక గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ట్రేడ్ డీల వల్ల రైతులకు భారీ నష్టాన్ని కలిగిందని తెలిపారు. అందుకే గురువారం దేశవ్యాప్తంగా కార్మిక, రైతుల సంఘాలు సమ్మె చేస్తున్నారని చెప్పారు. ఆ సమ్మెకు తాము పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.
ఆ చర్యలు రాహుల్ను భయపెట్టలేవు : ప్రియాంక కాంగ్రెస్ నేత, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై తీసుకుంటున్న చర్యలపై గురించి ప్రియాంక గాంధీ మాట్లాడారు. రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్లు, కేసులు నమోదు చేస్తారని ఆరోపించారు. వారు ఏదైనా చేస్తారని, కానీ ఇవేవీ రాహుల్ గాంధీని భయపెట్టవని తెలిపారు. కాంగ్రెస్ ఎంపీల వీడియోను షేర్ చేసిన రిజిజు మరోవైపు లోక్సభ స్పీకర్ ఛాంబర్లోకి కాంగ్రెస్ ఎంపీ వెళ్లిన వీడియోను కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ఎక్స్లో షేర్ చేశారు. స్పీకర్ చాంబర్లోకి 20- 25 మంది కాంగ్రెస్ ఎంపీలు ప్రవేశించి ఆయనను దూషించారని ఆరోపించారు. ఇది ఒక కాంగ్రెస్ ఎంపీ తీసిన వీడియో అని చెప్పారు. తమ పార్టీ చర్చలను నమ్ముతుందని భౌతికంగా బెదిరించడాన్ని ఎప్పుడూ ప్రోత్సహించదని పేర్కొన్నారు.
'ప్రియాంక, కాంగ్రెస్ నేతలు అక్కడే ఉన్నారు'
కాంగ్రెస్ ఎంపీలు స్పీకర్ ఛాంబర్లోకి వెళ్లి దుర్భాషలాడారని బుధవారం కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ సహా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అక్కడే ఉండి ఎంపీలను రెచ్చగొట్టారని ఆరోపించారు. తాను కూడా అక్కడే ఉన్నానని, స్పీకర్ చాలా దయగల వ్యక్తి అని, లేకపోతే కఠిన చర్యలు తీసుకునేవారని చెప్పారు. తమ ఎంపీలు ఎవరితోనైనా వాదనకు దిగితే తమ నాయకుడు వారిని ఆపేవారని అన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు ఎంపీలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఎంపీలు స్పీకర్ నియమాలను కూడా పాటించలేదని పేర్కొన్నారు.
రాహుల్పై ప్రివిలేజ్ నోటీసు : అలాగే రాహుల్ గాంధీపై ప్రివిలేజ్ నోటీస్ ఇవ్వనున్నట్లు కిరణ్ రిజిజు తెలిపారు. లోక్సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై తప్పుడు, నిరాధారమైన ఆరోపణలు చేశారని విమర్శించారు. అలాగే సభను తప్పుదారి పట్టించినందుకు ఈ ప్రివిలేజ్ నోటీసు ఇస్తామని తెలిపారు. ఒక ఎంపీపై తీవ్రమైన ఆరోపణలు చేయాలని అనుకున్నప్పుడు ముందస్తు నోటీసు ఇవ్వాలని, కానీ రాహుల్ గాంధీ అలా చేయలేదని అన్నారు. అలాగే కేంద్ర బడ్జెట్పై చర్చ సందర్భంగా తన ప్రసంగం తర్వాత రాహుల్ సభ నుంచి వెళ్లిపోవడాన్ని రిజిజు తీవ్రంగా తప్పుపట్టారు.
'బడ్జెట్పై చర్చకు విపక్షనేత రాహుల్ ఎటువంటి ఉపయోగకరమైన సహకారం అందించలేదు. ఆయన కేవలం విచిత్రమైన ఆరోపణలు మాత్రమే చేశారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్పై సమాధానం ఇస్తారని రాహుల్కు నేను చెప్పాను. ఆ సమయంలో సభలో ఉండాలని ఆయన్ను కోరాను. తన ప్రసంగం అయిన వెంటనే రాహుల్ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఒక సభ్యుడు ప్రసంగం చేసిన వెంటనే సభ నుంచి బయటకు వెళ్లకూడదనే నియమం ఉంది' అని కిరణ్ రిజిజు అన్నారు.

# ప్రశాంతంగా రైతు, కార్మిక సంఘాలు సమ్మె



● కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన కర్షక, కార్మికులు సమ్మె
● మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాలు, భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ గురువారం దేశవ్యాప్తంగా రైతు, కార్మిక సంఘాలు సమ్మెను చేపట్టాయి. విద్యుత్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రవాణా, ఆరోగ్యం, విద్య, గ్యాస్, నీటి సరఫరా, మైనింగ్, గ్యాస్ పైప్ లైన్ వంటి రంగాలకు చెందిన కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొనగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.
ఇప్పుడైనా మోదీ వింటారా?
భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు వారి గొంతును ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని లోక్సభ ప్రతిపక్ష రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పుడైనా ప్రధాని నరేంద్ర మోదీ వింటారా? అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు. 'ఈ రోజు దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు, రైతులు తమ హక్కుల కోసం వీధుల్లోకి వచ్చి గొంతు విప్పి నిరసన తెలుపుతున్నారు. నాలుగు లేబర్ కోడ్స్ తమ హక్కులను బలహీనపరుస్తాయని కార్మికులు భయపడుతున్నారు. వాణిజ్య ఒప్పందాలు తమ జీవనోపాధిని దెబ్బతీస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచడం లేదా రద్దు చేయడం గ్రామాల చివరి ఆధారాన్ని లాక్కోవడమే. వారి భవిష్యత్తుపై నిర్ణయాలు తీసుకున్నప్పుడు వారి గొంతును పూర్తిగా విస్మరించారు. ప్రధాని మోదీ ఇప్పుడైనా వింటారా? లేక అలానే ఉంటారా? నేను కార్మికులు, రైతుల సమస్యలతో, వారి పోరాటంతో గట్టిగా నిలబడి ఉన్నా' అని రాహుల్ గాంధీ పోస్ట్లో రాసుకొచ్చారు.
దేశవ్యాప్తంగా సమ్మె : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాలు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూగా రైతు, కార్మిక సంఘాలు సమ్మెను చేపట్టాయి. ఈ సమ్మెలో పది కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. దీనికి సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేఎం) పూర్తి మద్దతు ప్రకటించింది. దేశవ్యాప్తంగా బ్యాంకులు మూతపడ్డాయి. సమ్మెలో సుమారు 30 కోట్లమంది కార్మికులు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. బ్యాంక్ యూనియన్లలో ఏఐబీఈఏ, ఏఐబీఓఏ, బీఈఎఫ్ఐలు సమ్మెలో పాల్గొంటుండగా మిగిలినవి మద్దతు తెలిపాయి. ప్రైవేటైజేషన్, విద్యుత్ సవరణ బిల్-2025, జాతీయ విద్యుత్ పాలసీ-2026ను వ్యతిరేకిస్తూ 27 లక్షల మంది విద్యుత్ ఉద్యోగులు సమ్మెకు దిగారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ, అవుట్ సోర్సింగ్ నిలిపివేత, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.
సమ్మెకు ప్రధాన కారణాలు : భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంతో పాటు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతు, కార్మిక సంఘాలు సమ్మె చేస్తున్నాయి. నాలుగు కొత్త కార్మిక కోడ్లను రద్దు చేయాలని, విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులను కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. అలాగే ఎంజీనరేగా స్కీమ్ను పునరుద్ధరించాలని కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు. ప్రైవేటీకరణను ఆపాలని, కార్పొరేట్ అనుకూల సంస్కరణలను తీసుకురావొచ్చని నిరసన వ్యక్తం చేస్తున్నారు.
ఆయా రాష్ట్రాల్లో సమ్మె ప్రభావం : కేరళలో సమ్మె వల్ల జనజీవనం స్తంభించింది. ప్రజా రవాణాకు ఆటంకం కలుగుతోంది. ఉద్యోగులు విధులకు రాకుంటే పనిచేయనట్లే పరిగణిస్తామని కేరళ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఒడిశాలోని భువనేశ్వర్లో వివిధ కార్మిక సంఘాలు ఆందోళనలు చేపట్టాయి. ర్యాలీలు నిర్వహించాయి. రోడ్లపై వెళుతున్న వాహనాలను ఆపి సమ్మెకు సహకరించాలని కార్మిక సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. హిమచాల్ ప్రదేశ్లోని ఆపిల్ రైతులు కూడా ఈ సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించారు. వారు దిల్లీ మార్చ్ను ప్రకటించారు. భారత్-అమెరికా సహా పలు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల ఆపిల్ దిగుమతి సుంకాలు తగ్గాయని, దీంతో హిమాచల్ ఆపిల్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. భారత ఆపిల్ రైతుల ప్రయోజనాలు కాపాడుతామని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ పలు మార్లు హామీ ఇచ్చారు.

# ఈ రోజు కోసమే జనం ఎదురు చూపులు

●ఓటు హక్కును వినియోగించుకున్న బీఎన్పీ చీఫ్ రహమాన్ ●ఓటు హక్కును వినియోగించుకుంటే, ఎలాంటి కుట్రనైనా తిప్పికొట్టవచ్చు' అని పిలుపు ●బీఎన్పీ అధికారంలోకి వస్తే మహిళా సాధికారతపై దృష్టి పెడతాం ●హసీనా పార్టీ అవామీ లీగ్ను ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం ● బంగ్లాదేశ్లో సార్వత్రిక ఎన్నికలపై బీఎన్పీ చీఫ్



ఢాకా: బంగ్లాదేశ్లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ వేళ తదుపరి ప్రధాని అయ్యే అవకాశం ఉందని భావిస్తున్న బీఎన్పీ ఛైర్మన్, మాజీ ప్రధాని ఖలిదా జియా కుమారుడు తారిఖ్ రహమాన్ ఢాకాలో ఓటు వేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కీలక కామెంట్స్ చేశారు. ఈ రోజు కోసం బంగ్లాదేశ్ ప్రజలు పదేళ్లుగా ఎదురుచూశారని అన్నారు.
'ఈ రోజు రాజ్యాంగబద్ధమైన నా ఓటు హక్కును వినియోగించుకున్నా. పదేళ్లకు పైగా బంగ్లాదేశ్ ప్రజలు ఈ రోజు కోసం ఎదురుచూశారు. గత రాత్రి కొన్ని ప్రాంతాల నుంచి కొన్ని అవాంఛనీయ ఘటనలు జరిగినట్లు నివేదికలు వచ్చాయి. అవి ఊహించనివి. పరిస్థితిని అదుపులోకి తీసుకురాడానికి చట్టాన్ని అమలు చేసే సంస్థలు కఠినంగా వ్యవహరిస్తాయని నమ్ముతున్నా. దేశవ్యాప్తంగా ప్రజలు బయటకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకుంటే, ఎలాంటి కుట్రనైనా తిప్పికొట్టవచ్చు' అని రహమాన్ తెలిపారు.
మహిళా సాధికారతపై హామీ : బీఎన్పీ అధికారంలోకి వస్తే మహిళా సాధికారతపై దృష్టి పెడతామని రహమాన్ స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ జనాభాలో సగం మంది మహిళలే ఉన్నారని, వారిని వెనక్కి వదిలేసి దేశం ముందుకు సాగలేదని అన్నారు. అందుకే తమ మేనిఫెస్టో మహిళా సాధికారిత ప్రధాన అంశామని పేర్కొన్నారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే మొదటి రోజు నుంచి ఈ దిశగా పని చేయడం ప్రారంభిస్తామని రహమాన్ వివరించారు. పోలింగ్కు ముందు అందరూ ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలని ఫేస్బుక్లో పోస్ట్ చేశారు. ఇక గతంలో జరిగిన బంగ్లాదేశ్ ఎన్నికల్లో పోటీ చేయకుండా బీఎన్పీని నిషేధించారు.
ఓటు వేసిన యూనస్, షఫీకుర్ రహమాన్ : బీఎన్పీ ప్రధాన ప్రత్యర్థిగా పోటీ చేస్తున్న జమాతే-ఎ-ఇస్లామీ పార్టీ అధినేత షఫీకుర్ రహమాన్ కూడా ఢాకాలోని మోనిపుర్ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఎన్నికలు పారదర్శకంగా జరిగితే ఫలితాన్ని తాము స్వాగతిస్తామని ఆయన చెప్పారు. ఇక బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారు యూనస్ కూడా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఢాకాలోని గుల్షన్ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు.

# అధికారంలో వాటా కుదరదు

● తమిళనాడు కు అలాంటి స్థితి సూట్ అవ్వదు'
● కాంగ్రెస్ డిమాండ్పై సీఎం స్టాలిన్ క్లారిటీ
● కాంగ్రెస్ షేర్ ఇన్ పవర్ డిమాండ్పై మొదటిసారి స్పందించిన సీఎం ● కూటమిని చీల్చేందుకు జరుగుతున్న కుట్రగా స్టాలిన్ వ్యాఖ్యలు ● బడ్జెట్లో తమిళనాడుకు అన్యాయమంటూ కేంద్రంపై తీవ్ర విమర్శలు



చెన్నై: తమిళనాడు రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వాటా డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, డీఎంకే పార్టీ అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ మొదటిసారి స్పష్టమైన ప్రకటన చేశారు. తమిళనాడులో అధికార భాగస్వామ్యం అనే వాదనకు చోటు లేదని ఆయన తేల్చిచెప్పారు. ఇది కూటమిని బలహీనపరచే ప్రయత్నమని పేర్కొన్నారు.
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ డీఎంకే-- కాంగ్రెస్ కూటమిలో సీట్ల పంపకం, అధికార భాగస్వామ్యం అంశాలపై చర్చలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎక్కువ సీట్లు ఇవ్వాలని కోరడంతో పాటు, ఎన్నికల తర్వాత ప్రభుత్వంలో కూడా తమకు వాటా ఇవ్వాలనే ప్రధాన డిమాండ్ను ముందుకు తెచ్చింది. అయితే ఇప్పటివరకు డీఎంకే నుంచి అధికారిక స్పందన లేకపోవడంతో కూటమి భవిష్యత్తుపై అనుమానాలు వ్యక్తమయ్యాయి.
అది కాంగ్రెస్కు బాగా తెలుసు: స్టాలిన్ ఈ నేపథ్యంలో చెన్నైలో ఓ ఆంగ్ల పత్రిక నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం స్టాలిన్ ఈ అంశంపై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ షేర్ ఇన్ పవర్ నినాదంపై మోడరేటర్ అడిగిన ప్రశ్నకు ఆయన స్పష్టంగా స్పందించారు. "అధికారంలో వాటా అనే వాదన తమిళనాడుకు సరిపోదు. ఇది డీఎంకేకి కూడా తెలుసు, కాంగ్రెస్కూ తెలుసు. మధ్యలో ఉన్న కొందరు కూటమిని చీల్చేందుకు చేస్తున్న కుట్రే ఈ ప్రచారం" అని స్టాలిన్ పేర్కొన్నారు.
అవగాహనతోనే ముందుకు!
తమిళనాడు రాజకీయాల స్వభావాన్ని గుర్తుచేస్తూ, "మా రాష్ట్రం ఎప్పటినుంచో స్వయంప్రతిపత్తి, కేంద్రంలో సమాఖ్య వ్యవస్థ అనే సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తోంది. ఇక్కడ అధికార భాగస్వామ్యం అనే భావనకు స్థానం లేదు. కూటమిలోని మిత్రపక్షాలన్నీ దీన్ని అంగీకరించాయి" అని ఆయన స్పష్టం చేశారు. కూటమిలో అంతర్గత విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని ఖండిస్తూ, "డీఎంకే కూటమిలో ఎలాంటి సమస్యలు లేవు. అవగాహనతోనే ముందుకు సాగుతున్నాం. కాంగ్రెస్తో కలిసి కూటమిగా ఎన్నికలను ఎదుర్కొంటాం" అని సీఎం చెప్పారు.
బడ్జెట్లో సున్నా- బీజేపీకి ఎన్నికల్లో సున్నా : అదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై కూడా స్టాలిన్ తీవ్ర విమర్శలు చేశారు. తాజా కేంద్ర బడ్జెట్లో తమిళనాడుకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. "తమిళనాడుకు కేంద్ర బడ్జెట్లో సున్నా ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో అదే సున్నాను జాతీయ ప్రజాస్వామ్య కూటమికి ప్రజలు ఇస్తారు" అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర హక్కులను దెబ్బతీసే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని, గవర్నర్ వ్యవస్థను రాజకీయంగా ఉపయోగించుకుంటోందని ఆయన ఆరోపించారు.
అవినీతి మచ్చలున్న వారిని కలుపుకుంటున్న బీజేపీ!
"తమిళనాడును రాజకీయంగా బలహీనపరచడానికి కేంద్ర ప్రభుత్వం గవర్నర్ను ఉపయోగిస్తోంది. బీజేపీ అవినీతి మచ్చలున్న వారిని కలుపుకుని డబుల్ ఇంజిన్ పేరిట ప్రచారం చేస్తోంది" అని విమర్శించారు. బీజేపీ రాజకీయాలపై తీవ్రంగా స్పందిస్తూ, "వారు ద్వేషాన్ని పెంచాలని చూస్తున్నారు. ప్రజల్లో విభేదాలు సృష్టించి లాభపడాలని చూస్తున్నారు. ప్రజాస్వామ్య విలువలను నాశనం చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు" అని స్టాలిన్ అన్నారు.
ఉదాహరణగా అసోంను ప్రస్తావిస్తూ, "అసోంలో ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. అక్కడ బీజేపీ విడుదల చేసిన ఓ వీడియోలో ముఖ్యమంత్రి తుపాకీతో ఒక ప్రత్యేక వర్గాన్ని లక్ష్యంగా చేసుకున్న దృశ్యాలు చూపించారు. అలాంటి దృశ్యాలు చేయడానికి వాళ్లకు ధైర్యం ఎక్కడి నుంచి వస్తోంది? ప్రజాస్వామ్య భారతదేశంలో ఇవన్నీ జరుగుతాయని ఎవరైనా ఊహించారా?" అని ప్రశ్నించారు. ఇలాంటి రాజకీయాలు దేశానికి ప్రమాదకరమని హెచ్చరిస్తూ, "వారికి రెండు ఆయుధాలు మాత్రమే ఉన్నాయి. ఒకటి బానిసత్వం, మరొకటి అపవాదులు. వీటితో ప్రజాస్వామ్యాన్ని కూల్చాలని చూస్తున్నారు. దేశంలోని ప్రజాస్వామ్య శక్తులు దీనికి తావివ్వకూడదు" అని పిలుపునిచ్చారు. తమిళనాడుకు రావాల్సిన నిధులు, హక్కులు సాధించేందుకు తమ ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేసిన స్టాలిన్, న్యాయం తప్పక సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ఆ తెల్లోడు ఎవరు?

●మనకు ఆదేశాలెందుకు ఇస్తున్నాడు
●మోదీ సర్కార్ మౌనమెందుకు? ●భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై ఎంఐఎం ఎంపి ఒవైసీ తీవ్ర విమర్శలు
● రష్యా చమురు కొనుగోళ్ల విషయంపై వాళ్లు ఆదేశాలు ఇస్తే పాటిస్తారా? అంటూ ఫైర్



న్యూఢిల్లీ : భారత్- అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా తప్పుబట్టారు. రష్యా నుంచి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చమురు కొనుగోళ్లు చేస్తే భారత్పై అమెరికా 25 శాతం సుంకం విధిస్తామని చెప్పాడాన్ని విమర్శించారు. ఇది భారత సార్వభౌమత్వాన్ని అగౌరవపరచడమేనని అన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం కూడా మౌనంగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం లోక్సభలో మాట్లాడుతూ ఈ మేరకు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ట్రంప్ ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై సంతకం చేశారు. అందులో భారత్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రష్యా చమురు కొంటే 25 శాతం సుంకం విధిస్తామని అని ఉంది. అక్కడ కూర్చుని మనకు ఆదేశాలు ఇవ్వడానికి ఈ తెల్లోడు ఎవరు? దీని కోసమేనా దేశం స్వాతంత్ర్యం సాధించింది? మనకు కావాల్సిన దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తాం. ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? ఆ తెల్లోడు ముందుక మనం ఎందుకు మనల్ని తగ్గించుకుంటున్నాం. మన ఆత్మగౌరవం ఏమైంది?' అంటూ ఒవైసీ ప్రశ్నల వర్షం కురిపించారు.
ఈయూ ఒప్పందంపై ఆందోళన :యూరోపియన్ యూనియన్తో కుదిరిన స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంపై ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. 'ఈయూ ఒప్పందంతో మన పీఎల్ఐ(ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్) పథకం దెబ్బతింటుంది. మీరు మెడికల్ పరికరాలు, అధునాతన యంత్రాలపై సుంకాలు తగ్గించారు. అమెరికా పారిశ్రామిక వస్తువులు భారీగా వస్తే దేశంలో పరిశ్రమల క్షీణత తగ్గే ప్రమాదం ఉంది. మనం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమా? లేదా బలవంతపు కొనుగోలు ఆర్డర్పై సంతకం చేస్తున్నామా?' అని ఒవైసీ ప్రశ్నించారు.
వస్త్ర రంగంపై ప్రభావం వాణిజ్య ఒప్పందం వల్ల ప్రత్యేకంగా వస్త్ర రంగంపై ప్రభావం పడుతుందని ఒవైసీ హెచ్చరించారు.




### ఏ -1 కాన్ క్లేవ్‌లో ఆకట్టుకున్న ఏపీ విద్యా సంస్కరణలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఢిల్లీ వేదికగా జరుగుతున్న ప్రతిష్టాత్మక ఏ -1 కాన్ క్లేవ్ లో ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్ విశేష ఆకర్షణగా నిలిచింది. గురువారం కేంద్ర విద్యా శాఖ, నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ స్టాల్‌ను సందర్శించి రాష్ట్రంలో అమలవుతున్న విద్యా సంస్కరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయ్ రామరాజు రాష్ట్రంలో చేపట్టిన విద్యా మార్పులు, డిజిటల్ బోధన విధానాలు, సాంకేతిక ఆధారిత అభ్యాస విధానాలపై సమగ్ర వివరణ ఇచ్చారు. సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో విద్యా ప్రమాణాల పెంపు, అభ్యాస ఫలితాల మెరుగుదలపై వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఏఎల్ ల్యాబ్స్, మధ్యాహ్న భోజన పథకం, క్లిక్కర్ విధానం, గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం, చాట్‌బాట్ సేవలు, ఏఐ ఆధారిత ముఖ గుర్తింపు వ్యవస్థ వంటి వినూత్న కార్యక్రమాలు స్టాల్‌లో ప్రదర్శించబడ్డాయి. విద్యా రంగంలో సాంకేతికతను సమర్థంగా వినియోగిస్తూ అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తున్న విధానాన్ని చూసి కేంద్ర మంత్రి అభినందించారు. పలు రాష్ట్రాల నుంచి వచ్చిన అధికారులు, ప్రతినిధులు కూడా స్టాల్‌ను సందర్శించి ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న విద్యా సంస్కరణలను, వాటిని ఏఐతో అనుసంధానించిన విధానాన్ని ఆసక్తిగా పరిశీలించారు. రాష్ట్రం చేపట్టిన కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ త్వరలో ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించనున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రికి విద్యా సంస్కరణలను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయ్ రామరాజు, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి. శ్రీనివాసరావు లు వివరించారు.

### బాలకృష్ణకు శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే, నటులు నందమూరి బాలకృష్ణని పలువురు ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా బాలయ్య బాబుతో గడిపిన ఈ సమయం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని, ప్రజా సమస్యలపై పోరాటంలో ఆయన చూపే చొరవ, ధైర్యం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. బాలకృష్ణను కలిసిన వారిలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### మహిళలను అవమానించడంలో

## బ్రాండ్ అంబాసిడర్ వైసీపీ

- సభ్య సమాజం తలదించుకునేలా అంబటి తీరు
- వైసీపీ నేతలకు దమ్ముంటే ప్రజా సమస్యలపై చర్చకు రావాలి

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



అమరావతి : మహిళలను అసభ్య పదజాలంతో దూషించడం, సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేయడం, కూటమి నేతలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలతో దాడులు చేయడమే వైసీపీ అజెండాగా మారింది. యథా లీడర్- తథా క్యాడర్ అన్నట్టు వైసీపీ తీరుంది. వైసీపీ మూక రప్పా రప్పా రాజకీయాలు, తగ్గేదేలే అంటూ డైలాగులన్నీ జగన్ రెడ్డి డైరెక్షన్ లోనే జరుగుతున్నాయి. జైలుకు వెళ్లినా అంబటి రాంబాబు బుద్ధి మారలేదు. సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్నాడు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించలేని వైసీపీ నేతలు తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఎంతటి నీచానికైనా దిగజారుగుతున్నారు. గడిచిన ఐదేళ్లలో మహిళల గురించి దారుణంగా మాట్లాడిన వారికి పదవులు కట్టబెట్టిన సంస్కృతి జగన్ రెడ్డిది. ప్రజలు ఛీ కొట్టి 11 సీట్లకే పరిమితం చేసినా బుద్ధి రాలేదు. ఏమాత్రం హుందాతనం అనేది లేకుండా చిల్లర రాజకీయాలు, దిగజారుడు మాటలు మాట్లాడుతున్న వైసీపీ నేతలు సమాజానికి ఏం సందేశం ఇస్తున్నట్టు? వైసీపీ ఆటలు సాగవు. ప్రజాస్వామ్యానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు. న్యాయబద్ధంగా కఠిన చర్యలు తీసుకుంటుంది. లిప్రశాంతి రెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే.

## మద్యం స్కామ్‌కు రాజ్ కెసిరెడ్డినే ఆర్కిటెక్ట్

- మరికొంతకాలం జైల్లో ఉండనీయండి
- కెసిరెడ్డికి రెగ్యులర్ బెయిల్ ఇచ్చేది లేదన్న సుప్రీం
- రాజ్ కెసిరెడ్డి పిటిషన్‌ను డిస్మిస్‌కు సిద్ధమైన ధర్మాసనం



న్యూఢిల్లీ : ఏపీ మద్యం కుంభకోణం కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మొత్తం వ్యవహారానికి ఆర్కిటెక్ట్ రాజ్ కెసిరెడ్డి అని సుప్రీంకోర్టు పేర్కొంది. ఏపీ మద్యం కుంభకోణం చాలా పెద్దదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. అధికారులు కుమ్మక్కు కాకపోతే ఇలాంటి పెద్ద స్కామ్‌లు జరగవని, కుమ్మక్కైన అధికారులను అరెస్టు చేయకపోవడం దురదృష్టకరమని సీజేఐ అన్నారు.కెసిరెడ్డి తరఫు న్యాయవాది వాదిస్తూ కెసిరెడ్డి ప్రభుత్వానికి సలహాదారు మాత్రమేనని అన్నారు. ఈ వాదనలను సీజేఐ ధర్మాసనం తోసిపుచ్చింది. కెసిరెడ్డి సలహాదారు కాదని, మొత్తం స్కామ్‌కు ఆయనే ఆర్కిటెక్ట్ అని ధర్మాసనం పేర్కొంది. పదవిలో ఉన్నవారి అండ లేకుంటే అధికారులు ఇలా చేయలేదని, ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రదారుడు రాజ్‌కెసిరెడ్డేనని ధర్మాసనం తేల్చి చెప్పింది.బెయిల్ పిటిషన్ డిస్మిస్: ఇప్పటికే 10 నెలలుగా కెసిరెడ్డి జైలులో ఉన్నారని, సప్లిమెంటరీ ఛార్జిషీట్లు కూడా దాఖలు చేశామని ఆయన తరఫు న్యాయవాది తెలపగా, ఏం కాదు మరికొంతకాలం జైలులో ఉండనీయండని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కెసిరెడ్డికి రెగ్యులర్ బెయిల్ ఇచ్చేది లేదంటూ రాజ్ కెసిరెడ్డి పిటిషన్‌ను డిస్మిస్ చేసేందుకు సీజేఐ ధర్మాసనం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని రాజ్ కెసిరెడ్డి తరపు న్యాయవాది తెలిపారు. దీంతో రాజ్ కెసిరెడ్డి పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి ధర్మాసనం అనుమతించింది.అన్నీ తానై కుంభకోణం: వైఎస్సార్సీపీ సర్కార్లో జరిగిన మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరఫున అన్ని తానై కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (రాజ్ కెసిరెడ్డి) కీలక పాత్రధారిగా వ్యవహరించారు. 2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితో కలిసి పని చేసిన ఆయన వైఎస్సార్సీపీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఐటీ సలహాదారుగా నియమితులయ్యారు.

# కొలికి పూడికి పల్లా ఫైనల్ వార్నింగ్

- వరుస వివాదాల్లో తిరువూరు ఎమ్మెల్యే
- అసెంబ్లీ లాబీ వేదికగా మంతనాలు
- ఇక సహించేది లేదని హెచ్చరిక



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు పార్టీ అధిష్టానం మరోసారి సీరియస్ హెచ్చరిక జారీ చేసింది. ఇకపై పార్టీ క్రమశిక్షణ దాటి ప్రవర్తిస్తే సహించబోమని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల వరుస వివాదాల్లో చిక్కుకోవడం, సొంత పార్టీ నేతలపైనే బహిరంగ వ్యాఖ్యలు చేయడం వంటి పరిణామాలతో అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఏపీ అసెంబ్లీ లాబీల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, కొలికపూడితో ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలిసింది. అధినేత చంద్రబాబు ఆదేశాలతోనే ఈ చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ లేకపోతే వ్యక్తిగతంగా ఎవరికీ గుర్తింపు ఉండదని, క్రమశిక్షణ దాటి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. ఎన్నిసార్లు సూచనలు ఇచ్చినా మార్పు లేకపోతే పార్టీ కూడా కఠిన నిర్ణయాలు తీసుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించినట్లు తెలిసింది. కొంతకాలంగా కొలికపూడి శ్రీనివాసరావు సొంత పార్టీ నేతలపైనే విమర్శలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. ముఖ్యంగా విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై ఎన్నికల టికెట్ కోసం డబ్బులు వసూలు చేశారంటూ చేసిన ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి. అలాగే వాట్సాప్ స్టేటస్‌ల ద్వారా కూడా పార్టీ నేతలను లక్ష్యంగా చేసుకోవడం అధిష్టానానికి అసంతృప్తిని కలిగించింది. ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా ఆయన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఒకసారి అధిష్టానం పిలిచి మాట్లాడి హెచ్చరించినప్పటికీ ఆయన తీరు మారలేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. గత ఏడాది మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమానాశ్రయంలో కలవడం కూడా అప్పట్లో చర్చనీయాంశమైంది. అయితే అది కేవలం మర్యాదపూర్వక పలకరింపే తప్ప రాజకీయ ఉద్దేశ్యం లేదని కొలికపూడి వివరణ ఇచ్చారు. అమరావతి ఉద్యమ సమయంలో చురుకైన పాత్ర పోషించి మంచి గుర్తింపు తెచ్చుకున్న కొలికపూడికి 2024 ఎన్నికల్లో తిరువూరు అసెంబ్లీ టికెట్ లభించింది. ఆ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. అయితే ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత వరుస వివాదాలు ఆయనను వెంటాడుతున్నాయి. సొంత పార్టీ నేతలపై బహిరంగ ఆరోపణలు చేయడం, సోషల్ మీడియా వేదికగా అసంతృప్తిని వ్యక్తం చేయడం వంటి చర్యలు పార్టీ ఇమేజ్‌కు నష్టం కలిగిస్తున్నాయని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పల్లా శ్రీనివాస్ ఇచ్చిన తాజా హెచ్చరికను 'ఫైనల్ వార్నింగ్'గా భావిస్తున్నారు. దీనిపై స్పందించిన కొలికపూడి తన అనుభవరాహిత్యంతో కొన్ని పొరపాట్లు జరిగి ఉండవచ్చని, సీనియర్ నేతల మార్గదర్శకత్వంలో ఇకపై జాగ్రత్తగా వ్యవహరిస్తానని చెప్పినట్లు తెలిసింది. ఇకపై ఆయన వ్యవహారశైలి ఎలా ఉంటుందన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



# వైఎస్సార్ ఆశయాల నుంచే కరువు పని పుట్టింది

**ప్రజల కోసం అనేక పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్ ది : ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పనిచేసిన సమయంలో ప్రజల కోసం అనేక పథకాలు అమలు చేశారని సభలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి తెలిపారు.నెల్లూరు జిల్లా మునుబోలు మండలం అక్కంపేట గ్రామంలో నిర్వహించిన మన్రేగా పరిరక్షణ సభలో ఆమెపాల్గొన్నారు. జిల్లాకు చేరుకున్న ఆమె, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని ప్రజలను కోరారు. యాత్రలో భాగంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందని, ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని ఆమె పేర్కొన్నారు. ఉచిత విద్యుత్‌తో వ్యవసాయం పండుగలా మారిందని, ఆరోగ్యశ్రీ పేదలకు సంజీవనిలా నిలిచిందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా కోట్లాది మంది ఉన్నత విద్యను పూర్తిచేసుకుని ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. వైఎస్సార్ ఆశయాల నుంచే కరువు పని పుట్టిందని, 2006లో ఉపాధి హామీ పథకం రాష్ట్రంలో ప్రారంభమై గ్రామీణాభివృద్ధికి దోహదపడిందని గుర్తుచేశారు. ఆ సమయంలో రాష్ట్రంలో 1.10 కోట్ల జాబ్ కార్డులు ఉండేవని, కరువు పనితో వలసలు తగ్గాయని చెప్పారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తోందని ఆమె ఆరోపించారు. చట్టంలో మార్పులు చేసి గ్రామసభల అధికారాలను తగ్గించారని, పని హక్కును కేంద్రం ఆధీనంలోకి తీసుకువచ్చారని విమర్శించారు. ఉపాధి హామీ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని, శ్రామికులను లేబర్ సప్లై విధానంలో పంపించేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కొత్త చట్టం వల్ల రాష్ట్రానికి ఏడాదికి ఐదువేల కోట్ల రూపాయల భారం పడుతుందని, ఇప్పటికే భారీ అప్పుల్లో ఉన్న రాష్ట్రానికి ఇది మరింత భారమవుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు మద్దతు ఇస్తున్నాయని, దీనివల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని షర్మిలా విమర్శించారు. మన్రేగా చట్ట పరిరక్షణ కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని, ప్రజలు పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మార్పు రావాలంటే కాంగ్రెస్‌కు మద్దతు అవసరమని, కేంద్రం మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి సువర్ణ అధ్యాయం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మన్రేగా పునరుద్ధరణ జరిగే వరకు పోరాటం ఆగదని ఆమె స్పష్టం చేశారు.



# ఆంధ్రప్రదేశ్‌లో 'హ్యాపీ సండే' ప్రారంభం

- నగరాల్లో సమాజ ఆధారిత సంతోష ఉద్యమానికి శ్రీకారం
- ప్రతీనెలా రెండు, నాలుగు ఆదివారాల్లో ఉదయం, సాయంత్రం కార్యక్రమాలు
- ఈనెల 22 నుంచి ప్రారంభం
- ఉత్తర్వులు జారీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో "హ్యాపీ సండే – సమాజ ఆధారిత పట్టణ సంతోషం మరియు పరిసరాల భాగస్వామ్య ఉద్యమం"ను ప్రారంభించనున్నది. పౌరుల భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇస్తూ, నగర జీవన నాణ్యతను మెరుగుపర్చే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛంద, సమాజ ఆధారిత ప్రజా ఉద్యమంగా అమలు చేయడానికి గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం పౌరుల ఆనందం, భావోద్వేగ ఆరోగ్యం, శారీరక చురుకుదనం, సామాజిక ఐక్యత మరియు పౌర గర్వాన్ని పెంపొందించడం. ప్రజలు తమ పరిసరాల్లోనే ఒకచోట చేరి పరస్పర సహకారంతో కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలు కల్పించడం దీని ముఖ్య లక్ష్యం. వీధులు, పార్కులు మరియు ఇతర ప్రజా స్థలాలను కుటుంబాలు, పిల్లలు, యువత, వృద్ధులు కలిసి మెలిసి భాగస్వామ్యం చేసుకునే సామాహిక వేదికలుగా మలచడం ఈ ఉద్యమం లక్ష్యంగా పెట్టుకుంది. నివాసుల సంక్షేమ సంఘాలు, అపార్ట్‌మెంట్ సంఘాలు, స్థానిక సమాజ సంఘాలు ఈ కార్యక్రమానికి ప్రధాన నిర్వాహకులుగా వ్యవహరించనున్నాయి. ప్రతి నెల రెండో మరియు నాల్గవ ఆదివారాల్లో ఉదయం వేళల్లో రెండు నుండి మూడు గంటల పాటు ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఆరోగ్య సాధన కార్యక్రమాలు, క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సృజనాత్మక సమావేశాలు, పాఠశాల తరహా చర్చావేదికలు, పర్యావరణ కార్యక్రమాలు మరియు సమాజ పరస్పర కార్యక్రమాలు నిర్వహించవచ్చు. పాల్గొనడం పూర్తిగా స్వచ్ఛందం, ఉచితం మరియు వాణిజ్య రహితం. వయస్సు, వర్గం భేదం లేకుండా ప్రతి పౌరుడు పాల్గొనేలా ఇది రూపకల్పన చేయబడింది. పట్టణ స్థానిక సంస్థలు కేవలం సహాయకులుగా వ్యవహరిస్తాయి. అవసరమైన సందర్భాల్లో ప్రజా స్థలాల తాత్కాలిక వినియోగానికి అనుమతి ఇవ్వడం, భద్రతా మరియు ట్రాఫిక్ ఏర్పాట్లు సమన్వయం చేయడం, లభ్యత మేరకు కనిష్ట లాజిస్టిక్ సహాయం అందించడం మాత్రమే వాటి బాధ్యతగా ఉంటుంది. అధిక పరిపాలనా జోక్యం లేకుండా, సమాజ ఆధారిత ప్రజా ఉద్యమంగా ఇది అభివృద్ధి చెందేలా నిర్మాణం చేయబడింది.ప్రజలకే ప్రాధాన్యం ఇచ్చే పట్టణాల నిర్మాణం ద్వారా మౌలిక వసతుల అభివృద్ధితో పాటు సామాజిక సంబంధాలు, పౌర గర్వం, సమాజ సంక్షేమం బలోపేతం కావాలని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. ప్రజలే పట్టణాల అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ దృక్పథాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది. మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ పట్టణాల అసలైన బలం సమాజాల్లోనే ఉందని పేర్కొన్నారు. హ్యాపీ సండే ప్రజల మధ్య సంబంధాలను పునరుద్ధరించి, ప్రజా స్థలాలను సానుకూల సామాజిక పరస్పర చర్యల కేంద్రాలుగా మార్చే పౌర ఉద్యమమని తెలిపారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడం సమాజ నాయకత్వం మరియు చురుకైన భాగస్వామ్యంపై ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఈ కార్యక్రమం భాగస్వామ్య పట్టణ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని తెలిపారు. ప్రజలను ఇళ్ల నుంచి బయటకు తీసుకువచ్చి సామూహిక వేదికలపై కలిపి, ఐక్యత, ఆరోగ్యం, ఆనందాన్ని పెంపొందించడమే లక్ష్యమన్నారు. సమాజాలే నగరాల నిర్మాణంలో భాగస్వాములవ్వగలవని ఈ ఉద్యమం చూపిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఉద్యమం క్రమంగా స్థిరమైన పౌర సంప్రదాయంగా మారి పరిసర సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించి, ప్రజా స్థలాల పట్ల సామాహిక బాధ్యతను పెంపొందిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఫిబ్రవరి 22, 2026 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. అమలు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ పరిపాలన కమిషనర్ మరియు డైరెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# వరద కాలువ పునరుద్ధరణకు శ్రీకారం

- రైట్ ఆర్మ్ డ్రెయిన్ డ్రెడ్జింగ్‌కు రూ.26.50 కోట్లు
- 75 వేల ఎకరాలకు తొలగనున్న వరద ముప్పు
- ఎమ్మెల్యే ఏలూరి కృషితో ప్రభుత్వం ఆమోదం





ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : కృష్ణా డెల్టా పరిధిలోని రోంపేరు వరద కాలువ పునరుద్ధరణ కు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి ఫలించింది. బాపట్ల జిల్లాలో రోంపేరు వరద కాలువ పునరుద్ధరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రోంపేరు రైట్ ఆర్మ్ డ్రెయిన్‌ను కిలోమీటరు 30.450 నుంచి 37.600 వరకు సుమారు 6.500 కిలోమీటర్ల మేర డ్రెడ్జింగ్ చేయడానికి రూ.26.50 కోట్ల పరిపాలనా అనుమతిని మంజూరు చేసింది. జలవనరుల శాఖ (ప్రాజెక్ట్స్-×2) జారీ చేసిన జీఓ ఆర్‌టీ నెం.59 ద్వారా ఈ ఆమోదం లభించింది. ప్రభుత్వ అనుమతితో పర్చూరు,బాపట్ల, చీరాల మూడు నియోజకవర్గాల పరిధిలో 75 వేల ఎకరాలకు ముంపు సమస్య తీరనుంది.దీర్ఘకాలంగా సిల్ట్ పేరుకుపోవడంతో డ్రెయిన్‌లో నీటి ప్రవాహం మందగించి వరద ముప్పు పెరిగింది. ఫలితంగా పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రతిపాదిత డ్రెడ్జింగ్ పనులు పూర్తయితే నీటి ప్రవాహ సామర్థ్యం గణనీయంగా పెరిగి వరద ఉధృతి తగ్గనుంది. సుమారు 75 వేల ఎకరాలకు ముంపు ముప్పు తగ్గి, చిన్నగంజాం, పర్చూరు, మార్టూరు,యద్దనపూడి, ఇంకొల్లు ,కారంచేడు, చీరాల, వేటపాలెం, బాపట్ల మండలాల పరిధిలో పంట పొలాలకు రక్షణ కవచంగా నిలవనుంది. మొత్తం 7.500 కిలోమీటర్ల మేర ఆధునికీకరణ పనులు చేపట్టే దిశగా చర్యలు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. ఈ నిధుల మంజూరులో పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషి కీలకమని అధికార వర్గాలు పేర్కొన్నాయి. రోంపేరు డ్రెయిన్ సమస్యపై పలుమార్లు ఉన్నతాధికారులతో సమావేశమై రైతుల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు అధికారులు తెలిపారు. కృష్ణా డెల్టా పరిధిలో కాల్వలు, డ్రెయిన్‌ల పునరుద్ధరణ అత్యవసరమని వివరిస్తూ సమగ్ర ప్రతిపాదనలు అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితంగా డెల్టా ప్రాంత పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు వెల్లడించారు. సాగునీటి వసతుల బలోపేతంతో వ్యవసాయ రంగానికి బలమైన పునాది వేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. డెల్టా ప్రాంతంలో కాల్వల పునరుద్ధరణ, డ్రెయిన్‌ల శుద్ధీకరణ పనులు దశలవారీగా చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. రోంపేరు డ్రెడ్జింగ్ ఆ దిశగా కీలక అడుగుగా నిలుస్తోంది.నిధుల మంజూరుతో పర్చూరు, చీరాల పరిసర ప్రాంత రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. సాగునీటి సమస్యలు తగ్గి పంటల దిగుబడి పెరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సవాళ్లు-ప్రతిసవాళ్లతో దద్దరిల్లిన మండలి

- గవర్నర్ ప్రసంగంపై వాడీవేడి చర్చ
- ధన్యవాదాలు తెలిపే తీర్మానం బలపరుస్తూ మాట్లాడిన టీడీపీ ఎమ్మెల్సీలు
- గవర్నర్‌పై దాడి చేసేందుకు వైసీపీ ప్రయత్నించడం క్షమించరాని చర్య అని అగ్రహం



అమరావతి : గవర్నర్ ప్రసంగంపై ధన్యాదాలు తెలిపే తీర్మానంపై శాసన మండలిలో అధికార, విపక్షాల మధ్య వాడీ వేడీ చర్చ జరిగింది. పరస్పరం సవాళ్లు ప్రతిసవాళ్లతో సభ దద్దరిల్లింది. గవర్నర్ ప్రసంగంలోని అంశాలపై వైఎస్సార్సీపీ సభ్యులు విమర్శలు చేయగా ఆరోపణలను అధికారపార్టీ సభ్యులు దీటుగా తిప్పి కొట్టారు. ఆరోపణలు నిరూపించేందుకు తాము సిద్ధమని వైఎస్సార్సీపీ సభ్యులు సవాల్ విసరగా, దమ్ముంటే నిరూపించాలని దీనికి తాముసైతం సిద్ధమని అధికారపార్టీ నేతలు ప్రతిసవాల్ విసిరారు.ప్రశ్నోత్తరాల అనంతరం శాసన మండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మండలి ఛైర్మన్ కొయ్యె మోషేను రాజు చర్చ చేపట్టారు. తొలుత ప్రసంగించిన ప్రభుత్వ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన చేస్తోందని గవర్నర్ ప్రసంగంలోనూ ఇది ప్రస్ఫుటమైందని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల సాధన, పెట్టుబడుల సాధన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించి దాడులు నిత్యకృత్యంగా చేశారని.వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు వేధింపులకు పాల్పడేవారని ఇంకా దళితులను చంపి డోర్ డెలివరీ చేసే వారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో ల్యాండ్, శాండ్, మైనింగ్ మాఫియాలు విచ్చలవిడిగా చెలరేగాయని అన్నారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక శాంతి భద్రతలను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక సాయం చేస్తున్నామని, అమరావతిని గత ప్రభుత్వం నిర్వీర్యం చేయగా కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధి చేస్తోందన్నారు.కనీసం లాయర్నూ నియమించలేదు: కూటమి ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధి సంక్షేమాన్ని గవర్నర్ ప్రసంగంలో స్పష్టంగా తెలియజేశారని, గవర్నర్పై దాడి చేయాలని వైఎస్సార్సీపీ సభ్యులు ప్రయత్నించడం క్షమించరాని చర్య అని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగాన్ని వినలేని వారు వారానికోసారి ఆయన వద్దకు ఎందుకు వెళ్తున్నారో వైఎస్సార్సీపీ నేతలు చెప్పాలని నిలదీశారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి కుప్పం నియోజకవర్గానికి నీరిచ్చి చిరకాల వాంఛ నెరవేర్చిందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్పై వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోనే ఎన్జీటీ స్టే ఇచ్చిందని, ప్రాజెక్టు స్టే ఎత్తేందుకు కనీసం మంచి లాయర్ను కూడా వైఎస్సార్సీపీ ప్రభుత్వం నియమించ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతనేని చంద్రశేఖరరెడ్డి పలు ఆరోపణలు, విమర్శలు చేయడంతో శాసన మండలి వేడెక్కింది. అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య పరస్పరం మాటల యుద్ధం, సవాళ్లు ప్రతి సవాళ్లకు దారి తీసింది. తల్లికి వందనం కింద విద్యార్థి తల్లికి ఏటా రూ.15,000 జమ చేస్తామని చెప్పి ఇప్పుడు మోసం చేశారన్న చంద్రశేఖరరెడ్డి ఆరోపణలపై మంత్రి పార్థసారథి తప్పు పట్టారు. గవర్నర్ ప్రసంగంలో అపద్దాలు చెప్పించారని, రైతులకు ఎవ్వరికీ రూ.20,000 పూర్తి మొత్తం చెల్లించలేదని ఒక్క ఏడాదైనా రూ.20,000 ఇచ్చినట్లు రుజువు చేస్తే తాము క్షమాపణలు చెబుతామని మంత్రి పార్థసారథి అన్నారు.అఖ్యేస్త్రవ.జూఅస్త్రఅన్ని అబద్దాలు చెబుతూ సభను, ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని మంత్రి పార్థసారథి అన్నారు. మాట తప్పం మడమ తిప్పమన్న గత ప్రభుత్వం ఇద్దరికి ఇస్తామని ఒక్కరికే అమ్మఒడి ఇచ్చిన సంగతి గుర్తు చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం ఇస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏటా రూ.20,000 ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రైతులకు రూ.7,000 మాత్రమే ఇచ్చిందన్న మంత్రి, రైతులకు ధాన్యం డబ్బులు ఎగ్గొట్టినందుకు వైఎస్సార్సీపీ నేతలు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు.ఏ శిక్షకైనా సిద్ధం: చర్చ సందర్భంగా విపక్ష నేత బొత్స జోక్యం చేసుకోవడంతో మంత్రి పార్థసారథి దీటుగా జవాబిచ్చారు. బొత్స, మంత్రి పార్థసారథి మధ్య మాటకు మాట దారి తీసింది. పరస్పరం సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. తల్లికి వందనం కింద ప్రభుత్వం ఎవరికీ పూర్తిగా రూ.15,000 ఇవ్వలేదని, 63 లక్షల మందిలో కేవలం 15 శాతం మందికే తల్లికి వందనం కింద కేవలం రూ.7 నుంచి 8 వేలు మాత్రమే చెల్లించారని బొత్స ఆరోపించారు. నియోజకవర్గంలోనూ తల్లికి వందనం కింద పూర్తి డబ్బు చెల్లించలేదని సవాల్ చేసిన బొత్స సభను తాను తప్పుదోవ పట్టించినట్లు రుజువు చేస్తే మాటలు విత్ డ్రా చేసుకుని క్షమాపణ చెబుతానన్నారు. బొత్స ఆరోపణలను దీటుగా తిప్పికొట్టిన మంత్రి పార్థసారథి ఆరోపణలను ఖండించారు. బొత్స చేసిన చేసిన ఛాలెంజ్ను స్వీకరించేందుకు మేము సిద్ధమని 15 శాతం మందికే చెల్లించినట్లు తేలిస్తే ఏ శిక్షకైనా సిద్ధమన్నారు.సభ రేపటికి వాయిదా: అనంతరం ప్రసంగాన్ని కొనసాగించిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ చంద్రశేఖరరెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరు మార్చారని, రద్దు చేయలేదని అన్నారు.ఈ వ్యాఖ్యలను మంత్రి అనగాని సత్యప్రసాద్ తప్పుపట్టారు. వైఎస్సార్సీపీ సభ్యులు చాలా తేలిగ్గా అబద్దాలు చెబుతున్నారన్న మంత్రి, వైఎస్సార్సీపీ సభ్యులు సభలో అబద్దాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ని పూర్తిగా రద్దు చేసిన విషయాన్ని తెలుసుకుని మాట్లాడాలన్నారు. సభ్యుల మధ్య వాద-ప్రతివాదనలు, సవాళ్లు-ప్రతి సవాళ్లు కొనసాగుతుండగానే సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు మండలి ఛైర్మన్ కొయ్యె మోషేను రాజు ప్రకటించారు. రేపు ప్రశ్నోత్తరాల అనంతరం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగనుంది.







# జారుడు మెట్లపై రూపాయి

## డాలర్ పెరిగితే పడిపోతున్న రూపాయి
## నానాటికి తీసికట్టుగా మారుతున్న పరిస్థితి

**డాలర్ అనేది కేవలం కాగితం ముక్క కాదు. అదొక గ్లోబల్ ఎకనమిక్ ఇంజిన్. అయితే అది కేవలం హైప్ వల్ల మాత్రమే నిలబడిందా? లేక దానికి బలమైన పునాదులు ఉన్నాయా? అనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అమెరికా తన సైనిక శక్తితోనో, మార్కెటింగ్ చాకచక్యంతోనో డాలర్‌ని బలవంతంగా రుద్దిందని కొందరు భావిస్తుంటారు. అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి పతనం కొనసాగుతూనే ఉంది. భారత్-అమెరికా డీల్‌పై అనిశ్చితులు, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి కారణాలతో రూపాయి మారకం విలువ నానాటికీ క్షీణిస్తోంది. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక దశలో డాలర్‌తో పోలిస్తే మన కరెన్సీ విలువ సరికొత్త జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

డాలర్ ఇంతటి శక్తిమంతమైన కరెన్సీగా మారడానికి చరిత్రలో జరిగిన ఓ సంఘటన, అప్పటి అమెరికా ప్రెసిడెంట్ తీసుకున్న నిర్ణయమే కారణమనే వాదనలు వినిపిస్తున్నాయ్. డాలర్‌కి, గోల్డ్ రేట్లకి ఉన్న లింక్ గురించి కూడా సోషల్ మీడియాలో ఓ స్టోరీ వైరల్ అవుతోంది. అదేమిటంటే 50 వేల సీటింగ్ కెపాసిటీ ఉన్న స్టేడియంకి మొదట్లో స్టేడియం యాజమాన్యం 50 వేల టికెట్లు మాత్రమే ఇచ్చేది. అంటే ఒక టికెట్‌కి ఒక సీటు. ఇది.. పక్కా గ్యారెంటీ. చాలా ఏళ్ల పాటు ఈ సిస్టమ్ చాలా నిజాయితీగా నడిచింది. ఇక్కడ టికెట్ అనేది కేవలం ఓ రశీదు మాత్రమే. అసలైన విలువ ఈ సీటులో ఉంది.

స్టేడియం కంటే టికెట్‌కి విలువ ఎక్కువైనప్పుడు. ఆ సీటుని ఇంటికి పట్టుకెళ్లలేరు కాబట్టి, ఆ టికెట్‌ని అంతా భద్రంగా దాచుకున్నారు. కొన్నేళ్లకు స్టేడియం యాజమాన్యం ఆలోచన మారింది. బయటి జనం ఈ టికెట్లను.. కరెన్సీలా వాడుకోవడం గమనించింది. నా వాచ్ ఇస్తాను. రెండు టికెట్లు ఇవ్వు, నా బైక్ ఇస్తాను. ఐదు టికెట్లు ఇవ్వు.. అన్నట్లుగా మార్చుకుంటున్నారు. జనం స్టేడియంలో తమ సీటు ఉందా? లేదా? అనేది చూడటం మానేసి ఈ టికెట్ ముక్కనే ఎక్కువగా నమ్మడం మొదలుపెట్టారు. ఇక్కడే యాజమాన్యానికి ఆశ పుట్టింది. లేని సీట్ల కోసం కూడా అదనపు టికెట్లు ప్రింట్ చేయడం మొదలుపెట్టారు. 50 వేల సీట్లు ఉన్న స్టేడియానికి.. లక్ష టికెట్లు అమ్మారు. తర్వాత దానిని 5 లక్షలు, చివరకు 10 లక్షల టికెట్లు అమ్మేశారు. నిజానికి.. అక్కడ సీట్లు ఖాళీ లేవు. కానీ.. లేని సీట్లని టికెట్ల రూపంలో అమ్మేసి వారు బిలియనీర్లు అయిపోయారు.



### బ్రెటన్‌వుడ్స్ నుంచి నిక్సన్ షాక్ వరకు

అసలు కథ అప్పుడే మొదలైంది.. ఒకరోజు బయటి దేశాల నుంచి టికెట్లు ఉన్నవారంతా ఒక్కసారిగా స్టేడియం దగ్గరకు వచ్చి మా సీట్లు మాకు చూపించండి అని అడిగారు. యాజమాన్యం దగ్గర సీట్లు లేవు. అప్పుడు వారు ఒక చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. స్టేడియం గేట్లు లాక్ చేసేశారు! ఇకపై.. టికెట్లు ఇస్తే మేము సీట్లు ఇవ్వం, ఆ టికెట్టే మీకు విలువైనది, ఆ కాగితమే మీ డబ్బు అని ప్రకటించారు. ఈ కథలో స్టేడియం అంటే బ్యాంక్. సీటు అంటే గోల్డ్. టికెట్ అంటే.. అమెరికన్ డాలర్. చాలా ఏళ్ల క్రితం వరకు 35 డాలర్లకు ఒక ఔన్సు బంగారం ఇచ్చే గ్యారంటీ ఉండేది. ఆ డాలర్ అనేది కేవలం బంగారానికి సంబంధించిన రశీదు మాత్రమే. అప్పట్లో అమెరికా ప్రభుత్వం.. తన దగ్గర ఉన్న బంగారం నిల్వల కంటే ఎక్కువ డాలర్లని ముద్రించింది.

### ఫియట్ మనీ యుగం విలువ ఎవరిది?

ఫ్రాన్స్ లాంటి దేశాలకు డౌట్ వచ్చి.. మా డాలర్లు తీసుకొని, మా బంగారం మాకు ఇచ్చేయండి అని అడిగారు. దాంతో.. అప్పటి ప్రెసిడెంట్ నిక్సన్.. 1971లో గోల్డ్ విండో మూసేశారు. అప్పుడు.. ఆయన ప్రపంచానికి ఏం చెప్పారంటే, ఇకపై డాలర్ అనేది బంగారానికి రశీదు కాదు. ఆ డాలరే అసలైన డబ్బు అని ప్రకటించారు. దాంతో.. ఈరోజు ప్రపంచంలో ట్రిలియన్లకొద్దీ అమెరికన్ డాలర్లు చలామణీ అవుతున్నాయ్. కానీ.. అగ్రరాజ్యం దగ్గర బంగారం మాత్రం అంతే ఉంది. అందుకే.. ప్రతి వస్తువు ధర పెరుగుతోంది గానీ, అక్కడ బంగారం నిల్వలు మాత్రం పెరగట్లేదు. మిడిల్ క్లాస్ పీపుల్ అంతా డబ్బుని పొదుపు చేస్తున్నారు. ధనవంతులు మాత్రం నిజమైన ఆస్తులని, బంగారాన్ని కొనుగోలు చేస్తున్నారని చెబుతున్నారు.

### అంతర్జాతీయ వాణిజ్యంలో డాలర్ ప్రభావం

ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లు.. సేఫ్ హెవెల్ కోసం చూసినప్పుడు వారికి ముందుగా గుర్తొచ్చేది డాలరే. అమెరికా ఆర్థిక వ్యవస్థ పతనమవుతుందనే భయం ప్రపంచానికి ఇంకా కలగలేదు. ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే, డాలర్ విలువలో స్థిరత్వం ఎక్కువ. యుద్ధాలు, ఆర్థిక మాంద్యం వచ్చినప్పుడు కూడా ప్రపంచం డాలర్ వైపే మొగ్గు చూపుతోంది. 1970లలో సౌదీ అరేబియా లాంటి చమురు దేశాలతో అమెరికా ఒక ఒప్పందం చేసుకుంది. ప్రపంచంలో ఎక్కడ చమురు కొనాలన్నా డాలర్లలోనే చెల్లించాలనేది దాని సారాంశం. అంటే, మీకు పెట్రోల్ కావాలంటే మీ దగ్గర డాలర్లు ఉండాల్సిందే. దీనివల్ల ప్రతి దేశం డాలర్లను నిల్వ చేసుకోవడం తప్పనిసరి అయింది. ఈ ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా అమెరికా డాలర్ చెల్లుబాటు అవుతుంది. అంతర్జాతీయ వాణిజ్యంలో 80 శాతానికి పైగా లావాదేవీలు డాలర్లలోనే జరుగుతాయ్. ఈ భారీ చలామణీ వల్ల దాని డిమాండ్ ఎప్పుడూ తగ్గడం లేదు.



అమెరికా వైట్ హౌస్ తీసుకునే ఒక చిన్న నిర్ణయం, మన దేశంలోని సామాన్యుడి జేబుని కూడా ప్రభావితం చేయగలదు. భౌగోళిక రాజకీయాల్లో ఎన్ని దేశాలు సూపర్ పవర్‌లుగా ఎదిగినా, కరెన్సీల చక్రవర్తిగా డాలర్ తన ఆధిపత్యాన్ని ఏళ్ల తరబడిగా కాపాడుకుంటోంది? డాలర్ వెనుక ఉన్న రహస్య కథలేంటి?

### ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా డాలర్ ఎలా మారింది?

రెండో ప్రపంచ యుద్ధం జరుగుతున్న సమయంలో ప్రపంచ దేశాలన్నీ ఆర్థికంగా చితికిపోయాయ్. అప్పుడు 44 దేశాల ప్రతినిధులు అమెరికాలోని బ్రిటన్‌వుడ్స్ అనే ప్రాంతంలో సమావేశమయ్యారు. అప్పట్లో, ప్రపంచంలోనే అత్యధిక బంగారపు నిల్వలు అమెరికా దగ్గరే ఉండేవి. దీనిని అవకాశంగా తీసుకొని ఓ ఒప్పందం చేసుకున్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల కరెన్సీ విలువని.. డాలర్‌తో లింక్ చేయాలని, డాలర్ విలువని బంగారంతో అనుసంధానించాలని తీర్మానించారు. అంటే డాలర్ ఇస్తే బంగారం వస్తుందనే నమ్మకంతో.. అంతా డాలర్లని వాడటం మొదలుపెట్టారు. అప్పటి నుంచి డాలర్ గ్లోబల్ రిజర్వ్ కరెన్సీగా అవతరించింది. అయితే.. 1971లో ఓ ఊహించని మలుపు వచ్చింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, నాటి అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్.. ఓ సంచలన నిర్ణయం తీసుకున్నారు. డాలర్లకు బదులుగా బంగారం ఇవ్వడం నిలిపేశారు. దీనినే నిక్సన్ షాక్ అంటారు. అప్పటి వరకు బంగారం బ్యాకప్‌గా ఉన్న డాలర్, ఒక్కసారిగా కేవలం అమెరికా ప్రభుత్వం ఇచ్చే భరోసా మీద మాత్రమే నడవడం మొదలైంది. అయినా డాలర్ విలువ తగ్గలేదు.

### డాలర్ పెరిగితే రూపాయి ఎందుకు పడిపోతుంది?

డాలర్ డామినేషన్ తగ్గకూడదంటే.. దానికి ఏదో ఒక బలమైన ఆధారం ఉండాలి. అందుకే.. అమెరికా సౌదీ అరేబియాతో ఓ డీల్ చేసుకుంది. ప్రపంచంలో ఎవరైనా చమురు కొనాలంటే, కేవలం డాలర్లతోనే కొనాలి. ప్రతిగా సౌదీకి అమెరికా సైనిక రక్షణ కల్పిస్తుంది. దీనివల్ల చమురు అవసరమైన ప్రతి దేశం డాలర్ల నిల్వలని ఉంచుకోవడం తప్పనిసరి అయింది. ఇదే.. డాలర్‌ని ప్రపంచం మొత్తానికి అవసరమైన కరెన్సీగా మార్చింది. ఇక.. అమెరికా వడ్డీ రేట్ల మాయాజాలం కూడా అప్పుడప్పుడు కనిపిస్తూ ఉంటుంది. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు పెంచితే.. ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు వస్తాయ్. అమెరికా వడ్డీ రేట్లు పెంచితే.. ఇన్వెస్టర్లు ఇతర దేశాల్లో ఉన్న తమ పెట్టుబడులను వెనక్కి తీసుకొని, అమెరికా బాండ్లలో పెడతారు. దీనివల్ల డాలర్‌కు డిమాండ్ పెరిగి, మన రూపాయి లాంటి కరెన్సీల విలువ పడిపోతోంది. అనేక దేశాలు డాలర్లలో అప్పులు తీసుకుంటాయ్. డాలర్ విలువ పెరిగితే ఆ దేశాలు చెల్లించాల్సిన వడ్డీ భారం అమాంతం పెరిగిపోతుంది.

### డీ-డాలరైజేషన్ దిశగా ప్రపంచం...

ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు డీ-డాలరైజేషన్ అనే చర్చ నడుస్తోంది. డాలర్ ఆధిపత్యంపై కొన్ని దేశాలు అసహనంగా ఉన్నాయి. అమెరికా తన రాజకీయ ప్రయోజనాల కోసం, డాలర్‌ని ఓ ఆయుధంలా వాడుతోందనే విమర్శలున్నాయ్. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యాపై విధించిన ఆంక్షలు చూసి, భారత్-చైనా లాంటి దేశాలు తమ సొంత కరెన్సీల్లో వ్యాపారం చేయడానికి మొగ్గు చూపుతున్నాయ్. మరోవైపు.. చైనా కూడా యువాన్‌ని అంతర్జాతీయ కరెన్సీగా మార్చాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. బ్రిక్స్ కూటమిలోని బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా దేశాలు డాలర్‌కు ప్రత్యామ్నాయంగా కొత్త కరెన్సీ తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాయ్. వాస్తవానికి డాలర్‌కు ఉన్న సీన్ వాస్తవమే.దశాబ్దాల క్రితమే అమెరికా తెచ్చిన హైప్‌తో.. ఇప్పుడది తోపు కరెన్సీగా మారింది. అయితే, అమెరికా తన ఇష్టారాజ్యంగా డాలర్‌ని రాజకీయ ఆయుధంగా వాడుతుండటంతో, ఇతర దేశాలు ప్రత్యామ్నాయాల కోసం వెతుకుతున్నాయ్. డాలర్ కేవలం ఓ కాగితం ముక్క కాదు. అది.. అమెరికా రాజకీయ, సైనిక, ఆర్థిక బలాల కలయిక. డీ-డాలరైజేషన్ గురించి చర్చలు జరుగుతున్నా, ప్రస్తుతానికి ప్రపంచ ఆర్థిక సామ్రాజ్యానికి డాలరే ఏకైక చక్రవర్తి. అయితే.. గతంలో గ్రీక్ డ్రాక్మా, రోమన్ దేనారియస్, బ్రిటిష్ పౌండ్ ఎలా తమ ఆధిపత్యాన్ని కోల్పోయాయో.. భవిష్యత్తులో డాలర్‌కు కూడా అలాంటి పరిస్థితి ఎదురయ్యే అవకాశాలున్నాయ్. ఇప్పటికైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థని నడిపించే స్టీరింగ్ అమెరికా డాలరే. అది ఎటు తిరిగితే ప్రపంచం అటు తిరుగుతుందనేది మాత్రం వాస్తవం.

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో 9391618181.

## పెట్టుబడులకు ఇదే గోల్డెన్ ఛాన్స్..!

బంగారం, వెండి ధరలు గత కొద్ది రోజులుగా పతనమవుతున్నాయి. గత నెలలో రూ.1.80 లక్షల మార్క్‌కు చేరుకుని ఆల్ టైం రికార్డ్ సృష్టించగా.. ఈ నెలలో వరుసగా కుప్పకూలుతూ వస్తున్నాయి. అమెరికా-ఇండియా మధ్య ట్రేడ్ డీల్ జరగడంతో మళ్లీ స్టాక్ మార్కెట్లు పుంజుకుంటున్నాయి. దీంతో బంగారం నుంచి స్టాక్ మార్కెట్ల వైపు పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఈ కారణంతో పాటు యూఎస్ డాలర్ మళ్లీ బలపడుతుండటంతో దాని ప్రభావం గోల్డ్ రేట్లపై పడింది. ఇక భారత రూపాయి విలువ గత నెలలో అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయింది. డాలర్‌తో పోలిస్తే 92 రూపాయిలకు చేరుకుంది. దీంతో గోల్డ్ రేట్లు కూడా దేశంలో పెరిగాయి. ఇప్పుడు రూపాయి విలువ కూడా బలపడటంతో దేశంలో బంగారం రేట్లు తగ్గుముఖం పడుతున్నాయి.

**స్థిరంగా ధరలు :**

గత నెల జనవరి 29వ తేదీన మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ.1,93,096ని తాకింది. ప్రస్తుతం రూ.లక్షా 55 వేల మధ్య కొనసాగుతున్నాయి. అప్పటి ధరలో పోలిస్తే ఏకంగా బంగారం ధర 20 శాతం వరకు పడిపోయింది. ఇక సిల్వర్ ధరలు కూడా డౌన్ అయ్యాయి. ఎంసీఎక్స్‌లో గత నెలలో కేజీ సిల్వర్ రూ.4 లక్షలకుపైగా పెరగ్గా.. ప్రస్తుతం రూ.2.85 లక్షల వద్ద కొనసాగుతున్నాయి. ఇక ఇంటర్నేషనల్ మార్కెట్లో స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 77.33 డాలర్ల వద్ద ఉంది. ఈ వారంలో 8.7 శాతం తగ్గింది. గత నెలలో గోల్డ్ రేట్ల పెరగడంతో చాలామంది అమ్మేశారు. దీంతో ధరలు పడిపోతుండగా ఇప్పుడు పసిడి కొనుగోలు చేయవచ్చా.. లేదా అనే



అనుమానాలు చాలామందికి వస్తున్నాయి. ఇప్పుడు ధరలు తక్కువగా ఉండటంతో భవిష్యత్తులో పెరిగే లాభాలు వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో చాలామంది పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

**ధరలు పెరుగుతాయా..?**

నిపుణుల సమాచారం ప్రకారం ఎంసీఎక్స్ బులియన్ మార్కెట్లో పసిడి ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. రూ.1.80 లక్షల వరకు భవిష్యత్తులో మళ్లీ చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. ఇక రూ.1.55 లక్షల వద్ద బలమైన డిమాండ్ ఉండగా రూ.1.60 లక్షల వరకు స్థిరంగా ఉండొచ్చని చెబుతున్నారు. దీంతో బంగారం కొనుగోలు చేసేందుకు ఇదే సరైన అవకాశంగా నిపుణులు అంచనా వేస్తారు. కానీ పెట్టుబడులు పెట్టేముందు మార్కెట్ అంచనాలు, రిస్క్‌లను దృష్టిలో పెట్టుకుని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. కాగా ప్రస్తుతం హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1.56 లక్షల వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1.43 లక్షలుగా ఉంది.

# రైఫిల్ కోసం ప్రభుత్వ సహాయం కోరిన షూటర్ హర్షిత


AI-generated content

మధ్యప్రదేశ్లోని షాడోల్కు చెందిన క్రీడాకారులు దేశంలోనూ, ప్రపంచంలోనూ తమదైన ముద్ర వేశారు. క్రికెట్ మరియు ఫుట్బాల్ తర్వాత, ఆశాజనక షూటర్ అయిన జిల్లాకు చెందిన హర్షిత శర్మ భారత జట్టు ట్రయల్స్ కోసం ఎదురు చూస్తోంది.అయితే, హర్షితకు రైఫిల్ అవసరం, దానికి ఆమె వద్ద నిధులు లేవు. అధునాతన ప్రొఫెషనల్ షూటింగ్ రైఫిల్ ధర రూ. 3 లక్షల నుండి రూ. 4 లక్షల వరకు ఉంటుంది. తాను సొంతంగా రైఫిల్ కొనలేనని, ప్రభుత్వం నుండి సహాయం కావాలని హర్షిత చెప్పింది. హర్షిత కొన్ని సంవత్సరాల క్రితం జబల్పూర్లోని షూటింగ్ అకాడమీలో షూటింగ్ చేపట్టింది. కేవలం రెండు సంవత్సరాలలో, ఆమె టీమ్ ఇండియా తరపున ట్రయల్స్లో పాల్గొంది. ఒలింపిక్స్లో దేశం కోసం పతకం గెలవాలని ఆమె ఆకాంక్షిస్తోంది మరియు దాని కోసం ఆమె కష్టపడి ప్రాక్టీస్ చేయాలి. "నేను ప్రాక్టీస్ చేసే అకాడమీలో రైఫిల్ షూటర్కు ఒక గంట మాత్రమే అందుబాటులో ఉంటుంది. నా దగ్గర నా సొంత రైఫిల్ ఉంటే, నేను మరింత ప్రాక్టీస్ చేయగలను మరియు నా అవసరాలు మరియు సౌలభ్యం ప్రకారం సెట్టింగ్లను కూడా సర్దుబాటు చేయగలను" అని ఆమె చెప్పింది.హర్షిత ప్రీ-స్టేట్ మరియు రాష్ట్ర పోటీలలో మూడు పతకాలు గెలుచుకున్నట్లు చెప్పారు. ఆమె పూణేలోని ప్రీ-నేషనల్స్ మరియు భోపాల్లోని వీ స్టేట్ షూటింగ్ అకాడమీలో కూడా ఆడింది, అక్కడ ఆమె భారత జట్టు ట్రయల్స్కు అర్హత సాధించింది.మధ్యప్రదేశ్కు చెందిన షాడోల్కు చెందిన క్రీడాకారులు దేశంలో మరియు ప్రపంచంలో తమదైన ముద్ర వేశారు. క్రికెట్ మరియు ఫుట్బాల్ తర్వాత, జిల్లాకు చెందిన హర్షిత శర్మ, ఒక మంచి షూటర్, భారత జట్టు ట్రయల్స్ కోసం ఎదురు చూస్తోంది."నేను భారత జట్టుకు ఎంపిక కావడానికి దగ్గరగా ఉన్నాను. అయితే, నాకు ప్రొఫెషనల్ రైఫిల్ అవసరం, ఎందుకంటే దానికి కృషి అవసరం, మరియు నా స్వంతం చేసుకునే వరకు అది కష్టం" అని ఆమె అన్నారు.మధ్యప్రదేశ్కు చెందిన షాడోల్కు చెందిన క్రీడాకారులు దేశంలో మరియు ప్రపంచంలో తమదైన ముద్ర వేశారు. క్రికెట్ మరియు ఫుట్బాల్ తర్వాత, జిల్లాకు చెందిన హర్షిత శర్మ, ఒక మంచి షూటర్, భారత జట్టు ట్రయల్స్ కోసం ఎదురు చూస్తోంది.పుట్టుకతోనే తన తండ్రిని కోల్పోయానని చెప్పింది. "నాకు ఒక అన్నయ్య ఉన్నాడు మరియు నా తల్లి ఒక గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్త. నేను ఆర్థికంగా బలహీన వర్గాల కుటుంబానికి చెందినవాడిని" అని హర్షిత అన్నారు. ఆ యువకుడి జీవితం పోరాటాలతో నిండి ఉంది. "పన్నెండవ తరగతి పూర్తి చేసిన తర్వాత, నేను జబల్పూర్ వెళ్లి ౫ు లో సర్టిఫికేట్ కోర్సు చేయడానికి ఒక ఫార్మసీలో పనిచేశాను. నాకు నెలకు రూ. 5,000 జీతం వచ్చింది, అది నా ఖర్చులను భరించింది. ఆ తర్వాత, నేను రైఫిల్ షూటింగ్ ట్రయల్లో పాల్గొని మంచి మార్క్స్మన్షిప్ సాధించాను. ఆ తర్వాత నేను షూటింగ్ అకాడమీలో శిక్షణ ప్రారంభించాను" అని ఆమె చెప్పింది.జనవరి 27న, ఆమె తన అవసరం గురించి షాడోల్ కలెక్టర్ డాక్టర్ కేదార్ సింగ్కు తెలియజేసింది. కొన్ని రోజుల తర్వాత, కలెక్టర్ క్రీడలు మరియు యువజన సంక్షేమ అధికారి అభిషేక్ దివాన్కు ఒక లేఖ పంపారు. హర్షితను బుధవారం కలెక్టరేట్కు పిలిచారు, అక్కడ ఆమె తన కేసును సమర్పించింది. "నాకు అన్ని నాకు హామీ ఇవ్వబడింది" అని హర్షిత చెప్పారు.




# ధోని కేసులో సిడి ట్రాన్స్క్రిప్షన్కు రూ.10 లక్షలు

రిటైర్డ్ ఐపీఎస్ అధికారి సంపత్ కుమార్ పై రూ.100 కోట్ల నష్టపరిహారం కోరుతూ దాఖలైన పరువు నష్టం కేసులో సీడీని లిఖిత రూపంలోకి మార్చినందుకు రూ.10 లక్షల రుసుము చెల్లించాలని మద్రాస్ హైకోర్టు ఆదేశించింది. 2014లో దాఖలైన ఈ కేసుకు సంబంధించిన సీడీ పత్రాలను ట్రాన్స్క్రిప్షన్ చేయాలని హైకోర్టు ఆదేశించింది. దీనికి రుసుము చెల్లించాలనే షరతు కూడా విధించింది.ఈ కేసును జస్టిస్ ఆర్.ఎన్. మంజుల ఈరోజు మద్రాస్ హైకోర్టులో విచారించారు, అక్టోబర్ 28, 2025 నాటి మునుపటి ఉత్తర్వు ప్రకారం, అనువాదకుడు మరియు టైపిస్ట్ కేసుకు సంబంధించిన సీడీని ట్రాన్స్క్రిప్షన్ చేసే పనిని చేపట్టారని ఆమె చెప్పారు. ఇది ఒక భారీ పని అని, దీనికి మూడు నుండి నాలుగు నెలలు పట్టిందని దుబాషి కోర్టుకు తెలియజేశారు.అందువల్ల, పనిలో ఉన్న సమయం మరియు మానవశక్తిని పరిగణనలోకి తీసుకుని మార్చి 12 నాటికి ప్రధాన న్యాయమూర్తి సహాయ నిధికి అనువాద రుసుముగా రూ.10 లక్షల రుసుము చెల్లించాలని పిటిషనర్ మహేంద్ర సింగ్ ధోనిని జస్టిస్ మంజుల ఆదేశించారు. మార్చి 3వ వారంలోగా అనువాద పనిని పూర్తి చేయాలని ఆమె అనువాదకుడిని మరియు టైపిస్టును ఆదేశించింది మరియు విచారణను మార్చి 12కి వాయిదా వేసింది. 2013 సీజన్లో స్పాట్ ఫిక్సింగ్ సంఘటన బయటపడింది, ఆ తర్వాత ముగ్గురు రాజస్థాన్ క్రికెటర్లను నిషేధించారు. దర్యాప్తు సమయంలో, దర్యాప్తు అధికారులలో ఒకరైన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి సంపత్ కుమార్ ఒక ప్రైవేట్ టెలివిజన్ చర్చా కార్యక్రమంలో వివాదాస్పద వ్యాఖ్య చేశారు.ఈ షోలో, అప్పటి చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని కూడా ఐపీఎల్ జూదంలో పాల్గొన్నాడని ఆరోపిస్తూ ఆయన సంచలనం సృష్టించారు. ఆ తర్వాత, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి సంపత్ కుమార్ మరియు ఒక ప్రైవేట్ టెలివిజన్ కంపెనీ తన ప్రతిష్టను దెబ్బతీశారని ఆరోపిస్తూ మహేంద్ర సింగ్ ధోని మద్రాస్ హైకోర్టులో రూ. 100 కోట్ల నష్టపరిహారం కోరుతూ కేసు దాఖలు చేశారు.గత 12 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ కేసులో ఈరోజు జారీ చేసిన ఉత్తర్వు ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. అనువాద పని పూర్తయిన తర్వాత, డేటాను రెండు పార్టీలకు అందిస్తారు మరియు విచారణ దశ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.




# ఫిఫా రీసేల్లో వరల్డ్ కప్ టిక్కెట్లు భారీ ధరలు



ఫిఫా అధికారిక పునఃవిక్రయ వేదికలో 2026 ప్రపంచ కప్ టిక్కెట్ల ధరలు విపరీతంగా పెరిగాయి, జనవరిలో ప్రధాన అమ్మకాల దశ ముగిసిన తర్వాత చాలా టిక్కెట్లు ఇటీవలే పంపిణీ చేయబడినప్పటికీ, అనేక మ్యాచ్ల సీట్ల ధరలు వాటి ముఖ విలువ కంటే చాలా రెట్లు ఎక్కువగా జాబితా చేయబడ్డాయి. పునఃవిక్రయ సైట్లలో అందుబాటులో ఉంచబడిన టిక్కెట్లు అధిక ధరతో వచ్చే అవకాశం ఉందని ఫిఫా అధ్యక్షుడు జియాని ఇన్ఫాంటినో హెచ్చరించిన వారాల తర్వాత, ఆ భయాలు ప్రపంచ ఫుట్బాల్ సొంత వేదికపైకి వచ్చాయి. బుధవారం నాటికి, జూన్ 11న మెక్సికో నగరంలోని అజ్టెకా స్టేడియంలో మెక్సికో మరియు దక్షిణాఫ్రికా మధ్య జరిగే టోర్నమెంట్ ప్రారంభ ఆట కోసం "కేటగిరీ త్రీ" సీటు - స్టాండ్లలో ఎత్తైన విభాగం - వి5,324 వద్ద జాబితా చేయబడింది, అసలు ధర వి895. అదే సమయంలో, జూలై 19న న్యూజెర్సీలోని తూర్పు రూథర్ఫోర్డ్లో జరిగే ప్రపంచ కప్ ఫైనల్ కోసం ఒక కేటగిరీ త్రీ సీటు వి143,750కి ప్రచారం చేయబడింది - ఇది దాని అసలు ముఖ విలువ వి3,450 కంటే 41 రెట్లు ఎక్కువ.రీసేల్ సైట్లో ఫైనల్కు అందుబాటులో ఉన్న చౌకైన టికెట్ వి9,775గా జాబితా చేయబడింది.అయితే, కొన్ని అరుదైన సందర్భాల్లో, కొన్ని టిక్కెట్ల ధరలు వాస్తవానికి తగ్గాయి. ఆదివారం సూపర్ బౌల్కు ఆతిథ్యం ఇచ్చిన కాలిఫోర్నియాలోని లెవీస్ స్టేడియంలో జోర్డాన్తో ఆస్ట్రియా గ్రూప్ గేమ్ కోసం ఒక టికెట్ వి552కి అందించబడుతోంది - దాని అసలు కొనుగోలుదారు వి620 ఖర్చవుతుంది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫుట్బాల్ అభిమానుల కోసం, ఫిఫా యొక్క రీసేల్ సైట్లోని కొన్ని ధరలు డిసెంబర్లో టోర్నమెంట్ డ్రా నుండి వారు దేనికి వ్యతిరేకంగా ఉన్నారో నిర్ధారిస్తున్నాయి."ఈ అధిక ధరలు దురదృష్టవశాత్తు నన్ను ఆశ్చర్యపరచవు. ఇది మనకు తెలిసిన వాటిని మరియు మనం దేనికి వ్యతిరేకంగా పోరాడుతున్నామో ప్రతిబింబిస్తుంది: చాలా మంది తిరిగి అమ్మడానికి కొనుగోలు చేస్తారు," దాదాపు 2,500 మంది సభ్యులను కలిగి ఉన్న ఫ్రాన్స్ జాతీయ జట్టు మద్దతుదారుల సమూహం "ఇర్రెసిస్టిబుల్స్ ఫ్రాంకైస్" ప్రతినిధి గుయిలౌమ్ అప్రెట్రే."చివరికి, ధర ఎవరు చెల్లిస్తారు? విపరీతమైన ఆఫర్లతో చివరికి వచ్చే ఉత్సాహభరితమైన అభిమానులు. తమ జట్టుకు మద్దతు ఇవ్వడానికి వచ్చే నిజమైన అభిమానులకు ఇది ప్రయోజనం చేకూర్చాలని మేము కోరుకుంటున్నాము, కానీ దురదృష్టవశాత్తు, అది అలా కాదు."అయినప్పటికీ, అధిక ధర ట్యాగ్ ఉన్నప్పటికీ, అమ్మకాలు చురుగ్గా ఉన్నాయి, ఇది ఫిఫా ప్రకారం టిక్కెట్ల కోసం దాదాపు 500 మిలియన్ల అభ్యర్థనలను చూసిన ప్రపంచవ్యాప్త కోలాహలాన్ని ప్రతిబింబిస్తుంది.'స్మారక ద్రోహం' దాని పునఃవిక్రయ వేదిక ఫిఫా యొక్క ఆమోదం నుండి ప్రయోజనం పొందినప్పటికీ, ఫుట్బాల్ సంస్థ దాని అమ్మకపు నిబంధనలలో ఈ అభిమాని నుండి అభిమాని మార్కెట్లో 15% రుసుముతో - ఫెసిలిటేటర్గా మాత్రమే పనిచేస్తుందని మరియు పునఃవిక్రేతలు టిక్కెట్ ధరలను నిర్ణయిస్తారని పేర్కొంది."సాధారణంగా చెప్పాలంటే, ఫిఫా ప్రపంచ కప్ 26 కోసం స్వీకరించబడిన ధరల నమూనా సాకర్తో సహా మా హోస్ట్లలో రోజువారీ ప్రాతిపదికన ప్రధాన వినోదం మరియు క్రీడా కార్యక్రమాల కోసం ఉన్న మార్కెట్ అభ్యాసాన్ని ప్రతిబింబిస్తుంది" అని ఫిఫా ఒక ప్రకటనలో తెలిపింది."ఇది టిక్కెట్ల ద్వితీయ మార్కెట్ యొక్క చికిత్సకు ప్రతిబింబం, ఇది ప్రపంచంలోని అనేక ఇతర ప్రాంతాల కంటే ప్రత్యేకమైన చట్టపరమైన చికిత్సను కలిగి ఉంది. ఇప్పటికే ఉన్న మరియు కాబోయే అభిమానులకు కూడా మా ఆటకు న్యాయమైన ప్రాప్యతను నిర్ధారించడంపై మేము దృష్టి సారించాము."యునైటెడ్ స్టేట్స్ మరియు కెనడాలో పునఃవిక్రయ మార్కెట్ నియంత్రించబడలేదు. మెక్సికోలో, ముఖ విలువ కంటే ఎక్కువ టికెట్ను తిరిగి అమ్మడం నిషేధించబడింది, కానీ స్థానిక కరెన్సీని ఉపయోగించి మెక్సికోలో టికెట్ కొనుగోలు చేసినప్పుడు మాత్రమే.ప్రపంచ కప్ చుట్టూ ఉన్న అత్యంత వివాదాస్పద సమస్యలలో టిక్కెట్లు ఒకటిగా మారాయి, ఫుట్బాల్ సపోర్టర్స్ యూరప్ వంటి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానుల సమూహాలు ఫిఫా ధరపై "ఘోరమైన ద్రోహం" చేశాయని ఆరోపించాయి.దీని ఫలితంగా ఫిఫా అధికారిక మద్దతుదారుల సమూహాలకు వి60 ధరల టిక్కెట్ల చిన్న ముక్కను ప్రవేశపెట్టింది. సమస్యను పరిష్కరించడంలోపోటీ ముగిసే వరకు తుది "చివరి నిమిషం" అమ్మకాల దశ, "ముందుగా వచ్చిన వారికి ముందుగా సేవలు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది.

## నేపాల్పై ఇటలీ విజయం




టి20 ప్రపంచ కప్ తొలి మ్యాచ్లో తమ తొలి ఓటమి తర్వాత, గురువారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో నేపాల్పై 10 వికెట్ల తేడాతో చారిత్రాత్మక విజయం సాధించిన ఇటలీ. ముఖ్యంగా, ఇంగ్లాండ్తో జరిగిన మ్యాచ్లో నేపాల్ నిరాశ అంచున ఉన్నప్పటికీ, ఈరోజు ఇటలీపై ఓటమి పాలైంది. ముఖ్యంగా, టి20 ప్రపంచ కప్ చరిత్రలో 10 వికెట్ల విజయాన్ని నమోదు చేసిన తొలి జట్టుగా ఇటలీ నిలిచింది.మోస్కా బ్రదర్స్ విధ్వంసం సృష్టించింది ఇటాలియన్ ఓపెనర్లు జస్టిన్ మోస్కా మరియు ఆంథోనీ మోస్కా అద్భుతమైన ఓపెనింగ్ భాగస్వామ్యం జట్టును వికెట్లు కోల్పోకుండా 124 పరుగుల విజయవంతమైన ఛేదనకు దారితీసింది. జస్టిన్ 44 బంతుల్లో మూడు సిక్సర్లతో అజేయంగా 60 పరుగులు చేయగా, ఆంథోనీ 32 బంతుల్లో ఆరు సిక్సర్లతో అజేయంగా 62 పరుగులు చేశాడు. నేపాల్ 123 పరుగులకు ఆలౌట్ అయింది.మునుపటి గ్రూప్ మ్యాచ్లలో ఇంగ్లాండ్పై అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన తర్వాత, నేపాల్ వారి బ్యాటింగ్ ప్రదర్శనతో నిరాశపరిచింది. ఆరిఫ్ షేక్ 27 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు. కొంతమంది బ్యాట్స్మెన్ ఆరంభం ఇచ్చారు కానీ ఎవరూ దానిని సద్వినియోగం చేసుకుని హాఫ్ సెంచరీగా మార్చలేకపోయారు. ఆ ఇన్నింగ్స్లో ఆరు సింగిల్ డిజిట్ స్కోర్లు ఉన్నాయి మరియు చివరికి 123 పరుగులకే ఆలౌట్ అయ్యాయి.క్రిషన్ కలుగమగే మూడు వికెట్లు పడగొట్టగా, బెన్ మానెంటి రెండు వికెట్లు పడగొట్టాడు.

### ఇండియా VS నమీబియా

## టాస్ వోడి బ్యాటింగ్కు దిగిన భారత్ 210




ఈరోజు రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో నమీబియాతో జరుగుతున్న ౨20 ప్రపంచ కప్ 2026 మ్యాచ్లో తిలక్ వర్మ మరియు ఇషాన్ కిషన్ లు అద్భుతమైన ఆరంభాన్ని ఆశిస్తున్నారు. సంజు సామ్సన్ 8 బంతుల్లో 22 పరుగులు చేసి ఔటయ్యాడు. అంతకుముందు, నమీబియా కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ టాస్ గెలిచి ఆతిథ్య జట్టును ముందుగా బ్యాటింగ్కు ఆహ్వానించాడు. కడుపు ఇన్ఫెక్షన్తో బాధపడుతున్న అభిషేక్ శర్మ స్థానంలో సంజు సామ్సన్ వచ్చాడు, అతను ఇంకా 100 శాతం జట్టులోకి రాలేదు, మొహమ్మద్ సిరాజ్ స్థానంలో జస్ప్రీత్ బుమ్రా ఇండియా జట్టులోకి వచ్చాడు. టాస్ సమయంలో అభిషేక్ మ్యాచ్ ఫిట్గా మారే ముందు మరో ఆట ఆడవచ్చని ఆతిథ్య కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలియజేశారు. మరోవైపు, నమీబియా తరపున వరుసగా డిలాన్ లీచర్ మరియు విల్లెం మైబర్గ్ స్థానంలో బెన్ షికోంగో మరియు మలన్ క్రుగర్ ఆడుతున్నారు. (లైవ్ స్కోర్కార్డ్)భారతదేశం (ప్లేయింగ్ ): సంజు సామ్సన్, ఇషాన్ కిషన్(ష), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్(ష), హార్దిక్ పాండ్యా, శివం దుబే, రింకు సింగ్, అక్షర్ పటేల్, అర్ష్దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా నమీబియా (ప్లేయింగ్ ): లౌరెన్ స్టీన్క్యాంప్, జాన్ ఫ్రైలింక్, జాన్ నికోల్ లాఫ్టీ- ఈటన్, గెర్హార్డ్ ఎరాస్మస్(), జీజీ స్మిత్, జేన్ గ్రీన్(, రూబెన్ ట్రంపెల్మాన్, మలన్ క్రుగర్, బెర్నార్డ్ స్కోల్ట్జ్, బెన్ షికోంగో, మాక్స్ హీంగో .

## ఒమన్పై శ్రీలంక విజయం




గురువారం శ్రీలంకలోని పల్లెకెలెలో జరిగిన ౨20 ప్రపంచ కప్ గ్రూప్ దీ మ్యాచ్లో ఒమన్పై పవన్ రత్నాయకే మరియు కెప్టెన్ దాసున్ షనక చేసిన అద్భుతమైన అర్ధ సెంచరీతో పాటు కుశాల్ మెండిస్ చేసిన ఖచ్చితమైన అర్ధ సెంచరీతో శ్రీలంక 105 పరుగుల తేడాతో విజయం సాధించింది. రత్నాయకే (28 బంతుల్లో 60), కెప్టెన్ దాసున్ షనక (50; 20బి) తిరిగి ఫామ్లోకి వచ్చారు, అయితే కుశాల్ (61; 45బి) వరుస ప్రపంచ కప్ హాఫ్ సెంచరీలతో ఇన్నింగ్స్ను ఆకట్టుకున్నారు, శ్రీలంక 225/5 స్కోరు చేసింది - ఇది టి20 ప్రపంచ కప్లో వారి రెండవ అత్యధికం మరియు ఈ టోర్నమెంట్లో ఇప్పటివరకు అత్యధిక స్కోరు. ఒమన్ బౌలింగ్ ఎంచుకున్న తర్వాత ఒమన్ ఛేజింగ్ ప్రారంభ ఎదురుదెబ్బల నుండి కోలుకోలేదు, ఎందుకంటే వారు స్కోరుబోర్డు ఒత్తిడిలో 120/9కి పరిమితం చేయబడ్డారు.కెప్టెన్ జతీందర్ సింగ్ను తొలి ఓవర్లోనే దుష్మంత చమీర బౌలింగ్లో క్లీన్డ్ అవుట్ చేయగా, ఆమిర్ కలీమ్, హమ్మద్ మీర్జా వెంటనే సింగిల్ డిజిట్ స్కోర్లు చేయడంతో ఒమన్ పవర్ ప్లేలో 36/3కి పడిపోయింది.చమీర (2/19) కొత్త బంతితో రెండుసార్లు కొట్టగా, స్పిన్నర్ మహేష్ తీక్షణ చక్కని మరియు చురుకైన ఆటగాడిగా, నాలుగు ఓవర్ల పూర్తి కోటా నుండి 2/11 పరుగులు చేశాడు.వసీం అలీ దుషన్ హేమంతపై ఎదురుదాడి చేసి, లెగ్ స్పిన్నర్ను వరుసగా రెండు సిక్సర్లుగా - ఒక ఓవర్ డీప్ మిడ్వికెట్ మరియు క్యాచ్ ఇచ్చి సత్తా చాటాడు.

సూర్య

# సినిమా

## రెండు గంటల పాటు హాయిగా

# నవ్వుకునేలా ఫంకీ



వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో వస్తున్న చిత్రం ఫంకీ. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఒకరోజు ముందుగా ఫిబ్రవరి 13న థియేటర్లలో అడుగుపెడుతోన్న ఫంకీ ఫంకీ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ లో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ..ముందుగా భీమ్స్ గురించి మాట్లాడాలి. మా సినిమాకు అద్భుతమైన సంగీతం అందించారు. మామూలుగా నా సినిమాల్లో పాటలు బాగుంటాయి అంటారు. అయితే నా గత రెండు చిత్రాలలో పాటలు ఆశించిన స్థాయిలో మెప్పించలేదు. ఇప్పుడు ఫంకీ సినిమాకి భీమ్స్ గారు అన్నీ మంచి పాటలు ఇచ్చారు. సినిమా విడుదల తర్వాత పాటలకు ఆదరణ ఇంకా పెరుగుతుందనే నమ్మకం ఉంది. రేపు(ఫిబ్రవరి 13) ఫంకీ థియేటర్లలోకి వస్తోంది. స్నేహితులు, కుటుంబం సభ్యులతో కలిసి సినిమా చూసి ఎంజాయ్ చేయండి. రెండు గంటలు ఎలా అయిపోయాయో కూడా తెలియనంతగా సినిమా మీకు వినోదాన్ని పంచుతుంది అన్నారు.



## పూర్తిగా వినోదాత్మక చిత్రం

# 'సతీ లీలావతి'

లావణ్య త్రిపాఠి కొణిదెల, దేవ్ మోహన్ జంటగా ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్ల మీద నాగ మోహన్ నిర్మించిన చిత్రం 'సతీ లీలావతి'. ఈ సినిమాకి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. మార్చి 6న ఈ మూవీని రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ క్రమంలో 'సతీ లీలావతి' రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్‌కు సంబంధించిన ఓ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో.. లావణ్య త్రిపాఠి కొణిదెల మాట్లాడుతూ .. "సతీ లీలావతి'ని ప్రారంభించినప్పుడు నేను గర్భవతిని. కేవలం మూడు నెలల్లోనే షూటింగ్ పూర్తి చేశాను. దర్శక, నిర్మాతల సపోర్ట్ వల్లే నేను షూట్ చేయగలిగాను. సప్తగిరి గారితో పని చేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమాలో అందరూ గొప్ప ఆర్టిస్టులు నటించారు. దేవ్ మోహన్ గారి నటన అందరినీ ఆకట్టుకుంటుంది. ఇది పూర్తిగా వినోదాత్మక చిత్రం. ఈ మూవీ అందరికీ నచ్చుతుంది. ఈ సినిమాని మార్చి 6న చూసి పెద్ద హిట్ చేస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు.

## కపుల్ ఫ్రెండ్లీలో

# మ్యాజిక్ క్రియేట్ చేశాం

**సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా కపుల్ ఫ్రెండ్లీ. ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ నెల 14న తెలుగు, తమిళంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో ఈ సినిమా హైలైట్స్ తెలిపారు హీరోయిన్ మానస వారణాసి**



- కపుల్ ఫ్రెండ్లీ సినిమా కొద్ది గంటల్లో రిలీజ్ కాబోతోంది. మేము కొన్ని నెలలు కష్టపడిన మూవీ ఇది. ఫైనల్‌గా రిలీజ్ కు వస్తుందంటే మేమంతా చాలా ఎగ్జైటింగ్ గా ఉన్నాం. దీని కోసమే మేమంతా వేచి చూశాం. దేవకీ నందన వాసుదేవ సినిమా తర్వాత నాకు కొంచెం గ్యాప్ వచ్చింది. నచ్చిన ప్రాజెక్ట్ కోసం వెయిట్ చేస్తూ వచ్చాను. యూవీ సంస్థ నుంచి కాల్ వచ్చింది. స్క్రిప్ట్ చెప్పారు. ఆడిషన్ ఇచ్చాను. ఈ సినిమా డైరెక్టర్, ఇతర టీమ్ ను కలిశాక వీళ్లు మూవీ మేకింగ్ పట్ల ఎంత ప్యాషన్ తో ఉన్నారో తెలిసింది. వీళ్లొక మ్యాజిక్ క్రియేట్ చేయాలనుకుంటారని అర్థమైంది.
- కపుల్ ఫ్రెండ్లీ లో మిత్ర అనే క్యారెక్టర్ లో నటించాను. తను సరదా అమ్మాయి, బాగా మాట్లాడుతుంది, అనుకున్నది వెంటనే చేసేస్తుంది. కొత్త కొత్త ఆలోచనలు చేస్తుంటుంది. మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన ఆమె డిగ్రీ చేసి జాబ్ కోసం చెన్నై వస్తుంది. మిత్రకు చెప్తా చెప్తా అనే డైలాగ్ ఊతపదం. ఈ మూవీలో చాలాసార్లు ఆమె నుంచి ఈ మాట వింటారు.
- మనం ప్రేమ కథల్లో అమ్మాయి, అబ్బాయి కలవడం, లవ్ చేసుకోవడం ఇలాంటివి చూస్తాం. కానీ కపుల్ ఫ్రెండ్లీలో ఆ రొటీన్ ప్రేమ కథ ఉండదు. శివ, మిత్ర ప్రపంచాలు వేరు. వాళ్ల లక్ష్యాలు వేరు, వేరే ఊర్ల నుంచి చెన్నై వస్తారు. ఇలాంటి ఒక అమ్మాయి అబ్బాయి కలవడమే అరుదైన విషయం. లివింగ్ టుగెదర్ అనేది నేను నా లైఫ్ లో ఎప్పుడూ ట్రై చేయలేదు. ఈ సినిమాలో మాత్రం ఆ కాన్సెప్ట్ ను కొత్తగా చూపిస్తున్నాం. ఇప్పటి యువత చాలా స్మార్ట్ గా ఆలోచిస్తున్నారు. వాళ్లకు ఏది సరైనదో కాదో ఆలోచించి నిర్ణయాలు తీసుకోగలుగుతున్నారు.
- ఈ మూవీ నాకు, సంతోష్ కు మంచి విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా. సంతోష్ శోభన్ మంచి కోస్టార్. మేము ఈ మూవీ కోసం వర్క్ షాప్ చేశాం. సినిమా పట్ల ఆయనకు చాలా ప్యాషన్ ఉంది. మన కోస్టార్ పట్టుదలగా నటిస్తుంటే మనకూ ఆ ఎనర్జీ వస్తుంది. సెట్ లో కూడా చాలా సరదాగా ఉంటారు. మూవీలో ఫన్ మూవ్ మెంట్స్ ఉంటాయి. మిత్ర క్యారెక్టర్ మిమ్మల్ని నవ్విస్తుంది.
- కపుల్ ఫ్రెండ్లీ అనే టైటిల్ కు సెన్సార్ వారు ఎందుకు అభ్యంతరం నాకు అర్థం కాలేదు. కపుల్ ఫ్రెండ్లీ అనే మాటకు ఎన్నో అర్థాలు తీసుకోవచ్చు. పాజిటివ్ గా తీసుకుంటే శివ, మిత్ర కపుల్స్, వాళ్లు ఫ్రెండ్లీగా ఉంటారు అనుకోవచ్చు. ఈ సినిమాలో యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ కు కూడా నచ్చే అంశాలుంటాయి. అందరికీ కనెక్ట్ అయ్యేలా సినిమా ఉంటుంది.

## రియలిస్టిక్‌గా

# హుషారు పిట్టలు



అన్షు, వాసవి గణేషన్ జంటగా రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం హుషారు పిట్టలు. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు విడుదల చేస్తున్నాయి. కాగా ఈ చిత్రం టీజర్‌ను ప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు విడుదల చేశారు. ప్రముఖ నిర్మాత డి.సురేష్ బాబు మాట్లాడుతూ నిర్మాత బెక్కం వేణుగోపాల్ హుషారు పిట్టలు సినిమా గురించి చెప్పాడు. సినిమా చూడగానే వెరీ రియలిస్టిక్ యంగ్‌స్టర్ సినిమా అనిపించింది. నేటి యువతరం కనెక్ట్ అయ్యే సినిమా ఇది. సినిమాలో నటీనటులు అందరూ బాగా చేశారు. తప్పకుండా ఈ సినిమా అందరికి నచ్చుతుంది అన్నారు.

## ప్రేక్షకులకు నవ్వులు పంచే 'హే భగవాన్"



ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి, ఈషా వంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'హే భగవాన్' అనే ఫుల్‌లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీని ఫిబ్రవరి 20న రిలీజ్ చేస్తున్నారు. నాట్ ఏ ట్రైలర్ పేరుతో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ.."ఈ మూవీ ట్రైలర్ చాలా బాగుంది. ప్రేక్షకులకు నవ్వులు పంచేలా ఈ సినిమా ఉంటుంది. సుహాస్ చాలా హార్డ్ వర్క్ చేస్తాడు. తెలుగు సినిమాలతో పాటు తమిళ మూవీస్‌లోనూ సత్తా చాటుతున్నాడు. 'హే భగవాన్' చిత్రం అందర్నీ ఎంటర్‌టైన్ చేస్తుంది. ఈ సినిమా టీమ్ అందరికీ పెద్ద విజయం తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నా"అని చెప్పారు.

## ఎక్సైటింగ్‌గా 'మెన్షన్ హౌస్ మల్లేష్'



శ్రీనాథ్ మాగంటి హీరోగా బాల సతీష్ దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం 'మెన్షన్ హౌస్ మల్లేష్'. గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల హీరోయిన్స్. కనకమేడల ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజేష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలలై ఈ సినిమా ఫస్ట్ లుక్, ఫస్ట్ సింగిల్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మార్చి 6న ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ రోజు మేకర్స్ సినిమా టీజర్ ని లాంచ్ చేశారు. ఈ వేడుకకు మాస్ కా దాస్ విశ్వక్ సేన్, డైరెక్టర్ తరుణ్ భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. టీజర్ లాంచ్ ఈవెంట్ లో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ...ఈ సినిమా టీజర్ ఈఎన్ఈ సెట్లో శ్రీనాథ్ చూపించాడు. చాలా ఎక్సైటింగ్ గా అనిపించింది. ఈ టీంలో నాకు చాలామంది తెలిసిన వాళ్ళు ఉన్నారు. సురేష్ బొబ్బిలి మ్యూజిక్ కి నేను. పెద్ద ఫ్యాన్ ని ఆయన విరాటపర్వం నాకు చాలా ఇష్టం. శ్రీనాథ్ చాలా సున్నితమైన మనిషి. ఈ నగరానికి ఏమైంది రిపీట్ లో కూడా అద్భుతంగా చేశాడు. తప్పకుండా తను అందరినీ అలరిస్తాడు. ఈ సినిమాలో అందరూ అద్భుతంగా చేశారు. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్.

## అన్ని వర్గాల ఆడియెన్స్ కోసం

# 'సీతా పయనం'



యాక్షన్ కింగ్ అర్జున్ దర్శకత్వంలో నిరంజన్, ఐశ్వర్య అర్జున్ జంటగా తెరకెక్కించిన చిత్రం 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్ మీద అర్జున్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ మూవీతో ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా స్పెషల్ పాత్ర లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 14న రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో చిత్ర నిర్మాత, దర్శకుడు అర్జున్ మీడియాతో ముచ్చటించారు.

**'సీతా పయనం'ని నాలుగు భాషల్లో రిలీజ్ చేస్తుండటానికి గల కారణం ఏంటి?**

నేను ఇంతకు ముందు ప్రతీ సినిమాని రెండు, మూడు భాషల్లోనే చేశాను. ఇది యూనివర్సల్ కాన్సెప్ట్. ఏ భాషలో చేసినా, తీసినా, చూసినా అందరికీ రిలేట్ అవుతుంది. ఇదొక ఫీల్ గుడ్ సబ్జెక్ట్. అన్ని భాషల్లో వర్కౌట్ అవుతుంది. అందుకే నాలుగు భాషల్లో సినిమాని రిలీజ్ చేస్తున్నాను.

**మీ కూతురితోనే సినిమా తీయడం వల్ల బడ్జెట్ విషయంలో మార్పులు వచ్చాయా?**

నా ఫ్యామిలీతోనే సినిమా తీయడంతో నాకు బడ్జెట్ మీద ఓ పట్టు ఉంటుంది. ఎక్కడ ఎంత ఖర్చు పెట్టాలి.. అనే విషయాన్ని నా చేతుల్లోనే పెట్టుకోగలను. నాకు ఆ కంఫర్ట్ లెవెల్ ఎక్కువగా ఉంటుంది.

**తెలుగులోనే మీ అమ్మాయిని పరిచయం చేయాలని ఎందుకు అనిపించింది?**

నాకు సినిమా పరిశ్రమ ఎంతో ఇచ్చింది. తెలుగు ప్రేక్షకులు నన్ను ఎంతగానో ప్రేమిస్తుంటారు. అందుకే ఐశ్వర్యని ఇక్కడి నుంచే లాంచ్ చేయాలని అనుకున్నాను.

**ఈ కథకి ముందు వేరే హీరోని అనుకున్నారు? ఆ తరువాత పరిణామాలు మారాయి. మరి కథ కూడా మార్చారా?**

ముందు నేను కథను రెడీ చేసుకున్నాను. తరువాత విశ్వక్ సేన్ అనుకున్నాం. కొన్ని సందర్భాల్లో మనం అనుకున్నట్టుగా జరగవు. కథలో ఒక్క సీన్ కూడా మార్చలేదు. ఆ స్థానంలోకి నిరంజన్ వచ్చాడు. విశ్వక్ సేన్‌తో సమస్యలేమీ లేవు. అన్నీ పరిష్కరించుకున్నాం. జీవితం ఒక సర్కిల్ లాంటిది.






PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044